అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
మంగళవారం 28 మార్చి 2023







మినీ మేడారం జాతర హుండీల లెక్కింపు

నవతెలంగాణ- తాడ్వాయి

నేడు మంగళవారం మినీ మేడారం జాతర వనదేవతల హుండీలు లెక్కించ నున్నట్లు ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలిపారు. మినీ జాతర ముందు నుండి నేటి వరకు హుండీలలో పడిన మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల కానుకలను లెక్కించినట్లు పేర్కొన్నారు. మండల మెజిస్ట్రేట్ తాసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల నడుమ 50 హుండీల లెక్కింపు నిర్వహిస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పస్రా సీఐ వంగపల్లి శంకర్, స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ వనదేవతల కుండీలు లెక్కింపు జరగనున్నట్లు తెలిపారు.



'పశ్చిమ' కాంగ్రెస్‌లో

బస్తీ మే సవాల్

- 'జంగా', 'నాయిని'ల మధ్య పరస్పర ఆరోపణలు
- 'జంగా' సభ్యత్వం తొలగింపుతో..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డిల మధ్య ఆధిపత్య పోరు పతాకస్థాయికి చేరింది. 'జంగా'ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తున్నట్లు సోమవారం 'నాయిని' ప్రకటించడంతో 'జంగా' కౌంటర్ ఇచ్చారు. నన్ను పార్టీ నుండి తొలగించడానికి డిసిసి, పిసిసిలకు అధికారం లేదని, ఎఐసిసి ప్రకటన చేయాల్సి వుంటుందని 'జంగా' స్పష్టం చేశారు. 'నాయిని' నాన్ లోకల్ అని, గతంలో కాంగ్రెస్ అభ్యర్థులకు వెన్నుపోటు పడిచాడని ఆరోపించారు. ఇదిలావుంటే 'జంగా'పై రౌడీ షీట్ వుందని, బిఆర్ఎస్‌కు కోవర్ట్ అని 'నాయిని' ఆరోపించారు. పరస్పర ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీలో అయోమయం నెలకొని వుంది. పార్టీని బలోపేతం చేయాల్సిన నేతలు పార్టీ పరువు తీస్తుండడం పట్ల సగటు పార్టీ నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిపిసిసి నాయకత్వం వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించకపోతే నియోజకవర్గంలో పార్టీకి నష్టం కలుగనుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు భగ్గుమన్నాయి. ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్న హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డిల మధ్య ఆధిపత్య పోరు పరాకాష్టకు చేరుకుంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి ఈసారి తాను పోటీ చేయనున్నట్లు 'జంగా' బహిరంగంగా ప్రకటించడంతోపాటు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో 'నాయిని' గతంలో పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. టిపిసిసి సూచన మేరకు క్రమశిక్షణా సంఘం 'జంగా'కు షోకాజ్ నోటీసు ఇచ్చింది. ఈ మేరకు జనగామ డిసిసి అధ్యక్షుడిగా ఆ జిల్లాలోనే పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని, హన్మకొండ జిల్లాలో పార్టీ కార్యక్రమాలు చేయాలనుకుంటే హన్మకొండ డిసిసి అధ్యక్షుడి అనుమతితో చేయాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో 'జంగా' కొంత వెనుకంజ వేశారు. తాజాగా గత వారం, పది రోజులుగా 'పశ్చిమ' నియోజకవర్గంలో మళ్లీ పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు. ఈ వ్యవహారం ఇద్దరు నేతల మధ్య అగ్నికి ఆజ్యం పోసింది. 'జంగా'ను కట్టడి చేయడంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం జాప్యం చేస్తుందని భావించిన 'నాయిని' తానే 'జంగా'ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. దీన్ని 'జంగా' సవాల్ చేయడంతోపాటు పలు ఆరోపణలు చేయడంతో ఇద్దరి మధ్య కోల్డ్ వార్ కాస్తా బహిరంగ విమర్శలకు వేదికగా మారింది.

'నాయిని'కి అధికారం వుందా ..?

జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఎఐసిసి సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. ఎఐసిసి, టిపిసిసి కాకుండా హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి 'జంగా'ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించడానికి అధికారం లేదనేది బహిరంగ రహస్యమే. హన్మకొండ డిసిసి అధ్యక్షుడు 'నాయిని'కి తొలగించే అధికారం వుంటే గతంలోనే ఆ నిర్ణయం తీసుకునే వారు. 'జంగా'ను తొలగించిన విషయాన్ని టిపిసిసి రాష్ట్ర ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, క్రమశిక్షణా సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డికి తెలిపినట్లు 'నాయిని' విడుదల చేసి లేఖలో పేర్కొన్నారు. సాధారణంగా పిసిసి సభ్యులపై వేటు వేసే అధికారం టిపిసిసికి, ఎఐసిసి సభ్యులపై వేటు వేసే అధికారం ఎఐసిసి నాయకత్వానికి వుంటుంది. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఇందుకు భిన్నంగా జరగడం చర్చనీయాంశంగా మారింది.

పరస్పర ఆరోపణలతో రచ్చ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం పోటీ పడుతున్న 'నాయిని', 'జంగా'లు పరస్పరం చేసుకుంటున్న ఆరోపణలు పార్టీ పరువును బజారున పడేశాయని పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. 'నాయిని', 'జంగా'పై వేటు వేసినట్లు ప్రకటిస్తూ పలు ఆరోపణలు చేశారు. 'జంగా' బిఆర్ఎస్ కోవర్ట్ అని ఆరోపించారు. ఆయనపై రౌడీషీట్ వుందని, భూకబ్జాల ఆరోపణలున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఇదే క్రమంలో 'జంగా' సైతం 'నాయిని'పై పలు ఆరోపణలు చేశారు. 'నాయిని' నాన్ లోకల్ అని, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వాడని, నేను లోకల్ నాయకుడినని, గతంలో పార్టీ నేతలను ఓడించారని ఆరోపణలు చేశారు. దీంతో ఇరు నేతల మధ్య మరింత అగాథం ఏర్పడింది. ఈ వ్యవహారం అటు టిపిసిసికి, ఇటు పార్టీ శ్రేణులకు తలనొప్పిగా పరిణమించింది. కాంగ్రెస్ పార్టీ బలహీనంగా వున్న దశలో 'జంగా', 'నాయిని'ల ఆధిపత్యపోరు, పరస్పర విమర్శలు పార్టీని మరింత రోడ్డున పడేసిందని సీనియర్లు వాపోతున్నారు.













జనగామలో సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర





మహాసభ సక్సెస్

- భారీగా తరలివచ్చిన ప్రజలు

నవతెలంగాణ-జనగామ

బిజెపి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రకు జనం నీరాజనం పలికారు. ఈనెల 23వ తేదీన ఆదిలాబాద్ లో ప్రారంభమైన జనచైతన్య యాత్ర సోమవారం జనగామ జిల్లా కేంద్రానికి చేరుకుంది. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వంలో వస్తున్న యాత్ర బృందానికి జనగామ ప్రజలు బతుకమ్మ మంగళహారతులతో స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా క్రిస్టియన్ గ్రౌండ్‌లోకి ర్యాలీగా తరలివచ్చారు. డప్పు వాయిద్యాలు కోలాటాలు, బతుకమ్మ ఆటలతో ఈ బృందం మహాసభ స్థలికి చేరుకుంది. ఈ మహాసభకు జిల్లాలోని ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహాసభలో ప్రజలను ఉద్దేశించి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య ఎండి అబ్బాస్ మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు యాత్ర బృందం సభ్యులు స్కైలా బాబు, పి జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కోటీశ్వరులకు కొమ్ము కాస్తున్నదన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశ సంపద ఆదాని అంబానీల ఖాతాలోకి తరలించబడుతుందన్నారు. దేశంలో మతోన్మాద శక్తుల ఆటలు ఇక సాగవని ప్రజాస్వామ్యవాదులు తిరగబడతారని అన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఈ కుట్రలను ఎండగట్టి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో రోజురోజుకు మహిళల పై అత్యాచారాలు, దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. వీటన్నింటిని ఎదుర్కొని కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు దేశ ప్రజలు సంఘటితమవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ.. ఈ జన చైతన్య యాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని అన్నారు. మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. 2023 మార్చి 29 హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందని ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశయ్య, ఎం ఆడవయ్య, జగదీశ్, పార్టీ జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వేంకట్రాజం, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, గొల్లపల్లి బాపు రెడ్డి, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బి.చందు నాయక్, పి. ఉపేందర్, బోడ నరేందర్, ఎ. కుమార్, సిఎచ్. సోమన్న, పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, ఎండి. దస్తగిర్, మండల కార్యదర్శులు జి. మహేందర్, బి. కరుణాకర్, నాయకులు బిట్ల గణేష్, బి వెంకటమల్లయ్య, ధర్మబిక్షం, దడిగె సందీప్, డి. నాగరాజు, టి దేవదానం, .లింగం, లలిత, సిఎచ్ రజిత బాలు, బ్లెస్సింగ్టన్, బీరయ్య, మీట్యా నాయక్, ఎ. సురేష్, జి. గణేష్. కె. కళ్యాణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



డిసెంబర్ చివరికల్లా అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ - మట్టెవాడ

దేశంలో ఎక్కడా లేనివిధంగా వరంగల్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 24 అంతస్తు ల్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డిసెంబర్ చివరికల్లా అందుబాటులోకి వచ్చే విధంగా ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పాత సెంట్రల్ జైలు ప్రాంతంలో నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌తో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్అండ్‌టి నిర్మాణ సంస్థ బాధ్యులు తిరుపతిరెడ్డి, సైట్ మేనేజర్, సూపర్వైజర్‌లను పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి నిర్మాణ ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ఓరుగల్లు నగరంలో రూ. 1200కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నారని అన్నారు. ఇందుకు తగ్గట్టుగా ఆస్పత్రి నిర్మాణానికి మూడు షిఫ్టులలో 2000 మంది కార్మికులతో పనులను వేగవంతం చేశామని అన్నారు. కార్పొరేట్ వైద్య సదుపాయాలు పేద ప్రజలకు అందాలన్నాదే సీఎం కేసీఆర్ లక్ష్యంగా ఈ ఆస్పత్రి నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించకపోయినా అంకుటిత దీక్షతో కేంద్రాన్ని ఎదుర్కొంటూ కెసిఆర్ ముందుకు పోతున్నారని అన్నారు. తెలంగాణకు ఒక్క మెడికల్ కళాశాలను మంజూరు చేయనప్పటికీ రాష్ట్రాన్ని వైద్య రంగంలో అగ్ర భాగాన నిలపాలన్న సీఎం కోరిక మేరకు జిల్లాకు మెడికల్ కళాశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్క పేదవాడు కూడా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఫీజులకు చితికి పోకుండా అదే స్థాయిలో వైద్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి చేసి డిసెంబర్‌లో వైద్య సేవలు అందించేందుకు కసరత్తులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఆర్ అండ్‌బి ఈఎన్సీ గణపతి రెడ్డి, నిర్మాణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ తమిళ్ వనన్, సిబ్బంది పాల్గొన్నారు.



దేవాలయాల అభివృద్ధికి పెద్ద పీట

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యంతో నిరాదరణకు గురైన దేవాలయాలకు పునర్ వైభవం తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేసి అభివద్ధికి పాటుపడుతున్నారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన జీడికంటి శ్రీ వీరాచల రామచంద్ర స్వామి ఆలయంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మెన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డితోపాటు జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డితో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య , జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి స్థానిక నేతల కోరిక మేరకు సుమారు నాలుగు కోట్ల ప్రత్యేక (సీఎస్ఆర్) నిధులతో తన సీడపీ నిధులు రూ.50 లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు. మరి కొన్ని నిధులతో మరింత అభిద్ధి చేస్తామన్నారు. జనగామ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారా అనే ప్రశ్నకు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ నిర్ణయం మేరకు శిరసా వహిస్తానని అన్నారు, దేవాలయాలు పునర్ వైభవం సంతరించుకునేలా రూ.1200 కోట్లతో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఆలయాన్ని తీర్చిదిద్దుకున్నామన్నారు. జీడికల్ దేవాలయం పనులను కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించి కార్తీక పౌర్ణమి బ్రహ్మోత్సవాల్లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివద్ధి కమిటీ ఛైర్మన్ మధు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి సమన్వయకర్త నాగేందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గణపతి, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు రాజు విష్ణు శ్రీహరి గంగాధర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా కొత్త కలెక్టర్‌పై కోటి ఆశలు

ప్రజావాణికి బారులు తీరిన వినతిదారులు
కలెక్టర్ లేక నిరాశతో వెళ్లిన బాధితులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ పై కోటి ఆశలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. వరంగల్ జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో కొత్త కలెక్టర్ ప్రావీణ్యకు తమ సమస్యలు చెప్పుకునేందుకు వినతిదారులు బారులు తీరారు. వరంగల్ కార్పొరేషన్‌లో కమిషనర్ స్వచ్ఛ సర్వేక్షన్‌తోపాటు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అనుమతి లేని ప్లాట్లల్లో అక్రమ నిర్మాణాలు చేసిన వాటిని కూల్చేయడం, స్మశాన వాటికలు అభివద్ధి, మురికివాడల్లో మినీ పార్కులను ఏర్పాటు చేయడం వంటి పలు అభివద్ధి కార్యక్రమాల్లో ప్రత్యేకతను చాటుకుందనే పేరు ఉన్నది. ఇటీవల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నుండి ఇది రెండవ ప్రజావాణి కార్యక్రమం. చాలామంది బాధితులు రావడంతో కార్యాలయంలో సందడి నెలకొంది. కానీ, ప్రజావాణి లో కలెక్టర్ లేదన్న విషయం తెలుసుకొని వివిధ గ్రామాల నుండి వచ్చిన వినతిదారులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిరాశతో వెనుతిరిగారు. ఇప్పటికైనా నూతనంగా కలెక్టర్ ప్రజా సమస్యలు పట్టించుకుని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. .




కొన్ని సమస్యలు

జిడబ్ల్యూఎంసిలో ఉన్న డిటిఓ ఆఫీస్‌ను గతంలో హనుమకొండకు తరలించినప్పుడు కొంతమంది డాక్యుమెంట్స్ ఇప్పటికీ దొరకటం లేదని, ఇప్పుడు మళ్లీ వరంగల్ చారుబౌలికి మార్చడం వల్ల పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బందులు పడతారని సమీకత కలెక్టర్ కార్యాలయం ఏర్పడే వరకు హనుమకొండ లోనే డిటిఓ ఆఫీస్ ఉండాలని తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గీసుకొండ మండలం ధర్మారానికి చెందిన ఎస్సీ మాదిగల స్మశాన వాటికను గతంలో 50 ఏళ్ల కింద కొంత ప్రభుత్వ స్థలాన్ని స్మశాన వాటికగా కేటాయించారు. కానీ ప్రస్తుతం అది సరిపోవడం లేదు. ఆ ప్రభుత్వ స్థలం పక్కనే ఉన్న 36వ సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని ఎస్ సీ స్మశాన వాటిక కు కేటాయించాలని మాదాసి బిక్షపతి వినతి పత్రం అందజేశారు. ఇటీవల అకాల వర్షానికి ఎకరం పంట నష్టం అయిందని ఖిలావరంగల్ మండలం గాడిపెల్లి గ్రామానికి చెందిన కౌలు రైతులు నష్ట పరిహారం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. వరంగల్ జిల్లా ఎస్ఆర్ నగర్ చెందిన వనమాల, బల్ల కుమారస్వామికి దళిత బంధు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన వాణి దేవి స్వలంబన పథకం కింద మహిళా సంఘాలకు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. 2019 లో ఫసల్ బీమా పథకం చెల్లించామని అప్పుడు నష్టపోయిన పంటలకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదని ఇప్పటికైనా నష్టపరిహారం చెల్లించాలని నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన నాగవెల్లి శ్యాంసుందర్ వినతి పత్రం అందజేశారు. 318 మిల్లు కార్మికులకు సుప్రీంకోర్టు అజం జయ్ మిల్ స్థలంలో ప్రతి ఒక్కరికి 200 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అజామ్ జాయ్ మిల్ మాడిఫైడ్ 2002 రిటైర్డ్ కార్మికుల నాయకులు కార్మిక పిల్లల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) మండలస్థాయి సమావేశంలో సీఐటీయూ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి చెన్నూరు రమేష్, సీఐటీయూ జిల్లా ఇన్‌చార్జి రాజమౌళి, సీఐటీయూ 5 మండలాల ఇన్‌చార్జి జిముడ రాజబాబు అధ్యక్షన సోమవారం మండల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కార్యవర్గ కమిటీని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వంగళ రాజమౌళి, అధ్యక్షులుగా ఠాగూర్ కేసర్ సింగ్, ఉపాధ్యక్షులుగా జనగము సరోజన, చేకుర్తి దేవరాజు, ప్రధాన కార్యదర్శిగా జిముడ రాజబాబు, సహాయ కార్యదర్శిగా లేతకారి రాజయ్య కోశాధికారిగా పులియల మహేష్, మండల కమిటీ సభ్యులుగా గరిగే రమేష్, దుర్గమ్మ, రాజయ్య, సురేందర్, సరోజన, మల్లయ్య, లక్ష్మి, రాజమ్మ, స్వామి, సాయి, చోట, రామయ్య, చంద్రం, మహేష్, నరసింహులు, శేకరు, నాగరాజు, రంజిత్, రవీందర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం చెన్నూరు రమేష్ మాట్లాడుతూ... మల్టీ పర్పస్ రద్దు చేయాలని, జీవో 51ని వెనక్కి తీసుకోవాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, సిబ్బందికి సబ్బులు నూనెలో కావాల్సిన మెటీరియల్స్ రావడం లేదని, కొన్ని జీపీల్లో ఏడు నెలల నుండి 9 నెల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపుశోభ రఘుపతిరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు సూచించారు. సోమవారం భూపాలపల్లి మండలం లోని పెద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు చేస్తున్న కంటిపరీక్షల తీరును పరిశీలించారు. కంటి పరీక్షల కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలని అన్నారు. వేసవి ప్రారంభమైనందున అవస రమైన తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వైద్య బందాలు ఎప్పటికప్పుడు తమవద్ద ఉన్న రీడింగ్ గ్లాసుల స్టాక్ వివరాలు పర్యవేక్షించాలని, స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. ప్రతి వారం లో 5 రోజులపాటు కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు శిబి రంలో 120 నుంచి 150 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామ న్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలు ప్రైవేట్ ఆస్పత్రిలో దాదాపు నాలుగు వేలు ఖర్చు అవుతాయని, దీనిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని వివరిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి మొండయ్య, ఎంపీటీసీ పరుపాటి మ హిపాల్ రెడ్డి, ఎంపీడీఓ అనిల్ కుమార్, సిహెచ్ ఓ రాజయ్య, వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.17లక్షల98వేలు

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుండి 9 వరకు అంగరంగ వైభవంగా జరిగినది. జాతరలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలను సోమవారం ఆలయ ఆవరణలో ఆలయ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. నోట్ల ద్వారా రూ.17,31,630, నాణెముల ద్వారా రూ. 66652, మొత్తం రూ.17,98,282 సమకూరిఒంది. మిశ్రమ బంగారం 0.35 గ్రాములు, మిశ్రమ వెండి 2.600 గ్రాములు తమలపాకుల తోరణం పూసలతో 0.370 గ్రాముల వెండి తోరణం వచ్చినట్లు ఆలయ ఈవో బిళ్ళ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మెన్ మాదాడి అనితకరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పబ్బు శ్రీనివాస్ ఎంపిటిసి రవీందర్రావు, ధర్మకర్తలు మంగ, విజయ, సుమన్, కుమారస్వామి, దేవేందర్ రావు, లింగయ్య, రాజేశ్వర్ రావు, శంకర్, నరేష్, పోలీస్ సిబ్బంది, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల రాజు, కళా బృందాలు, తదితరులు పాల్గొన్నారు.





పాత నేరస్తులపై దృష్టి సారించాలి : జిల్లా ఎస్పి సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

నేరాల నియంత్రణ కోసం అసాంఘిక శక్తులతో పాటు, పాత నేరస్తులపై దృష్టి సారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు



సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా ఎస్సై, సీఐ,డీఎస్పీలు పని చేయాలన్నారు. ఇందుకోసం కోర్టు సంబంధిత అంశాల్లో సమర్థవంతంగా పని చేసి, శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట బీట్‌లు, పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్100 కాల్స్‌కు వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై, వారి కదలికలపై నిఘా పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి వి. శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు ఏ రాములు, బి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ కిషోర్ కుమార్, జిల్లాలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి : ఆర్ సరోజన

నవతెలంగాణ-భూపాలపల్లి

అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు సహాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ (టీఎన్జీవో అనుబంధం) యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్. సరోజన కోరారు. ఇటీవల జిల్లా నూతన కమిటీ ఎన్నుకోగా డి డబ్ల్యూ శైలజను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి లో ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ టీచర్లకు పదోన్నతులను కేటాయించి బదిలీలను అమలు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా బదిలీలు పదోన్నతుల వివరాలను తెలుపాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. టీచర్లకు పని భారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు చంద్రకళ, ఎం వసంత, కోమలాదేవి, రుద్రారపు ప్రియాంక, త్రివేణి, ఎస్.సుజాత, ఎస్ హిమబిందు, తిరుపతమ్మ, ఏం.విజయలక్ష్మి, నీలిమ, విజయ, సుమలత, రజిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తున్న మోడీ

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

దేశ ప్రధాని మోడీ నయా నియంతగా మారి ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తున్నారని టీపీసీసీ సభ్యులు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటానికి నిరసిస్తూ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష ఏర్పాటు చేశారు. ఈ దీక్షను ఉద్దేశించి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ రాహుల్ గాంధీని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకే కుట్రపన్ని వేటు వేశారని విమర్శించారు. దేశ ప్రజల పక్షాన నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, అలాంటిది హడావుడిగా రాహుల్ గాంధీని అనర్హుడుగా ప్రకటించిందన్నారు. గత నెల 7న మోడీ సర్కార్ ను ప్రభుత్వాన్ని నిండు సభలో ఆదానీ కుంభకోణంపై రాహుల్ ఘాటుగా ప్రశ్నించడంతో మోడీ ఉక్కిరిబిక్కిరైన సమాధానం చెప్పలేని పరిస్థితి కనిపించిందని అన్నారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, అదానీ - మోడీ



చీకటి స్నేహంపై నిలదీయడం, అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ, అదానీపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాబోయే రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ దీక్షలో భూపాలపల్లి జిల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష బాధ్యులు, వరంగల్ పార్లమెంటు కంటెస్టెడ్ అభ్యర్థి దొమ్మాటి సాంబయ్య, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, భూపాలపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ లతో పాటు, పలు మండలాల ప్రెసిడెంట్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పలు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, పలు గ్రామాల తాజా, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శికి పీఏసీఎస్ చైర్మన్ సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

కరీంనగర్ అసోసియేషన్ మిల్లర్స్ కార్యదర్శిగా నియమితులైన పులి విజేందర్‌రెడ్డిని పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ క్రాంతి మాట్లాడుతూ.. చిట్యాల టేకుమట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో డైరెక్టర్ గా కొనసాగుతున్న విజేందర్‌రెడ్డిని కరీంనగర్ రైస్ మిల్లర్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎరుగొండ గణపతి



మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య, డైరెక్టర్లు పాకాల వనమాల వీరారెడ్డి, పోరెడ్డి సుదర్శన్ రెడ్డి గుర్రం మహేందర్, అజ్మీర రాజ్ నాయక్, దొడ్డ కోటేశ్వం, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీఈఓ మెరుగు మొగిలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్‌లో పోషకాహారంపై అవగాహన

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని అంగపఖవాడీ సెంటర్-1ను సోమవారం పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎల్ఎం ఎస్‌సి సభ్యులు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం పై అంగన్వాడీ టీచర్ చింతల సంధ్యారాణి అవగాహన కల్పించారు. పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు ఎక్కువగా వాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారం ఆకు కూరలు అన్నిరకాల కూరగాయలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు అనంతరం



హ్యాండ్ వాష్ ప్రోగ్రాం చేసి పోషణ్ పక్వడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎం ఎస్‌సీ కమిటీ చైర్మన్ గుర్రపు కోమల, ఆశ వర్కర్ విజయ కమిటీ సభ్యులు జన్నె స్వప్న, కుమ్మరి లావణ్య శిలపాక శ్యామల, రమ్య సరిగమ్ముల పూజ, గుర్రం సంగీత, గురుకుంట్ల స్రవంతి, కుమ్మరి సౌజన్య ఆయా లావణ్య, కట్కూరి సంధ్య, కండె ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన సదస్సు

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, మండల వైద్యాధికారి మౌనిక హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ అనిమియా, లోప పోషణ పిల్లలు బరువు తక్కువ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సజ్జలు, జొన్నలు మొదలైనవి రోజువారి ఆహారంలో ఉండేలా తల్లిదండ్రులు చూపాలని తెలిపారు. ఎంపిటిసి మహేశ్వరి మాట్లాడుతూ ఆకుకూరలు,



పండ్లు ,పాలు, పీచు పదార్థాలు, ఐరన్ సంబంధిత ఆహారా పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని అన్నారు. శ్రీ హర్షిత డిగ్రీ కాలేజీలో కిశోర బాలికలకు ఎనిమియ టెస్టులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు పి అరుణ, సరస్వతి, శివరాణి, రమాదేవి, భాగ్యలక్ష్మి, స్వప్న, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం జడలుపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కామీడీ రత్నాకర్ రెడ్డి పరిశీలించారు.కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజానీకానికి ఎంతో ఉపయోగమని అన్నారు. అంధత్వ నివారణ రహిత రాష్ట్రంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం ప్రజల్లో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్న వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామనవమి ఆహ్వాన పత్రిక ఆవిష్కరన

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చల్లగరిగ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సీతారామ కళ్యాణం ఆహ్వాన పత్రికను ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, సర్పంచ్ కర్రె మంజుల-అశోక్ రెడ్డి కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈనెల 30న గ్రామంలో నిర్వహించే శ్రీ రామనవమి వేడుకల్లో గ్రామ ప్రజలు అధిక మొత్తంలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




సమిష్టిగా పని చేయాలి

డాక్టర్ వెంకటేశ్వర చారి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కుష్టి వ్యాధి రహిత సమాజ కోసం ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం సభ్యులు డీపీఎంఓ డాక్టర్ వెంకటేశ్వరచారి అన్నారు. సోమవారం మండలంలోని పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరచారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎల్సిడిసి కేస్ డిటెక్షన్ క్యాంపియన్ లో భాగంగా 14 రోజులపాటు ప్రత్యేకంగా ఇంటింటికి సర్వే నిర్వహించి 46 అనుమానిత కేసులను గుర్తించినట్లు తెలిపారు. వారిలో ఎంబిపిబి లెప్రసీ కేసులను గుర్తించి వారికి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని అన్నారు అనంతరం వైద్య కేంద్రం పలు రికార్డులను పరిశీలించారు. డాక్టర్ తో సహా సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆశా కార్యకర్తలకు లెప్రసీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ సభ్యుడు శ్రీనివాసరెడ్డి జోసెఫ్ సురేందర్, జిల్లా అధికారులు పిఓ డాక్టర్ పీ రవీందర్ డీపీఎంఓ సాంబయ్య పీహెచ్‌సీ అధికారులు డాక్టర్ మధు, ఎన్‌పిహెచ్ వి గౌరమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజనులకు చేరువయ్యేందుకే...

- సీఆర్పీఎఫ్ ఎఫ్/39 బెటాలియన్ కమాండర్ పాండా

నవతెలంగాణ-వెంకటాపురం

పోలీసులు అంటే గిరిజనులకు భయం పోగొట్టి వారితో మమేకమైయ్యేందుకే గిరిజన గ్రామాల అభివృద్ధికి సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు సీఆర్పీఎఫ్ ఎఫ్/39 బెటాలియన్ కమాండింగ్ అధికారి ఆర్ కె పాండా పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఆర్పీఎఫ్ ఎఫ్/39 బెటాలియన్ అధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం, మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేశారు. అనంతరం గిరిజన గ్రామాల్లో యువతకు వాలీబాల్ కిట్లు,భూట్లు, టీ షార్ట్స్ అందజే శారు. అనంతరం గిరిజన పేదలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ఎఫ్/39 బెటాలియన్ ఇన్స్పెక్టర్ విజయ కుమార్, సిఐ కాగితోజు శివప్రసాద్, సీఆర్పీఎఫ్ డీఎస్పీ, డాక్టర్ భారతి, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఎస్సై తిరుపతిరావు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్వాడీ సెంటర్‌ను ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం గ్రామపంచాయతీ లోని అంగన్వాడి సెంటర్ -3 ని ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ సోమవారం తనిఖీ చేసినారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ సెంటర్లో నిర్వహిస్తున్న హాజరు రిజిస్టర్, మధ్యా హ్న భోజన పథకం రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. పిల్లలకు మెను ప్రకారం పౌష్టిక ఆహారం అందజేయాలని సూచిం చారు. అంగన్వాడీ సెంటర్లో నిర్వహిస్తున్న రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ విన్నపురెడ్డి వసంత, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని మాదారం గ్రామ నివాసి రాజమళ్ళ మల్లేష్ తల్లి మల్లమ్మ సోమవారం ఉదయం అనారోగ్యంతో మరణించింది. మల్లమ్మ పార్థివ దేహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసి ఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ మహ్మద్ అల్లావుద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు వెంకటేశ్వర్ రావు, మొగిలి, మల్లయ్య తదితరులు పాల్గున్నారు.



కలిసికట్టుగా కళ్యాణం జరిపిద్దాం

- ముత్తాపూర్ గ్రామ ప్రజలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామస్తులమంతా కలిసికట్టుగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం పూర్తి చేద్దామని ముత్తాపూర్ గ్రామ ప్రజలు అన్నారు. సోమవారం మండలంలోని ముత్తాపూర్ గ్రామపంచాయతీ కేంద్రంలో శ్రీరామ నవమి కళ్యాణం కొరకు గ్రామస్తులంతా ఏకమై హనుమాన్ దేవాలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తీసివేసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంక నాగేంద్ర శ్రీనివాస్, ఉప సర్పంచ్ దబగట్ల కృష్ణలు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే మెరుగైన స్థాయిలో ఈ సంవత్సరం సీతారాముల కళ్యాణం చేయాలని అన్నారు. ఎవరి కుటుంబానికి వారు తోచిన చందాలను ఇచ్చి పలువురు వ్యాపారులు కూడా సహకరిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈసారి విగ్రహాలను సర్పంచ్ వంకా నాగేంద్ర స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు నూతన వస్త్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కల్తీ నరసయ్య, వట్టం నరసయ్య, కల్తి బ్రహ్మయ్య, వంక వెకటనారాయణ, మాజీ సర్పంచ్ నాలి సాంబలక్ష్మి వంక అర్జున్, వార్డు సభ్యులు వట్టం శేషమ్మ, రాజేశ్వరి అమత బుచ్చయ్య, సమ్మయ్య, నాగయ్య, నరసయ్య సారమ్మ శ్రావణ్ రాజకుమార్, రమేష్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



గంజాయిని అరికట్టాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థం అయిన గంజాయిని అధికారులు అరికట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు సంజీవ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గంజాయి క్రయ విక్రయాలను యువత తీసుకోవడాన్ని అరికట్టాలని కోరుతూ తహసిల్దార్ అల్లం రాజకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ జిల్లా,మండలవ్యాప్తంగా వివిధ గ్రామాలలో రోజురోజుకు గంజాయి వాడకం పెరిగిందని, యువత బానిసలు అవుతున్నారని అన్నారు. కొంతకాలంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అనేకం మత్తు పదార్థాల వాడకం ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో చదువుకునే విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పట్టణాలు, ఇతర రాష్ట్రాల నుండి ఎక్కువ మొత్తంలో గంజాయి ఇక్కడికి సరఫరా అవుతుందని, నిందితులను పట్టుకుని శిక్షించాలని కోరారు. అన్ని గ్రామాలలో మత్తు పదార్థాల వాడకం-అనర్థాలపై సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మండలంలో గతంలో కొంతమంది యువకులను పోలీసులు ఆధీనంలోనికి తీసుకొని విచారించారని, మరికొంతమందిపై కేసులు కూడా పెట్టారని, అయినా గంజాయి నివారణ అదుపులోకి రాకపోవడం విచారకరమని అన్నారు. గంజాయి వినియోగం పెరగకముందే అధికారులు నిఘా ఏర్పాటు చేసి గంజాయి వాడకాన్ని నియంత్రించాలని అన్నారు. యువతను గుర్తించి వారికికుటుంబ సభ్యుల ద్వారా గాని మిత్రుల ద్వారా గాని కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో పరివర్తనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గొంది రాజేష్, మరియు డి వై ఎఫ్ ఐ మండల నాయకులు దేవరాజుగట్టు రామకష్ణ, అంబాల బుజ్జిబాబు, సిరిపెల్లి జీవన్, పిట్టల అరుణ్, మాదాసు శ్రావణ్, జిట్టబోయిన గణేష్, అరవింద్.మణికంత తదితరులు పాల్గొన్నారు.



మద్దులపల్లి జీపిని జెడ్పీ సీఈఓ తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మద్దులపల్లి గ్రామపంచాయతీనీ మహదేవపూర్ మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ రఘురావన్ సోమవారం సందర్శించారు. గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీలో 100శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. ఉపాధి హామీ కింద ఏర్పాటు చేసిన నర్సరీలో 100శాతం మొక్కలు పెంచాలని, గత హరితహారం కింద నాటిన మొక్కలకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా వారానికి ఒకమారు నీటిని పట్టించాలని సూచించారు. పల్లె ప్రకృతి వనంలో పెంచిన మొక్కలకు గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా నీటిని పట్టించాలన్నారు. ప్రకృతి వనం సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా చూడాలని అన్నారు. గ్రామంలో ప్రతిరోజు శానిటేషన్ నిర్వహించాలని, ఉపాధిహామీకి సంబంధించిన ఏడు రకాల రిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, కారోబార్ తదితరులు ఉన్నారు

30న చలో ఢిల్లీ : టీఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఈ నెల 30న ఢిల్లీ జంతర్ మంతర్‌లో జరిగే ధర్నాను విజయ వంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ కోరారు. సోమవారం టీఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు బండారి రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ, మహిళా బిల్లుకు చట్ట భద్రత కల్పించే వరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించుకోవాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నే ఎస్సీ వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చి నేటికి తొమ్మిది సంవ త్సరాలు గడిచిన ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని లేని యెడల కేంద్ర ప్రభుత్వం గద్దె దింవేవరకు ఎస్సీలు, ఎస్సీ ఉపకులాలు, ప్రజలు సైనికుల్లా పోరాడాలని పిలుపుని చ్చారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ, మహిళా బిల్లు చట్ట బద్ధతకు కల్పించడానికి సంబంధించిన మహా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు బండారి రాజు, నాయకులు వేణు, వినయ్, లింగయ్య, రాజు, శ్రీనివాస్, జంపయ్య తదితరులు.

హలో మాదిగ-చలో కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ మహదేవపూర్ మండల ఇన్చార్జి తుడి చెర్ల దుర్గయ్య పిలుపు మేరకు మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో సోమవారం ఎంఎస్‌పి ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుడిచెర్ల దుర్గయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 31న జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశాల్లో పెట్టాలని, లేదంటే బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించుడు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొయ్యల సత్యం, లింగాల సమ్మయ్య, మోతే సాంబయ్య ఆయిల సమ్మయ్య, జిల్లెల్ల నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు లింగాల నిఖిల్, నలబుగా బిక్షపతి పాల్గొన్నారు.



కొత్త టెక్నాలజీతో సీసీ కెమెరాల ఏర్పాటు : సీఐ

నవతెలంగాణ-మంగపేట

మంగపేట పోలీస్ స్టేషన్‌లో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏటూరునాగారం సబ్ డివిజన్ సీఐ మండల రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఏటూరునాగారం సబ్ డివిజన్ ఏఎస్పీల ఆదేశానుసారం మండలంలోని 24 గ్రామపంచాయతీలలోని 12 జంక్షన్లలో 68 నూతన హెచ్‌డీ టెక్నాలజీతో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రం నుండి బ్రహ్మణపల్లి చెక్ పోస్టు వరకు జరిగే రోడ్డు ప్రమాదాలు, ఇంటర్ డ్రైవ్, దోపిడీ, దొంగతనాలు వంటివి జరిగినప్పుడు నిందితులను అవలీలగా గుర్తిస్తున్నామన్నారు. మండలంలో ఎక్కడ నేరాలు చేసినా గంటల వ్యవధిలో దొంగలను పట్టకోవడం జరు గుతుందని. ఇప్పటివరకు పలు గ్రామాల్లో 30దొంగతనాలు జరిగాయని వారందరిని పట్టుకొని సొమ్ము రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.



ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం

నవతెలంగాణ-గణపురం

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఎస్సై అభినవ్ తెలిపారు. సోమవారం మండలంలోని పరశురాం పల్లి. గ్రామంలో మేము సైతం సిసి కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా దొంగతనాలు జరిగిన. అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకున్న తొందరగా దొరక పట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై మేము సైతం అనే ప్రోగ్రాం ఏర్పాటు చేసి గ్రామాల్లోని వివిధ వీధుల్లో సీసీ కెమెరాలు గ్రామస్తుల సహాయంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సిసి కెమెరాలు వల్ల ఎంతో లాభాగా లావాదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



'చదువే ఉన్నత శిఖరాలకు మార్గం'

నవతెలంగాణ-వాజేడు

చదువుతో పాటు క్రీడలతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవచ్చని, తద్వారా విద్యార్థులు వారి జీవితాలను మెరుగైన స్థితికి మార్చుకొవచ్చని ఎస్సై అశోక్ అన్నారు. సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్, వాజేడు సివిల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మెడికల్ క్యాంప్సు,క్రీడలు నిర్వహించారు. మండల పరిధి వివిధ గ్రామాల యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు మొదటి ద్వితీయ స్థానాల్లో నిలిచిన మురుమూరు, జంగాలపల్లి టీం సభ్యులకు బహుమతులు ప్రదానం చేశారు. మండల పరిధి యువతకు వాలీబాల్ కిట్స్, హైస్కూల్ విద్యార్థులకు కస్తూర్బా విద్యార్థినిలకు షటిల్ బ్యాట్స్,టీషర్ట్స్ పంపిణీ చేశారు. గ్రామాల్లో యువత చదువు మధ్యలో నిలిపి చెడు వ్యాసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎస్సై అన్నారు. యువత పద్ధతి మార్చుకోకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. 39 బెటాలియన్ కమాండెంట్ రమాకాంత్ పాండా పాల్గొని మాట్లాడుతూ... యువత ఉన్నతంగా చదువుకోవాలని, క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భార్గవి మెడికల్ ఆఫీసర్, వాజేడు ఎస్సై ఆర్ అశోక్, వాజేడు సిఆర్పిఎఫ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శేషయ్య,మరియు సిఆర్పిఎఫ్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.



పస్రా జీపికి 'పురస్కారం'

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా పంచాయతీకి దీన దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ సాత్వికాస్ పురస్కార్ అవార్డు లభించింది. సోమవారం పస్రా పంచాయతీ కార్యాలయంలో అవార్డుతో పంచాయతీ సిబ్బంది సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ జిల్లా వ్యప్తంగా పస్రా పంచాయతీకి అవార్డు రావడం గర్వంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మర్చిపోలేనిదని అన్నారు. సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఉప సర్పంచ్ బద్దం లింగారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం సిబ్బంది పనితనం వల్లే పురస్కారాలు అందుకుంటున్నామన్నారు. కార్యదర్శి శరత్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం పంచాయతీ పాలకవర్గం ఐకమత్యం సిబ్బంది సమయపాలన పలువురు పెద్దల సలహాలు సూచనలతో ముందుకు సాగడం వల్లే పురస్కారం లభించిందని అన్నారు. అనంతరం పంచాయతీ కార్య వర్గం, సిబ్బంది శాలువాలు కప్పుకొని సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం అధికారులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



వల్లెంకుంట జీపీకి 8 'అవార్డులు'

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పనులతో పాటు, 9 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనుల్లో వల్లెంకుంట గ్రామం 8 జాతీయ పంచాయతీ మండలస్థాయి అవార్డులను పొంది ప్రథమ స్థానంలో, 6 అవార్డులు పొంది కొయ్యూర్, కొండంపేట ద్వితీయస్థాయిలో, 4 అవార్డులు పొంది మల్లారం గ్రామం తృతీయస్థాయిలో నిలిచాయి. అభివృద్ధి పనులు వేగంతోపాటు నాణ్యమైన పనులు చేపట్టి నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేసి లక్ష్యం సాధించిన సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సాత్వికాస్ పురస్కార్ జాతీయ పంచాయతీ అవార్డులను, షీల్డ్‌లను ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, ఎంపిడిఓ నరసింహ మూర్తి అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎ శనిగరపు రమేష్, గొనె పద్మసిద్ది లింగమూర్తి,అడ్డూరి కుమార స్వామి, కార్యదర్శులు నరేష్,రాజు,ప్రసాద్,కుమార స్వామీ మాట్లాడారు అవార్డులు తమకు మరింతా బాధ్యత పెరిగిందని, అభివృద్ధికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ, వరంగల్
మంగళవారం 28 మార్చి 2023







చిరుధాన్యాలలో పోషకాహారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

మహిళలకు, గర్భిణీలకు కావలసిన పోషకాహారాలు చిరుధాన్యాలలో మెరుగ్గా ఉంటాయని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ అన్నారు. సోమవారం 20వ డివిజన్ పద్మానగర్‌లోని పద్మశాలి భవన్‌లో జరిగిన పోషకాహార అవగాహన సదస్సులో కార్పొరేటర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కొర్రలు, మినుములు, సామలు, అరికలు, ఊదలు,అండు కొర్రలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ, టీచర్స్ కోటేశ్వరి, మంజుల డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, పెండ్యాల సోని బాబు, బాలరాజు, మంద రమేష్, దేవరాజ్, ఏఎన్ఎం శ్వేత, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన సింగారపు సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. అతనితోపాటు 1999- 2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి 40 వేలు జమ చేశారు. సురేష్ కూతురు నిఖిల పేరుపై పోస్ట్ ఆఫీస్ లో రూ.40 వేలు ఫిక్స్ డిపాజిట్ చేశారు. సోమవారం వారు సందర్శించి సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను సురేష్ భార్య సురేఖకు అందజేసి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గాజె రాజేందర్, నల్లెల్ల ఈదేందర్, మార్త సుమన్, కందగట్ల సంతోష్, బాసని రవి, సూర్య ప్రకాష్, సదానందం, మురళి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరు : అరూరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్న పేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 3, 14వ డివిజన్ల టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఆరేపల్లిలోని వజ్రగార్డెన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తో పాటు ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్ ఎంఎస్ ప్రభాకర్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్యక విధానాలను ప్రజల మధ్యలో చర్చకు తీసుకురావాలన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్ధ రాజకీయాల కోసం ఎలా వాడుకుంటుందో ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకమని అన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు తగినగుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమఅభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. విలీన గ్రామాల అభివద్ధికి వందలాది కోట్లరూపాయల నిధులు వెచ్చించి వరంగల్ నగరంతో సమానంగా అభివద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ తరపున నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి కల్పించి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలిత కుమార్ యాదవ్, కూడా మాజీ చైర్మన్ మరి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు తూర్పాటి సులోచన సారయ్య, జన్ను శిబారాణి అనిల్, సొసైటీ చైర్మన్ ఇట్యాల హరికష్ణ, డివిజన్ అధ్యక్షులు ముడుసు నరసింహ, నేరెళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వీర బిక్షపతి, మాధవి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట

మద్యానికి బానిసైన యువకుడిని అతని భార్య మద్యం సేవించవద్దని మందలించడంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మాందారిపేట గ్రామంలో చోటు చేసుకున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మాందారిపేట గ్రామానికి చెందిన కుక్కల సతీష్ (32) గొర్రెలను కాస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొంతకాలం నుండి మద్యానికిబానిసై గొర్రెలను పట్టించుకోవడం లేదు. ఆదివారం ఉదయాన్నే మద్యం సేవించి సతీష్ ఇంటికి రావడంతో అతని భార్యనాగరాణి గొర్రెలను మేపకుండా మద్యంతాగడం ఎందుకని, మద్యం సేవించవద్దని మందలించింది. నాగరాణి ఆమె అత్త లింగమ్మ గొర్రెలను మేపడానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఐదు గంటలకు ఇంటికి వచ్చేసరికి సతీష్ ఇంట్లో తాడుతో ఉరేసుకొని మరణించాడు. సతీష్ ఉరివేసుకున్న సమయంలో అతని సోదరుడు నరేష్, ఇంటి పక్కన ఉన్న తక్కళ్ల రాజయ్య సతీష్‌ను ఉరి నుంచి విడిపించి బ్రతికించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే సతీష్ మరణించినట్లు తెలిపారు. సతీష్ భార్యనాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు.

వైద్య సిబ్బందికి సీపీఆర్ శిక్షణ



నవతెలంగాణ-నల్లబెల్లి

గుండెపోటుతో అకస్మాత్తుగా మరణిస్తున్న వారి మరణాలను తగ్గించడానికి సిపిఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని శిక్షణ అధికారి గోపాలరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో నల్లబెల్లి, మేడపల్లి, దుగ్గొండి, కేశవపూర్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి ఆదేశాల అనుసారము సిపిఆర్ శిక్షణ అధికారి డాక్టర్ గోపాలరావు, శిక్షణ పొందిన టువంటి నల్లబెల్లి వైద్య అధికారి డాక్టర్ బిపిఆచార్య ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి సిబ్బందికి సిపిఆర్ శిక్షణఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ, మేడపల్లి వైద్య అధికారి శశికుమార్, దుగ్గొండి వైద్యాధికారి రాజ్ కిరణ్, కిరణ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలి

డీటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోవిందరావు

నవతెలంగాణ-వరంగల్

ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని నేడు హైదరాబాద్ లో యుఎస్పిసి ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నా ను జయప్రదం చేయాలని డీటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోవిందరావు,కార్యదర్శి యాకయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలను ప్రతీ నెల ఒకటవ తేదీనే చెల్లించాలని, ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, భీమా, మెడికల్, పెన్షన్ బకాయిలతోపాటు అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, లేనిచో ఆర్థిక సంవత్సరం ముగి యనున్నందున అనేక ఇబ్బందులు తలెత్తు తాయని తెలిపారు. రేపటి ధర్నాకు జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా తెలిపారు.

తాటిపాముల రమేష్‌కు 'జలకవి రత్న' పురస్కారం



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ఉన్నత పాఠశాలలోసాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కవి, రచయిత తాటి పాముల రమేష్‌కు 'జల కవిరత్న పురస్కారం' లభించింది. తెలంగాణ రాష్ట్ర జల మండలి, గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీలలో రమేష్ రాసిన జలం లేకుంటే జగతి లేదు అనే కవిత ఉత్తమ కవితగా ఎంపికైనది.. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమేష్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. రమేష్ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక, పర్యావరణ, మహిళా సమస్యలు, బాలకార్మికులు, రైతుల కష్టాలులు, రాజకీయ, విద్యా మొదలగు అంశాలపై కవితలు రాస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. సన్మాన కార్యక్రమంలో గున్నా రాజేందర్ రెడ్డి, గాంధీ ఫౌండేషన్ వారు పాల్గొన్నారు. రమేష్‌కు జలకవిరత్న పురస్కారం లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడుప సురేందర్, ఎస్ఎంసి చైర్మెన్ నీరటి ఎల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

వడగండ్ల వానకు దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వరిపొలాలను ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ ఏఆర్ఎస్ వరంగల్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వీరన్న, సతీష్‌లతో కలిసి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వడగండ్ల వాన వలన పూర్తిగా దెబ్బతిన్న వరి పొలాలకు ఒక లీటర్ కి 10 గ్రాముల భాస్వరం,ఒక లీటర్ కి 10 గ్రాముల పొటాష్ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ సందర్భంలో అర్ బియస్ మండల కోఆర్డినేటర్ కుంచారపు వెంకట్ రెడ్డి, అర్ బియస్ జిల్లా సభ్యుడు బొప్పిడి పూర్ణచంద్రరావు, రైతులు రెడ్డి నాగార్జున రెడ్డి, మచ్చిక అశోక్, పరుచూరి సుబ్బారావు, ఏవో భోగశ్రీనివాస్, వీరమల్లరాములు, చూడు లింగారెడ్డి, తోట్ల సాంబయ్య, చూడు మల్లారెడ్డి, జితేందర్, ఎడ్ల బిక్షంరెడ్డిలు పాల్గొన్నారు.

సంక్షేమమే శ్వాసగా...అభివృద్ధే ధ్యాసగా పాలన

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజా సంక్షేమమే శ్వాసగా గ్రామాల అభివద్ధి ధ్యాసగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పాలనను కొనసాగిస్తున్న అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తూరు ప్రభుత్వ పాఠశాల లో మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగాని ర్మించిన నూతన భవనాలను ప్రారంభించారు, తదుపరి పెర్కవేడు గ్రామపరిధిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. జీపి భవనాన్ని ప్రారంభించారు. పెర్కవేడు, రాయపర్తి, తీర్మాలాయపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో శ్రీనిధి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణలో ప్రావీణ్యులైన మహిళలకు ఉచితకుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు పాఠశాల జిల్లాలోని నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. పాఠశాలలో రూ.1.75 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో సర్కారు బడులు అంటే చులకన ఉండేదని సరైన తరగదు గదులు, బాత్రూంలు లేక సరైన వసతులు లేక దయనీయంగా ఉండేదని కానీ కెసిఆర్ నాయకత్వంలో సర్కారు బడులు అంటే కానీ విని ఎరుగని రీతిలో కార్పొరేట్ స్థాయిని మించి అభివృద్ధి చెందాయని అది స్పష్టంగా కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. గ్రామాల్లోని ప్రతిబిడ్డ సర్కార్ బడుల్లోనే విద్యను అభ్యసించాలని కోరారు. వంటగదులకే పరిమితమైనమహిళలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కెసిఆర్ మహిళల సంఘాలకు వడ్డీ లేని రుణాలను కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పెద్దన్నగా తోడ్పాటు అందించాడని వివరించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని వకాడేతానాజీ, డిఆర్డీఓ సంపత్‌రావు, డీపీఓ కల్పన, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఎర్రబెల్లి ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నరసింహనాయక్, సర్పంచులు కందికట్లస్వామి, తారశ్రీరాజబాబు,గారేనర్సయ్య, అనంత ప్రసాద్, బోనగిరి ఎల్లయ్య, ఎంపీటీసీ లు రాదమ్మ రాజయ్య, అనూష రాజబాబు, రాధిక సుభాష్‌రెడ్డి, రాంచందర్, సంధ్య సోమనాధంలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నేతల దీక్ష



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఏఐసిసి,టిపిసిసి ఆదేశాల మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఎంపీగా అనర్హత వేటు వేసిన అంశంపైన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒకరోజు దీక్ష నిర్వహించడం జరిగింది. దేశంలో ప్రజలు ఒక విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో బ్రిటీషర్స్ సహజ వనరులను కొల్లగొట్టారని, నేడు బ్రిటిష్ జనతా పార్టీ ఆధ్వర్యంలో సూరత్ నుండి అదానీ కంపెనీ బయలుదేరిందన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశ సహజ వనరులను బ్రిటీష్ జనతా పార్టీ అదానీకి కట్టబెడుతుందని ఆయన ఆరోపించారు. అదానీ ముసుగులో బీజేపీ దేశాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తుందని రాహుల్ అప్పుడే చెప్పారన్నారు. హిండెన్ బర్గ్ నివేదికతో మోదీ, అదానీ బండారం బయటపడిందని తెలిపారు. మోదీ, అమిత్ షా లు డొల్ల కంపెనీలతో అదానీ కంపెనీలు పెట్టుబడులు పెట్టారని, దీనిపై ఈడీ విచారణ చేయాలని ఫిర్యాదు చేసేందుకు వెళితే రాహుల్ ను అడ్డుకున్నారని గుర్తు చేశారు.డబుల్ ఇంజన్ సర్కార్ అంటే అదానీ-ప్రధాని అని విమర్శించారు. అదానీ ఇంజన్ కు రిపేరు వచ్చిందని ప్రధానికి భయం పట్టుకుందన్నారు. ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోలనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారు.ప్రధానమంత్రి, కేబినేట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి ఒక వ్యక్తిని కాపాడటానికి ఇంతగా ఎందుకు ప్రయత్నిస్తున్నరనేది ప్రజలు ఆలోచించాలి పప్పు అని అవహేళన చేసిన బీజేపీకి రాహుల్ నిప్పు అనితెలుసుకున్నారని.అందుకేరాజకీయకక్షతోరాహుల్‌అడ్డుతొలగించుకోవాలనుకున్నారని ఆరోపించారు. అదానిపై నిలదీసినందుకే ఆదరబాదరాగా రాహుల్ పై అనర్హత వేటు వేశారన్నారు. రాహుల్‌గాంధీని చూసి మోదీ ఎంత భయపడుతున్నారో అర్థమవుతోందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్, పిసిసి సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకష్ణ, డివిజన్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మిర్చి రైతులు తమ పంటను అమ్మడానికి మార్కెట్‌కు తీసుకువచ్చే క్రమంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డీ భాగ్యలక్ష్మి సోమవారం కోరారు. రైతులు దాడువాయిల ద్వారానే తూకం వేయించుకుని,పేమెంటు స్లిప్పులు పొందాలన్నారు. మిర్చి మార్కెట్‌కు తీసుకువచ్చేటప్పుడు తేమ, చెత్తా, చెదారం లేకుండా శుభ్రపరిచిన నూకమిర్చిని మాత్రమే అమ్మకానికి తీసుకురావాలన్నారు. తేమతో కూడిన మిర్చిని అమ్మడానికి తీసుకువస్తే మిర్చి రంగుమారి కాయ నాణ్యత లోపించి వ్యాపారులు మంచి ధర పెట్టారని తద్వారా రైతులు నష్టపోతారని అన్నారు. తాలు వేరు చేయడం ద్వారా మంచి ధర లభిస్తుందన్నారు. ఏప్రిల్ 1 నుండి మిర్చి బస్తా బరువు 25 కేజీలు తగ్గకుండా 49 కేజీలు మించకుండా ఉండాలని, లేనట్లయితే క్రయవిక్రయాలు జరుపమన్నారు. రైతులు నిబంధనలు అనుసరిస్తూ కమిటీకి సహకరించాలన్నారు.

ప్రణాళిక లోపంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా





నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా ఓరుగల్లు నగరానికి స్మార్ట్ సిటీలో భాగంగా నిధులను మంజూరు చేసింది. ఈ నిధులను సక్రమంగా వినియోగించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రచించాల్సిన స్మార్ట్ సిటీ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రణాళికలోపం కారణంగా లక్షల రూపాయల ప్రజల సొమ్మువృథా అయిన పరిస్థితి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. స్మార్ట్‌సిటీలో భాగంగా 25వ డివిజన్ మండి బజారు నుండి 27, 28వ డివిజన్లలో రైల్వేస్టేషన్ వరకు నిర్మించిన 60 ఫీట్ల సిసి రోడ్డు నిర్మాణం చేసిన అధికారులు రోడ్డు మధ్యలో డివైడర్లు కోసం కాంక్రీట్ సిమెంట్‌తో పోసి చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ వరకు రాళ్లతో డివైడర్ను కట్టారు. తీరా ట్రాఫిక్కు ఇబ్బందులు తలెత్తుతున్నాయనే నేపంతో మండి బజార్ నుండి స్టేషన్‌రోడ్డు వరకు నిర్మించిన డివైడర్‌ను జేసీబీలతో తొలగిస్తున్నారు.

అధికారుల 'మహా' నిర్లక్ష్యం...

ఏదైనా అభివృద్ధి పనులు నిర్మించే ముందే ఇబ్బందులపై దృష్టి సారించి నిబంధనల అనుసారం రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అధికారులు అవేవీ పట్టించుకోకుండా మండిబజార్ నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డునిర్మాణ పనులను చేపట్టారు. అరవై ఫీట్లతో ఉన్న ఈరహదారిలో ఎటువంటి రోడ్డు వైన్డింగ్ చేయలేదు. అలాంటప్పుడు ఉన్న రోడ్డులో డివైడర్ నిర్మించి లైటింగ్ సిస్టం పెట్టితే మూడు ఫీట్ల మేర స్థలం పోతున్న విషయం ఇంజనీరింగ్ అధికారులకు తెలియంది కాదు. అయినప్పటికీ ఇరువైపులా సీసీ నిర్మాణం చేసి మధ్యలో డివైడర్లు కట్టేశారు. దీంతో రోడ్డు నిర్మాణం అయినప్పటి నుండి అటువైపుగా వెళ్లే ఆర్టీసీ బస్సు లు తిరిగే వెసులుబాటు లేక ఆ రూట్‌లో బస్సులు తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. మండి బజార్లో ఉన్న బిరియాని హోటల్లో ముందు నిలిచే వాహనాలతో ట్రాఫిక్కుతీవ్రఅంతరాయం ఏర్పడుతూ నే ఉంది.ఈ పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో డివైడర్ను తొలగించి ఆ స్థానంలో మళ్లీ సిసి నింపే పనిని అధికారులు చేపట్టారు. ఏది ఏమైనాప్పటికీ కట్టుడు కూల్చడం వల్ల అంతిమంగా నష్టపోయేది ప్రజల సొమ్మే అనే విషయాన్ని అధికారులుతెలుసుకోకపోవడం బాధాకరమన్నారు.

జీడబ్ల్యుఎంసీలో సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆగ్రహం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కార్పొరేషన్ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వినతిదారుల సమస్యలు పరిష్కారం కావట్లేదని బాధి తులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ కలెక్టర్‌గా పదోన్నతి పొంది వరంగల్ జిల్లాకు కలెక్టర్ బదిలీ అయినప్పటినుండి నేటి వరకు కార్పొరేషన్ కమిషనర్ బాధ్యతలు కూడా ఇన్చార్జిగా వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య విధులు నిర్వర్తిస్తున్నారు. అప్పటి నుండి నేటి వరకు పూర్తిస్థాయి కమిషనర్ కార్పొరేషన్‌కు లేకపోయేసరికి సమస్యలు పేరుకపోతున్నాయని పలువురు చర్చించు కుంటు న్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పూర్తిస్థాయి వరంగల్ కార్పొరేషన్ కు పూర్తిస్థాయి కమిషనర్ ను నియమించాలని అప్పుడే సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా అడుగులు ముందుకు పడుతాయని పలువురు అనుకుంటున్నారు.వరంగల్ మండలం ఎనుమాముల గ్రామ శివారు ఎస్సార్ నగర్ లో 180 ప్రభుత్వ భూమిని ఆరెకరం కబ్జా చేశారని ప్రభుత్వ భూమిని కాపాడాలని కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. కాశి కుంట హిందూ ఆరకటిక స్మశాన వాటిక పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, రామన్నపేటలో నల్ల నీటిలో మురుగునీరు కలిసి తాగునీరు దుర్వాసన వెదజల్లుతుందని ప్రజాసమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రజలు ఫిర్యాదులను అందజేశారు.

కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ బీమా చెక్కు పంపిణీ

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్‌కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బండారి కొమురమ్మ ప్రమాదవశాత్తు మరణించగా ఆమె భర్త బండారి ఓదెలుకు రూ.2 లక్షల ప్రమాద భీమా చెక్కును గెల్లు శ్రీనివాస్ యాదవ్ సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి సంపత్ రావు, చోటమియా, మారపల్లి నవీన్ కుమార్, మొండిద్దుల రాజమౌళి, మొండయ్య,ఎర్రబెల్లి శ్రీధర్‌రావు బండారి సుధాకర్, కొనుపుల రామచందర్, జక్కుల సదయ్య, నాయినేని శ్రీనివాసరావు , తూర్పాటి ఉపేందర్ పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE DIST. JUDGE AT KARIMNGAR
O.P.No. [449] of 2021

Between:-
Bura Manjula and others ...Petitioners
And
Ajmeera Ugender Nayak & Others ...Respondents

To.
R-2: Boyini Nagaraju, S/o. Sarangapani, age: 38yrs., Occ: Owner of the Bolero B/No.TS-04-UC-1927, R/o: H.No.3-597, Kunkumeshwara Temple, Parakal, Hanmkonda District.

Whereas the above named petitioners have filed the above OP against you and other Respondents for compensation on account of the deceased B.Sridhar.

Please take notice that the above said **OP is posted on 27-04-2023 at 10:30 A.M** before the above said Court for your appearance and counter, in case of making default the case will be heard and determined in absence.

//By order of the Court//
Sd/-
G. BHAGYA LAXMI
Advocate
H.No. 9-8-74, Ramnagar
KARIMNAGAR

విచ్చలవిడిగా దొంగల బీభత్సం

రూ.2లక్షల నగదు, ఏడున్నర తులాల బంగారం అపహరణ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మొక్కుల కోసమని వెళితే . ఇంట్లో ఉన్న నగదు బంగారాన్ని మొత్తం ఊడ్చేసిన సంఘటన చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం కోనాపురం గ్రామానికి చెందిన మండల సుధాకర్ తన కుమారుడు నాగరాజు వివాహం మార్చి17న జరిపించాడు. వివాహం అనంతరం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దర్శనానికి కుటుంబ సభ్యులు అందరూ ఆదివారం సాయంత్రం 4గంటలకు వాహనం తీసుకుని వెళ్లారు.కాగా సోమవారం తెల్లవారుజామున తాళంవేసి ఉన్న సుధాకర్ ఇంటి వెనుక తలుపును గడ్డపారతో తొలగించి ఇంట్లో బీరువాలో ఉన్న ఎనిమిదిన్నర తులాల బంగారం, రూ.2 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం సుధాకర్ తల్లి ఇల్లు శుభ్రం చేయడానికి రాగా ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో పాటు వెనుక వైపు తలుపు తీసి ఉండడంతో ఆందోళన చెంది చుట్టుపక్కల వారిని పిలవడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. నర్సంపేట ఏసీపీ సంపత్ రావు, సిఐ హతీరాం, ఎస్ఐ మహేందర్‌లు సిబ్బందితో సంఘటనా స్థలానికి హుటి హుటిన చేరుకుని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులు,గ్రామస్థుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్,క్లూస్ టీం సిబ్బంది సహాయంతో వివరాలు సేకరించారు.

దర్శనం చేసుకోకుండానే తిరిగివచ్చిన సుధాకర్ దంపతులు

మండల సుధాకర్-శోభ దంపతులు వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు. తమకున్న వ్యవసాయభూమిలో పంటలు పండించుకుంటూ కష్టం చేసుకుంటూ గృహాన్ని నిర్మించుకున్నారు. 10రోజుల క్రితం తమ కుమారుడి వివాహం ఘనంగా జరిపిన సుధాకర్ దంపతులు మొక్కుకోసమని కుమారుడు కోడలు కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడకు వెళ్లారు. ఉదయాన్నే దొంగతనం జరిగిన విషయం బాధితులకు తెలియజేయడంతో వాళ్ళు దేవుడి దర్శనం చేసుకోకుండానే తిరిగి గ్రామానికి వచ్చారు. బంగారం, నగదు కలిపి దాదాపు రూ.5.70 లక్షలు చోరీ జరగడంతో లబోదిబోమంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

తెలిసిన వాళ్ళ పనేనా...?

సుధాకర్ కుటుంబ సభ్యులు వేములవాడ కు వెళ్లిన రాత్రే దొంగతనం జరగడంతో అనేక అనుమానాలకు తావిస్తుంది.ఇల్లు ముందు భాగంలో ఉన్న తలుపులకు వేసిన తాళంవేసినట్లే ఉండడం..ఇంటి వెనుక వైపు ఉన్న తలుపు ఊడదీయడంతోపాటు బీరువాలో ఉన్న నగదు,బంగారం ఎత్తుకెళ్లడం చూస్తుంటే తెలిసిన వాళ్లే ఈ పనికి ఒడిగట్టారా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

తొందరలోనే కేసు ఛేదిస్తాం : ఎస్ఐ మహేందర్

కోనాపురం గ్రామంలో జరిగిన దొంగతనం విషయమై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఏసీపీ, సీఐల ఆధ్వర్యంలో విచారణ వేగవంతం చేసి చోరీకి పాల్పడ్డ నిందితులను తొందర్లోనే పట్టుకుంటామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

బలగం సినిమా నటులకు ఘన సన్మానం



నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేవిధంగా రూపొందించిన బలగం సినిమాలోని నటులకు మండలకేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం మండల కేంద్రం మత్స్య పారిశ్రామిక సంఘం భవనం ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన కా ర్యక్రమంలో నటులు రాయపర్తి గ్రామానికి చెందిన గుడిబోయిన బాబు, కర్తానందం, వేముల ప్రభాకర్‌లను శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం తరువాత పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నటుడు బాబు మాట్లాడుతూ సొంత గ్రామంలో సన్మానం పొందడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. బలగం సినిమా మానవత విలువలను తెలిపే గొప్ప దృశ్యకావ్యం అని పేర్కొన్నారు. నటన రాయపర్తి నుండే మొదలైందని వ్యాఖ్యానించారు. గ్రామంలో నాటకాలు వేసిన రోజులను గుర్తుకు చేసుకున్నారు. ప్రస్తుతం సినిమాలో నటించడం గర్వంగా ఉందని అన్నారు. సన్మానం చేసిన మిత్రులకు, మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘం అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, ఉపాధ్యక్షుడు పూజారి సంతోష్, ప్రధాన కార్యదర్శి చెవ్వ యాకయ్య, డైరెక్టర్లు చిన్న వెంకన్న, పిల్లి మహేందర్, సోడెపు శ్రీనివాస్, సాగర్, పూస ప్రభాకర్, పెద్దలు ముద్రబోయిన సుధాకర్, పిల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

బొచ్చు వినయ్‌కు నేతల ఘన నివాళి



నవతెలంగాణ-పరకాల

ఇటీవల కాలంలో అనారోగ్యంతో వరంగల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొచ్చు వినయ్ మృతి చెందడంతో సోమ వారం దశదిన కర్మ సంతాప సభ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నా చిన్ననాటి మిత్రుడు వినయ్ మన మధ్య లేకపోవడం రాజకీయంగా చాలా బాధాకరమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చుతూ నాపరంగా, ప్రభుత్వపరంగా,పార్టీ పరంగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, నాయకులు రామకష్ణ, స్థానిక కౌన్సిలర్లు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO. 712 OF 2022

BETWEEN :
Mandati Ravinder ...Petitioner/Plaintiff
And
E. Padama & others ...Respondents/Defendants

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వరంగల్ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు O.S.NO.712/22 దావాలో లారి నెం. AP 36 U 7998 గల లారీని బహిరంగంగా వేలం వేయుటకు కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా వేలంలో పాల్గొనదలచిన వారు తేది. 13-04-2023 రోజున 2.00 p.m. సమయంలో మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి వరంగల్ నందు పాల్గొనగలరు.

ఇట్లు
చల్లా శ్రీనివాస్
అడ్వకేట్ , కమీషనర్
హన్మకొండ


ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి బత్తుల వినోద, W/o. సూర్యనారాయణ, R/o. రాజవరం గ్రామం, చిల్పూర్ మండలం, జనగాం జిల్లా గారికి రాజవరం గ్రామం, చిల్పూర్ మండలం, జనగామ జిల్లా పరిధిలో గల ఇంటి నెం.3-251, సర్వే నెం. 10 గల ఇంటి విస్తీర్ణం 321.50 చ॥గజములు కలిగిన ఆస్తిపై సర్వహక్కులు గిఫ్ట్ దస్తావేజు నెం. 2100/2021 ద్వారా పొందియున్నారు మరియు ఇట్టి ఆస్థిపై Tata Capital Housing Finance Ltd. Warangal Branch నుండి ఋణము పొందదలిచారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న కింది అడ్రస్‌లో 7 (ఏడు) రోజులలో తెలియజేయగలరు. లేనిచో ఎటువంటి అభ్యంతరములు లేవని భావించబడును.

T. SAYANNA
Advocate
H.No. 2-11-297,
Vidyaranayapuri, Hanamkonda,
Cell : 9440536898







వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నూతన వాకింగ్ ట్రాక్ పనులను చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, 13వ వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, డోలి సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, డీఎస్ఓ అనిల్, ఏఈ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, కాళోజీ వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-దేవరుప్పుల

వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాస్ రావు సోమవారం దేవరుప్పుల పోలీసు స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రైం, వివిధ ఫిర్యాదుల, రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఒక్కరికి తగిన న్యాయం చేయడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ విశ్వేశర్ రావు, ఎఎస్ఐ సదానందం కానిస్టేబుళ్లు రామకృష్ణ,అశోక్, యాకేష్, మాసూద్, సతీశ్ హోంగార్డు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి కృషి

మంత్రి సానుకూల స్పందనతో కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నమని రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మంత్రి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 6 గంటలకు వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మున్సిపల్ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ సమన్వయంతో ఎన్టీఆర్ స్టేడియం మరింత అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్,యోగ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధితో వాకర్స్ సంఖ్య మరింత పెరుగుతుందని, రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియం కొత్త హంగులతో అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ప్రతీ ఒక్కరూ సీపీఆర్ (కార్డియోపల్మోనరీ రిసస్సిటేషన్) అవగాహన కలిగి ఉండాలని మంత్రి తెలిపారు. గుండెపోటుకు గురైన వ్యక్తికి సత్వరమే సీపీఆర్ అందిస్తే వారి ప్రాణాలు కాపాడవచ్చని సూచించారు. ముఖ్యంగా వాకర్స్ దీనిపై అవగాహన కలిగి ఉండాలని, ఉదయం సమయంలో సిపిఆర్ పై జిల్లా గ్రౌండ్స్‌లో వాకర్స్‌కి శిక్షణ ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సీపీఆర్ పై హెల్త్ కేర్ వర్కర్స్, మునిసిపల్ ఉద్యోగులకు, పోలీస్ సిబ్బందికి, వాలంటీర్లు, షాపింగ్ మాల్ ఉద్యోగులకు, రెసిడెంట్ కాంప్లెక్స్‌లకు సీపీఆర్, ఏఈడీపై శిక్షణ ఇస్తుందన్నారు.

ఇందిరమ్మ కాలనీలో హాత్ సే హాత్ జోడో యాత్ర



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పట్టణంలోని బాణపురం ఇందిరమ్మ కాలనీలో 5వ వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హాత్‌సేహాత్ జోడో యాత్రను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ యాత్రలో నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగజీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, నాయకులు ఉడుత రవి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు ప్రవీన్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇళ్ళ పేరిట కాలనీ నిర్మితమైందన్నారు. పేదల కలలను నిజం చేస్తూ పట్టణంలో 4 వేల ఇళ్ళను మంజూరు చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎవరికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళను ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పుడున్న ప్రభుత్వానికి దోచుకోవడమే తెలుసునని, ఇప్పుడున్న పార్టీని భూ స్థాపితం చేస్తేనే ప్రజల బతుకులు బాగుపడుతాయన్నారు. గడపగడపకు తిరుగుతూ రాహూల్ గాంధీ చేసిన పాద యాత్ర సందేశాన్ని కరపత్రాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దిలీప్ రెడ్డి, చీటాకోడూర్ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, నాయకులు రాజశేఖర్, పటూటఖ శ్రీనివాస్,రంగు రవి, పూసల సత్తయ్య, సక్కుబాయి, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, సలేంద్ర శ్రీనివాస్, వేముల మల్లేశం, మహేశ్వరం శ్రీనివాస్, పాముకుంట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రాహూల్ సభ్యత్వ రద్దును నిరసిస్తూ నిరసన దీక్ష



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహూల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ఆర్టీసి చౌరస్తాలో డిసిసి ఆధ్వర్యంలో సోమవారం ఒక రోజు నిరసన దీక్షను చేపట్టారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన ఈ దీక్షలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మోడి నిర్ణయాన్ని వ్యతిరేకించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుండి వచ్చిన రాహూల్ గాంధీ లోక సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కార్పోరేట్ శక్తుల కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో బడుగ, బలహీన వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద ప్రజల బాగు కోసమే కాంగ్రెస్ పార్టీ అహర్నిషలు కృషి చేస్తుందని చెప్పారు. దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రారంగా అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసుడు రాహూల్ గాంధీ అని, అటువంటి నేతపై ఇలాంటి చర్యలు తీసుకుంటే ప్రజలు, పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు. తగిన సమయంలో ప్రజలు బిజెపికి తగిన విధంగా బుద్ధి చెబుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు సుధాకర్, సత్యనారాయణరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 51 మంది గైర్హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో ఏర్పాటు చేసిన 18 పరీక్షా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 51 మంది గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విభాగంలో 3463 మంది విద్యార్థులకు 3412 మంది హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 1156 మంది విద్యార్థులకు 1073 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. జనరల్ విభాగంలో 98.50 శాతం, ఒకేషనల్ విభాగంలో 92.82 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వివరించారు.

దీక్షకు మద్దతుగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో లింగాల గణపురం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులునేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య,లింగాలగణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, సిరిపురం మాణిక్యపురం ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్, కుందారం ఎంపీటీసీ మందాపురం రజిత ఉపేందర్, లింగాల గణపురం సర్పంచ్ సాదం విజయ మనోహర్, నాగారం సర్పంచ్ బొట్ల భాస్కర్, కుందారం సర్పంచ్ షాడ సుగుణ, మైస రాములు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ నిర్మాతలుగా ఎదగాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-కొత్తగూడ

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి భవిష్యత్తు నిర్మాతలుగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని పోగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పది విద్యార్థులకు పరీక్షల అవసరమాయ్యే స్టడీ మెటీరియల్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. పాఠశాలలో ఉన్న మంచినీటి సమస్యను ఉన్నంతధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం సీతక్కను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రజావాణి ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వివిధ విజ్ఞప్తులను పరిష్కరించేందుకు ఆయా ధరఖాస్తులకు జిల్లా అధికారులు అధిక ప్రాధాన్యతనివ్వాలని కలెక్టర్ సి హెచ్.శివలింగయ్య ఆదేశించారు.గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం ఆయన కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. తన స్వంత భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ ఇప్పించాలని జనగామకు చెందిర కొణిదల చంద్రయ్య ధరఖాస్తు చేసుకున్నారు. కాలనీలో 50 ఫీట్ల రోడ్డు ఆక్రమణలకు గురవుతోందని, తగు చర్యలు తీసుకొని ఆక్రమాలను అరికట్టాలని జిల్లా కేంద్రంలోని సిఎంఆర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కొడకండ్ల మండలానికి చెందిన రాసాల వీరయ్య అనే దివ్యాంగుడు తనకు మోటార్ సైకిల్ ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నాడు. గ్రామానికి చెందిన సర్వే నంబరు 132లో కొంత మంది అక్రమంగా పట్టా చేసుకున్నారని, అట్టి పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన ఎదునూరి కుమారస్వామితోపాటు మరో 9 మంది రైతులు ధరఖాస్తు చేసుకున్నారు.జెసిఆర్ కాలువ నిర్మాణంలో తాను కోల్పోయిన భూమికి సంబంధించిన నష్టపరిహారం ఇప్పించాలని పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన పశలాది చంద్రశేఖర్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో బిసి వెల్ఫేర్ 1, వ్యవసాయం 1,ఉపాధి కల్పన 1,జిల్లా పంచాయతీ అధికారి 1. డిఆర్డీఒ 2, మున్సిపల్ 2, ఐసిడిఎస్ 2, పోలీస్ శాఖ 2, ఎస్సీ సంక్షేమం 6, రెవెన్యూ శాఖ 29, మొత్తం 47 ధరఖాస్తులు వచ్చినట్లు, వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వసంత, జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి, డిఎం.సంధ్యారాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఉద్యానవన శాఖ అధికారి లత, పరిశ్రమల శాఖ అధికారి రమేష్, పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఈఈ దామోదర్ రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఒ కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, తహసీల్దార్ రవీందర్, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన డిగ్రీ, పీజీ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజులను తగ్గించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్

పెంచిన డిగ్రీ, పీజీ పరీక్ష ఫీజులు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో గతంలో డిగ్రీ, పీజీ కోర్సులు చేసిన విద్యార్థులకు బ్యాక్‌లాగ్ సబ్జెక్టు ఉంటే వారు ఆయాసబ్జెక్టులు పరీక్షలు రాసుకునేందుకు చివరి అవకాశం కల్పిస్తూ కేయూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్ కోర్సులు, సెమిస్టర్ సిస్టం, ఇయర్ వైస్ స్కీమ్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ తదితర ఏ పరీక్షల్లోనైనా బ్యాక్‌లాగ్ ఉన్నవారికి అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ప్రకటన ఇవ్వడం జరిగింది. 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో జరిగే ఆయా పరీక్షలకు అన్ని యూజీ, పిజి నాన్ ప్రొఫెషనల్ కోర్సులు విద్యార్థులకు ఒక సెమిస్టర్‌కు 2వేల రూపాయల ప్రాసెసింగ్ ఫీజుతో పాటు ఒక పేపర్‌కు 3వేల రూపాయల చొప్పున పెంచడం, ఇయర్ వైస్ స్కీమ్ విద్యార్థులకు ప్రాసెసింగ్ ఫీజు 3వేల రూపాయలు, ఒక పేపర్‌కు 4వేల రూపాయలు పెంచడం, మరోసారి పరీక్ష రాసుకుందాం అనుకుంటే నిరుపేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చాలామంది నిరుపేద విద్యార్థులు ఫీజులు కట్టలేక, కాలేజీలకి వెళ్లలేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో చాలామంది నిరుపేద విద్యార్థులు ఫీజులు కట్టుకోలేకనే ఇన్ని రోజులు డిగ్రీ పరీక్షలకు దూరం ఉన్నారని అన్నారు. మరోసారి డిగ్రీ బ్యాక్ లాక్ ఫీజులను దారుణంగా పెంచడం సిగ్గుచేటు అన్నారు. ఒక్క పేపర్‌కే 3వేల రూపాయలు చెల్లిస్తే, పది సబ్జెక్టులు బ్యాక్‌లాగ్ ఉన్న వాళ్లు ఫీజులు కట్టలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం తక్షణమే పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానాలో డబ్బులు ఖాళీ అయినందు వలన, నిరుపేద విద్యార్థుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేద్దామని ఆలోచనలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి విద్యార్థులు చెబుతారని అన్నారు. పెంచిన ఫీజులు తగ్గించని ఎడల రాష్ట్రంలో ఉన్న డిగ్రీ విద్యార్థులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బానోతు సింహాద్రి, పట్టణ నాయకులు గుండ్ల రాకేష్, కడారి ప్రవీణ్, వినోద్ మమత, లావణ్య, ఇందు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్క దరఖాస్తుకు సమాధానం ఇవ్వాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-బయ్యారం

ప్రజల తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగానే మండల స్థాయిలో కూడా గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో కలెక్టర్ నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పి చైర్మన్ కుమారి అంగోత్ బిందు పాల్గొనగా 52 విజ్ఞప్తులను కలెక్టర్ స్వీకరించారు. మండల పిఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి దరఖాస్తును కలెక్టర్‌కు అందిస్తూ 2016-17నకు బయ్యారం నుండి ముత్యాలమ్మగూడెం వరకు 9కోట్లతో రహదారి నిర్మించడం జరుగుతున్నదని, ఉప్పలపాడు వద్ద స్థూపం రహదారికి ఆటంకం కల్గిస్తున్నందున చర్యలు తీసుకోవాలని కోరారు.అదే మండలానికి చెందిన సుద్దపల్లి నారాయణ రావు దరఖాస్తు అందిస్తూ యాసంగి పంటకు తనతో పాటు మరికొంత మంది రైతులకు రైతు బంధు అందలేదన్నారు. మండలంలోని రామచంద్రాపురంకు చెందిన అడ్డ కేతమ్మ తాను గుడిసెలో వికలాంగుని కుమారునితో జీవిస్తున్నానని తనకు డబల్ బెడ్ రూమ్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. గంధంపల్లికి చెందిన రావూరి వేణుగోపాల్, సిహెచ్. పుల్లయ్య రైతులు దరఖాస్తు అందిస్తూ పంట పొలాల మధ్య ఇటుక బట్టీల వలన పంటలకు నష్టం వాటిల్లుతున్నదని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకట్రాంపురంకు చెందిన జగ్నతండా నివాసి గుగులోత్ లక్ష్మి దరఖాస్తు అందిస్తూ తనకు ఫించన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం ఇస్తామని ఖచ్చితమైన పరిష్కారానికే మండల స్థాయి గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జవాబు దారితనం పెంచుతామని పారదర్శకతతో పనులు చేయిస్తామన్నారు.

ఈ గ్రీవెన్స్ డేలో ఆర్డిఓ కొమరయ్య, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, తాహసిల్దార్ రమేష్, ఎంపీడీవో చలపతిరావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సంక్షేమ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ-పాలకుర్తి

హమాలీ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ భూక్యా పాల్ సింగ్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 5 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ వస్తే కార్మికుల బతుకులు మారుతాయని, బాధలు తీరుతాయని హమాలీ కార్మికులు ఆశించారని తెలిపారు. ఏళ్ల తరబడి హమాలి కార్మికులు ఎదురుచూస్తున్న వెల్ఫేర్ బోర్డును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసి హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు ఉన్న హమాలీ కార్మికులకు నెలకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు అంబటి సోమయ్య, షేర్ సమ్మయ్య, తోట రాజు, గాదరి ఇస్తరి, తాంబరాజు కాసిం, ఒర్రె రాములు, గాదపాక కుమార్, తోట రాజు, కత్తుల అశోక్, ఆంజనేయులు, అనుముల రమేష్, పెండ్లి భాస్కర్, ఏ. రాజు, ఎండి మైబు, ఈరెంటి యాకన్న, చిక్కుడు పరమేష్, ఎండి గుంశ, పెద్దపురం, ఎండి ఫరీద్, పరశురాములు, వివిధ గ్రామాల హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

గత ఐదు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించక పోవడంతో ఆర్థికంగా అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 అక్టోబర్ నుండి 9, 10 తరగతులకు వంట బిల్లులతో పాటు 1 నుండి 10 తరగతులకు వరకు కోడిగుడ్ల బిల్లులు చెల్లించకపోవడం వలన మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన 2 వేల రూపాయల వేతనాన్ని ప్రకటించిన నాటినుండి అమలు చేయాలని కోరారు. కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు రాణి, యాకమ్మ, రాధిక, సరిత, చంద్రకళ, సుభద్ర, జయమ్మ, అరుణ, ఉమారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-గార్ల

సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా మండలంలో భూములు కోల్పోతున్న భూనిర్వా సితులకు ప్రభుత్వం చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు భాగం లోకేశ్వరావులు డిమాండ్‌చేశారు.పుల్లూరు, బుద్దారం రెవెన్యూ గ్రామాలలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని చెల్లించాలని సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ డేలో జాయింట్ కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చెందిన ఈ రెండు రెవెన్యూ పంచాయతీలతో పాటు, డోర్నకల్‌కు చెందిన భూనిర్వాసితులు 129 మందికి గాను కేవలం పది మందికి మాత్రమే నష్ట పరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు.రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు భూ నిర్వసి తులకు ఒక్కో ఎకరానికి పదిన్నర లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని 20 రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని ఆవేదన వెలిబుచ్చారు. సాగు భూములకు అధిక ధరలు ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారుల సూచనలతో తక్కువ ధరలకే సాగు భూములు కాలువ నిర్మాణానికి ఇచ్చామని అటు తమ భూములలో పంటలు సాగు చేసుకునే అవకాశం లేక ఇటు ప్రభుత్వం నుండి చెల్లిస్తామని హామీ ఇచ్చిన నష్టపరిహారం రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నాక వాంకుడోత్ శ్రీను, వాంకుడోత్ చిన్ని అనే ఇద్దరు రైతులు చనిపోయారని కనీసం వారికి ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం నుండి రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి భూ నిర్వాసిత రైతులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు,బాధిత రైతులు సింగం వెంకటేశ్వర్లు,వాంకుడోత్ మోహన్, వాం కుడోత్ తేజ్యా, వి.శంకర్, జె.రాజు, బి.రాం ప్ర సాద్, జి.రమేష్ తదితరులు ఉన్నారు.

సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-మహబూబాబాద్

బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ కారులు ఆదేశించారు సోమవారం ప్రజావాణిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతీరోజూ ఉదయం 11:00 నుండి 2:00 గంటల వరకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఎస్పీ పవార్ తెలిపారు.

రోడ్డులో ఇంటి అక్రమ నిర్మాణానికి నోటీసులు

'నవతెలంగాణ'
ఎఫెక్ట్ - కదిలిన పంచాయితీ అధికారులు



నవతెలంగాణ-పాలకుర్తి

రోడ్డులో ఇంటి అక్రమ నిర్మాణానికి పంచాయతీ అధికారులు నోటీసులు జారీచేశారు. సోమవారం 'నవతెలంగాణ'లో గ్రామపంచాయతీకి పట్టింపేది రోడ్డులో ఇంటి అక్రమ నిర్మాణం శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన పాలకుర్తి గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది రోడ్డులో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామపంచాయతీ అధికారులు నోటీసును ఇంటి గోడకు అతికించారు. రోడ్డులో అక్రమంగా నిర్మించు కుంటున్న ఇంటిని తొలగించాలని, లేనిపక్షంలో ఇంటిని తొలగిస్తామని నోటీసులో పేర్కొంటూ అక్రమంగా ఇంటిని నిర్మించిన యజమానికి నోటీసు అందజేయడంతో ఇంటి యజమాని నోటీసు తీసుకోలేదు. అట్టి నోటీసును గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, కారోబార్ సమ్మయ్యలు ఇంటికి అతికించారు.


సమిష్టి కృషితో 27 అవార్డులు కైవసం



నవతెలంగాణ-పెద్దవంగర

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారం, ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు, యువత సమిష్టి కృషితోనే పెద్దవంగర నూతన మండలం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుర్షీద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయిగార్డెన్‌లో మండల స్థాయి ఉత్తమ జాతీయ పంచాయతీ అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై,ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ఇతర సిబ్బందిని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ రమేష్ బాబుతో కలిసి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకొని, ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు. 9 విభాగాల్లో చిట్యాల 4, వడ్డెకొత్తపల్లి 3, పెద్దవంగర 2, గంట్లకుంట 2, కాన్వాయిగూడెం 2, ఉప్పరగూడెం 2, అవుతాపురం 2, చిన్నవంగర 1, బావోజీ తండా 1, పోచంపల్లి 1, కొరిపల్లి 1, బీసీ తండా 1, బొమ్మకల్ 1, పడమటి తండా 1, రాజమాన్ సింగ్ తండా 1, పోచారం 1, రామచంద్రు తండా 1, అవార్డులు కైవసం చేసుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఎం నరేంద్ర కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత, ఈసీ సురేష్, పంచాయతీరాజ్ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

మహిళలు ఆర్థికంగా ఎదిగి, అందరూ ఆర్థిక సాధికారత సాధిం చాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆకాంక్షించా రు. సోమవారం మండల కేంద్రం లోని జఫర్‌గడ్ మండల సమాఖ్య కార్యాలయం వద్ద, స్వర్ణభారతి మండల స మాఖ్య వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే రా జయ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారత కో సం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సెంటర్స్ నిర్వహణ, ఫుడ్ ప్రా సెసింగ్ యూనిట్ల నిర్వహణ కూడా మహిళా సంఘాలకే అప్పగించనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్‌పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు,మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లం దుల మొగిలి స్రవంతి, మార్కెట్ డైరెక్టర్ రాజ్ కుమార్,టిఆర్ఎస్ మహిళా మండ ల అధ్యక్షురాలు గోలి కవిత, ఏపిఎం సురేందర్,సమైక్య అధ్యక్షురాలు రేష్మ, ప్రధాన కార్యదర్శి మొట్టకట రేణుక, వైస్ చైర్మన్ నర్సింగ్, వివోలు, సీసీలు పాల్గొన్నారు.

చెరువులకు నీరు అందించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-గార్ల

మండలంలోని మద్దివంచ పంచాయ తీ సమీపంలో ఉన్న చెరువులకు శ్రీ రాం సాగర్ నీరు వచ్చేందుకు విడుదల కాలువ నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ కుసిని బాబురావు ఎమ్మెల్యే హరిప్రియాను కోరారు. మద్దివంచ సమీపంలో ఉన్న చెరువులకు శ్రీ రాంసాగర్ నీటిని అందించడానికి కాలువ నిర్మాణంకు కృషి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు సర్పంచ్ బాబురావు అధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దివంచ ఊర చెరువు, మొద్దుల కుంట చెరువు క్రింద సుమారుగా 500 వందల ఎకరాల వరి సాగు అవుతుందని, ఈ రెండు చెరువులు వర్షాకాలం నీటి పైనే ఆధారపడి ఉంటుందని, ఈ క్రమంలో రైల్వే శాఖ అధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే మూడవ లైన్ నిర్మాణంలో భాగంగా చెరువు రూపు రేఖలు మారిపోయాయి. వరి పంటలు పండే అవకాశం లేదన్నారు. గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కాలువ నిర్మాణంకు సర్వేలు చేసి ఆపారని, రాజోలు రెవెన్యూ ప్రాంతం వరకు కాలువ తీసి మద్దివంచ సమీపంలో ఉన్న చెరువులకు అర కిలోమీటర్ దూరంలో కాలువ పనులు నిలుపుదల చేశారని తెలిపారు. యథావిధిగా శ్రీ రాంసాగర్ కాలువ నిర్మాణ పనులను పునరుద్దరించి మద్దివంచ సమీపంలో ఉన్న చెరువులకు నీరు అందించడానికి కృషి చేయడం ద్వారా వరి పంటలకు సాగునీరు అందడంతో పాటు, చెక్ డ్యాంకు సమృద్ధిగా నీరు అంది ముల్కనూరు, దుబ్బగూడెం పరిసర ప్రాంతాలకు త్రాగు,సాగు నీరు అందుతుందని కొన్ని గ్రామాలకు అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT MAHABUBABAD
O.S.NO. 30 OF 2023

Between:
1. Mamindla Venkatesham
2. Kolichalam Muthamma
3. Needikonda Kanakamma
4. Sirasawada Vasantha
5. Mamidi VenkataNarayana
6. Varikollu Manasa
7. Mamindla VeeraBabu

...Plaintiffs

AND

The Mandal tahsildar Dornakal
To whom so ever it may concern

...Defendants

NOTICE

The above named petitioners filed the above suit for declaration with regard to issuance of Legal Heir certificate of deceased Mamindla Pullamma W/o Venkatesham . If any body is having any objections for issuance of legal heir certificate infavour of the plaintiffs, may appear either personally or through an advocate on 12-04-2023 at 10:30 A.M. before the Honourable Court with your objections. Otherwise it is deemed that nobody is having objection and the Honourable court will proceed further in the matter.

// By order of the court //
KASANI MOUNIKA
ADVOCATE
Mahabubabad Mandal and District
PHONE : 9505701494

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST JUDGE [MACT] AT KARIMNAGAR
M.V.O.P.No. [213] of 2021

Between:
Bathula Rajitha & others
...Petitioners
And
Sura Mahesh and others
...Respondents

To.
R-1). Sura Mahesh S/o. Venkanna, age: Major, Occ: Coolie, Rider of Jupiter Motor cycle bearing No: TS-02-FB-5288, R/o. Narsimhulapeta village and mandal of Mahaboobabad dist
R-2). Varikoppula Srilatha W/o. Not known, age: Major, R/o. owner of Jupiter Motor cycle bearing No: TS-02-FB-5288, R/o. H.No: 20-150, Wadderagudem, Gudur, Mahaboobabad Dist

The petitioners have filed the above MVOP against the Respondents No: 1 to 3 claiming compensation on account of death of Bathula Ramesh in a motor vehicle accident. Several times notices were sent to you the Respondent No: 1 and 2 through court and Regd Post. The said notices were returned unserved. Please take notice that the above matter is **posted to 03-04-2023 at 10:30 AM** for your appearance and counter if any. If you fail to appear before the Hon'ble court on the said date, otherwise the matter will be decided in your absence.

//by the order of the court//
Date: 21-03-2023
Sd/-
J. VENU GOPAL RAO
J. RAHUL
Advocates
H.No. 2-8-176, Behind Circus Ground, Mukrampura, Karimnagar
Cell No: 9849293031

బాధిత కుటుంబానికిపరామర్శ



నవతెలంగాణ కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణం రైల్వేకాలనీ 47వ డివిజన్‌కు చెందిన ఇంజపల్లి రాజేశ్వరి అనారోగ్యంతో సోమవారం మరణించగా ఆమె భౌతిక కాయానికి మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించే ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్ కుమార్, దొంగల కుమార్, నాయకులు రాజిరెడ్డి, పులుమారి విజయ్, సత్యవరం మధుకర్, దేవర రమేష్, ఖలీల్, హరి తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవ సంఘం జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసస్వామి

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ చత్తాదా శ్రీ వైష్ణవ సంఘ వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. వరంగల్ జిల్లా కార్యవర్గ కార్యదర్శిగా గోవిందరాజుల స్వామి ఆలయ అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామి ఎన్నికై సోమవారం హైదరాబాదులోని తెలంగాణ చాత్తద శ్రీ వైష్ణవ సంఘం భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసి గోవిందరాజుల స్వామి ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చక సమాఖ్య స్వామివారి శేష వస్త్రములు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో వరియోగుల లక్ష్మణస్వామి, వరియోగుల క్రాంతి కుమార్ స్వామి, జగన్నాథం కిరణ్ స్వామి వరయోగుల వేణుమాధవస్వామి తాడూరి రమేష్ స్వామి జగన్నాథం రామస్వామి వరయోగుల విద్యాసాగర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వాణి దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంభందిత జిల్లాఅధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో వాసుచంద్ర, డిఆర్డిఎ పీడీ శ్రీనివాస్‌లు దరఖాస్తులను తీసుకొని, వీటిపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణిలో 74 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సాంబ శివరావు, జగదీశ్వర్, మేన శ్రీను, మాధవి లత, ప్రేమకళా రెడ్డి, వసంత లక్ష్మీ, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, నర్సిరెడ్డి, ప్రభాకర్, అధికారులు పాల్గొన్నారు.

ఎల్గూర్ రంగంపేటలో బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-సంగెం



మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు అంతం రాజు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. రాబోయే 2023-24 విద్యా సంవత్సరానికిగాను ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్తూ విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ అధిక ప్రవేశాల కోసం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో పూర్తిగా ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. పిల్లలకు ఉచితంగా పుస్తకాలు,డ్రెస్,మధ్యాహ్నం భోజనం కూడా ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తామని ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్,ఎంపీటీసీ పద్మ శ్రీనివాస్‌గౌడ్, హెచ్ఎం సుజాత, ఎస్ఎంసీ చైర్మన పోతుల లత, బండెలా రమేష్ బాబు,మాజీ సర్పంచ్ జనగాం రమేష్, రావుల సదానందం, మాజీ ఉపసర్పంచ్ బోగీ రవి, గ్రామ సెక్రెటరీ కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-ఐనవోలు



ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి ఇంటింటికి వివరించాలని జెడ్పీవైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు. సోమవారం మండలంకొండపర్తిలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు గ్రామంలోని మండల సమన్వయ కమిటీ గ్రామ ఇన్చార్జులు, గ్రామ సమన్వయ కమిటీ,అనుబంధ సంఘాల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో100 ఓట్ల ఇంచార్జ్‌లతో మరి గ్రామ సమస్యల పైన మాట్లాడిన మండల సమన్వయ కమిటీ. గ్రామంలో పలు అభివద్ధి పనులతోపాటు పెండింగ్‌లో ఉన్న సమస్యల పైన ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి కొండపర్తిని మరింత అభివృద్ధి జరిగేలా చెపిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఐనవోలు వైస్ ఎంపీపీ తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,దర్గా సొసైటీ వైస్‌చైర్మన్ మాదాసు బాబు,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవిందర్ ,సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్,ఎస్సి సెల్,మహిళా విభాగం, యూత్, సోషల్ మీడియా, దుప్పెల్లి కొమురయ్య,జన్నపురెడ్డి దేవికారెడ్డి,మరుపట్ల నరేష్,గూబ అరుణ్ కుమార్, గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడులు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని కేజీబీవీలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సామాజికవేత్త భట్టు సాంబయ్య ప్యాడులు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్‌గౌడ్, రంగాపురం సర్పంచ్ చీకటి ప్రకాష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత 10/10 జీపీఏ వచ్చే విధంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు పులి రమేష్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, పాఠశాల సిబ్బంది శ్రీమాత, జమునరాణి, శశి, సుజాత, ఇతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ



నాగారం జెడ్పీహెచ్ఎస్‌లో కంటి వెలుగు శిబిరాన్ని అలంఖానిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్ కుమార్‌తో కలిసి గ్రామ సర్పంచ్ జల్లే సుదర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగ సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతు గ్రామస్థులు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా పేదప్రజలకు కంటి వెలుగు పథకం గొప్ప వరమని, కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి, కళ్లద్దాలు ఇస్తు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్ చేసి తగిన చికిత్స అందిస్తారని అన్నారు. వారి వెంట ఉప సర్పంచ్ అటికె సుభద్ర, కంటి వెలుగు వైద్యాధికారి జైపాల్ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ ముత్యాల రాజశేఖర్, వార్డు మెంబర్లు, కో ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కూరపాటి నగేష్, ఆఫ్తాల మీస్ట్ అనిల్, డాట ఎంట్రీ ఆపరేటర్ అఖిల, హెల్త్ అసిస్టెంట్ రాజు, శోభన్, ఏఎన్ఎమ్ వినోద, పద్మ అషా వర్కర్లు అరుణ, కల్యాణి, కవిత, అంగన్వాడీ టీచర్లు ముత్తమ్మ, గౌరమ్మ రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, మహిళలు, రైతులు, యువకులు తదితరులు ఉన్నారు.

సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట



మండలం మడికొండ నందు గల దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా అధికారిణి పి.జయశ్రీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌జెండర్ అధ్యక్షులు లైలా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు ప్రాథమిక వైద్య శిక్షణ నర్సింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు, ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా ఎదిరించాలో తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లైలాను జిల్లా అధికారి జయశ్రీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్లు పూర్ణిమ,హనీ ప్రాంగణసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దే : ఎమ్మెల్యే సతీష్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

భవిష్యత్తు అంతా బీఆర్ఎస్ పార్టీ దేనని, హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సత్య సాయి గార్డెన్లో బీఆర్ఎస్ ఆత్మీయ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేవాదుల నీటిని ఎల్కతుర్తి మండలానికి తెచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి 1లక్ష 6 వేలఎకరాలకు సాగునీరు అందించే ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. మండలంలో బలమైన పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే తెలిపారు.

ఒక్కఎల్కతుర్తి మండలంలోనే 6500 పెన్షన్లు, ఈ నాలుగేళ్లలో 11వేల మంది రైతులకు 100 కోట్ల రైతు బంధుతో 90శాతం సాగు భూమి అవుతుందని పేర్కొన్నారు. కేసిఆర్ మాకు బలం, కార్యకర్తలే మా బలగం పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి. బీఆర్ఎస్ పార్టీని విమర్శించే వారికి సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధితో సమాధానం చెప్పాలి. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుంది. ప్రజల్లో తిరిగే కనీస అర్హత బిజెపి, కాంగ్రెస్, నాయకులకు లేదు. అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ నగేష్, శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, సీనియర్ నాయకులు గొల్లే మహేందర్, ఎల్తూరిస్వామి, తంగెడ మహేందర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగల ముఠా అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూర్

జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మోటార్ సైకిళ్లను దొంగలిస్తున్నా నలుగురు దొంగల ముఠా సభ్యులను ఆత్మకూర్ పోలీసులు పట్టుకున్నారు. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ పి.కరుణాకర్ వివరాలు వెల్లడించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల క్రాస్‌రోడ్ వద్ద తెల్లవారుజామున ఆత్మకూర్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు మోటర్ సైకిళ్లపై అనుమానస్పదంగా పోలీసు వారిని చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించారు. వారు దొంగలించినటువంటి 17 మోటార్ సైకిళ్ల విలువ సుమారు రూ.8.25 లక్షలు గల



వాటిని స్వాధీనం చేసుకున్నారు. హనుమకొండ జిల్లా న్యూ రాయపుర గ్రామానికి చెందిన మంగునూరు నిఖిల్,గొల్లపల్లి హరీష్,ధర్మసాగర్ గ్రామానికి చెందిన కుక్కల శివతేజ,భూపాలపల్లి జిల్లా ఒడితల కొత్తపల్లి గ్రామానికి చెందిన పత్తి కార్తీక్ నలుగురు సభ్యులు ముఠాగా ఏర్పడి హనుమకొండ పిఎస్ పరిధిలో 6 మోటార్ సైకిల్, కేయూసీ పరిధిలో 1,దామెర 2, పరకాల 2,శాయంపేట 2,ఆత్మకూర్ పరిధిలో 3 మోటార్ సైకిళ్లను రోడ్లమీద, ఇంటిముందు పార్క్ చేసినటువంటి మోటార్ సైకిల్ ను దొంగలించుకుని వీటిని ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారం గ్రామానికి చెందిన కీసరినితిన్, వాజేడు మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన చంద్రగిరి నవీన్ అనే వ్యక్తులకు అమ్ముకున్నట్టు తెలిపారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసిపి జూపల్లి శివరామయ్య, ఆత్మకూర్ సిఐ బండారి కుమార్,ఎస్ఐలు ప్రసాద్, అనిల్ కుమార్, ఏఎస్ఐ వీరస్వామి, కానిస్టేబుల్స్ రమేష్, శ్రీనివాస్,కలీం, హోంగార్డులు శశికాంత్ దీపక్‌లను ఈస్ట్‌జోన్ డిసిపి కరుణాకర్ అభినందించారు.

కార్యకర్తలు ప్రజలకు, పార్టీకి వారధులుగా పనిచేయాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు



నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీకి, ప్రజలకు వారధులుగా పనిచేయాలని ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎమ్మెల్సీ ఎంఎస్‌ప్రభాకర్‌రావులు పిలుపునిచ్చారు. సోమవారం పర్వతగిరి మండలం క్లస్టర్-1 పరిధిలోని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్ ఎంఎస్ ప్రభాకర్ రావు సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని శ్రీనగర్‌లోని ఎంఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజల మధ్యలో చర్చకు తీసుకురావాలని అలాగే సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్థరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని, పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్,సొసైటీ చైర్మన్ లు మనోజ్ కుమార్,దేవేందర్,జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఏఎంసి డైరెక్టర్‌లు ఏకాంతం,రతన్ రావు,మాజీ ఏ ఎంసి డైరెక్టర్ జితేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్,మాజీ ఎంపీపీ రంగురజిత,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో అసంతృప్తి

మండలంలోని శ్రీనగర్‌లోని ఎంఎస్‌గార్డెన్‌లో బీఆర్ఎస్ క్లస్టర్ 1లోని 16 గ్రామాల ప్రజాప్రతినిధులు,ముఖ్య కార్యకర్తలు,పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వాళ్ళకు గుర్తింపు లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడిన వారికి గుర్తింపు లేకుండా పోతోందని జెండామోసిన వారిని ఎప్పటికీ విస్మరించవద్దని బహిరంగంగా కార్యకర్తలు తమలోని అంతర్గత బాధలను సభలో బయటపెట్టారు.అలాగే సర్పంచ్ లకు బిల్లులు సమయానికి రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తల సమస్యలు పరిష్కారించాలని రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీ తో విజయం సాధించాలంటే కార్యకర్తలను గుర్తించాలని సభాముఖంగా కోరారు. మొత్తం మీద ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా రసాభాసగా కొనసాగింది. సమావేశంలో పాల్గొన్న పార్టీ పెద్దలకు చేదు అనుభవం ఎదురైందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

భూ కబ్జాదారుల బెదిరింపుల నుండి రక్షించాలని వేడుకోలు



సర్వేనెం.227/ఎ లో ఉమ్మడి కుటుంబ ఆస్థిపై రిటైర్డ్ హెచ్ఎం కన్ను

తప్పుడు ధృవపత్రాలతో బెదిరిస్తున్నాడని బాధితుల ఆందోళన

నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్‌మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కబ్జా రాయుళ్ల రెచ్చిపోతున్నారు. గత కొన్ని నెలలుగా వరంగల్ జిల్లా నగరంలో భూముల ధరలకు రెక్కలొచ్చిన నేపథ్యంలో ఇక్కడ అక్కడ అనే తేడా లేకుండా వెనుకముందు రాజకీయ బలం లేని వారిని చూసి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి భూముల్లో పాగా వేయాలనే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. కబ్జారాయుల ఆగడాలు తట్టుకోలేక విసిగిపోతున్న భూ యజమానులను తక్కువ ధరకు అమ్మాలని ఒత్తిడి చేస్తున్నారు. తమ మాటవిననివారిపై భౌతికంగా దాడులకు తెగబడుతున్న సంఘటనలు నగరంలో వినిపిస్తున్నాయి. ఇదే కోవలోకి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ కరీమాబాద్ ఏరియాలో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం బాధితులు పత్రిక విలేకరుల ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు.ఉర్సు కరీమాబాద్ ప్రాంతంలో 227/ఏకు సంబంధించిన భూమి నాగపురి వెంకట్రాజ్యం కొడుకులపై 16 గుంటల భూమి ఉంది. ఇదితాతకు సంబంధించిన ఉమ్మడి ఆస్తి. వెంకట్రాజ్యం తమ్ముని కొడుకులు అయినా నాగపురి పెద్ద సమ్మయ్య నాగపురి రామస్వామి వారి వాటకు వచ్చిన భూమి గతంలోనే అమ్ముకున్నారు. వారి సంతకాలతో రిటైర్డ్ హెడ్మాస్టర్ మండ కోటి అనే వ్యక్తి తప్పుడు దవపత్రాలు సష్టించి సర్వేనెంబర్ 227/బి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకొని తమ ఆస్తిపై దౌర్జన్యానికి దిగి రక్షణ గోడలను ధ్వంసం చేశారని నాగపురి బలరాం ఆయన సోదరులు ఆరోపించారు. హెచ్ఎం భూకబ్జాలపై కోర్టు ద్వారా నోటీసులు పంపించగా మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్లో ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారని తెలిపారు. అయినప్పటికీ తమ జాగాను కబ్జా చేయాలని దురుద్దేశంతో తనకున్న పలుకుబడితో మానసికంగా వేధిస్తుండడంతో పాటు దాడికి కూడా ప్రయత్నించాడని ఆరోపించారు. తక్కువ ధరకు అమ్మాలని తమ కుటుంబ సభ్యులను బాధిస్తున్నాడని లేకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ భూతగాదాలకు సంబంధించి సిపి రంగనాథ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తరతరాలుగా తాతల తాలూకు ఆస్తిని దోచుకోవాలని చూస్తున్నారని తమకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చొరవచూపి న్యాయం చేయాలని కోరుతున్నారు.

రాంచంద్రాపురంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-సంగెం



ఆశాలపల్లి గ్రామంలో మరాఠా యోధుడు, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరత మాత వీరపుత్రుడు, ఛత్రపతి శివాజీమహారాజ్ విగ్రహాన్ని రాష్ట్ర రైతు రుణవిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్లవెంక టేశ్వర్ రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆరె కులస్తులకు గుర్తించి హైదరాబాదులో ఆరె కమ్యూనిటీ భవనానికి స్థలాన్ని మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ఆరె కులస్తులు ఒక్కతాటిపై ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఉపాధ్యక్షులు జెండా రాజేష్, చెట్టిపెల్లి శివాజీ,రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షు మోర్తల చందర్ రావు, వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు,జెడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి,ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,ఉద్యమ కమిటీ చైర్మన్ ఎస్ అంజన్ రావు,జిల్లా అధ్యక్షులు హింగ్లి శివాజీ,రాష్ట్ర నాయకులు పకిడే సాంబరావు,అవేలి దామోదర్, బెంబీ రి బాబు రావు, హింగె భుజంగ రావు,స్థానిక సర్పంచ్ బొంపల్లి జయశ్రీ దిలీప్ రావు,ఆశాలపల్లి సర్పంచ్ కిషోర్ యాదవ్,ఎంపిటిసి చిదిరాల రజిత-రాజు,విగ్రహదాత గడ్డి అగయ్య లక్ష్మీవీరభాయి,స్థల దాత ఎరమంటి సతీష్ లత,సంఘం మండల అధ్యక్షులు కిషన్ రావు, దౌలత్ బాజీ ధర్మ రావు,ఆరే సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

'ఛలో ఢిల్లీ' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ 7వ, 52 డివిజన్లో సోమవారం ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష యాత్ర వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తా ఏడవ డివిజన్లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ గ్రూప్ మీటింగు కరపత్ర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బరుపట్ల మహేష్, టి ఉప్పలయ్య, మాతంగి నవనీత, జిల్లా కోశాధికారి యాస బాబు, జిల్లా కమిటీ సభ్యులు అశోక్ కార్మికులు పాల్గొన్నారు.



పాక్షికంగా స్పందించిన ఆబ్కారి అధికారులు


'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతూ నిక్కర్ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తూ మందుబాబుల అవసరాలను సొమ్ము చేసుకుంటూ, బెల్ట్ షాపులను, స్టిక్కర్ దందాను నిర్వహిస్తున్న ఖానాపూర్ మండల వైన్ షాప్ నిర్వాహకులపై నవతెలంగాణ ప్రచురించిన స్టిక్కర్‌తో..... లిక్కర్ దందా!!! అనే కథనానికి ఎక్సైజ్ శాఖ జిల్లా సూపర్డెంట్ లక్ష్మణ్ స్పందించారు. ఆయనను నవతెలంగాణ చరవాణిలో వివరణ కోరగా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు విచారణ జరపాలని సమాచారం చేరవేశామని వారి విచారణ అనంతరం తగు చర్యలు తీసుకుంటామని, తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూస్తామని వివరించారు. ఇదిలా ఉండగా స్థానిక ఎక్సైజ్ శాఖ సిఐని పలుమార్లు చరవాణిలో సంప్రదించగా స్పందించకపోవడం శోచనీయం. వైన్స్ షాపుల నిర్వహణ, గుడుంబా నియంత్రణపై చర్యలు తీసుకోవాల్సిన అధికారి స్పందించకపోవడం గమనర్హం.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వడ్లకొండ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ అన్నారు. వడ్లకొండలో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ నిరుపేదలకు వరంకంటి వెలుగు, కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటిసమస్యలు, దృష్టిలోపం ఉన్నవారు వెంటనే కంటివెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని తద్వారా తమ కంటిచూపులు మెరుగుపరుచుకోవాలని తెలిపారు. కంటి పరీక్షలు చేసి అద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంతంగి ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శి సునీల్, వైద్యాధికారులు, కంటి వెలుగు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ పాఠశాలలో సోమవారం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం 9, 8వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో 10 జీపీఏ సాధించి చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి శివశంకర్ పాఠశాల కరస్పాండెంట్ మామిడి శరత్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో 300 మంది పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రావిటీ జూనియర్ కళాశాల యజమాన్యం నవోదయ పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, సాకేత్, భార్గవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఎస్ఆర్ఎస్పి 40 కెనాల్ కాలువలో మహిళ మతదేహం లభ్యమైనట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు. పోలీసులు, స్థానికుల తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. మండల కేంద్రంలోని సూర్యాపేట తండా గ్రామ సమీపంలోని సోమవారం ఎస్సారెస్పీ కెనాల్ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మహిళా మతదేహం కొట్టుకు వస్తుండడంతో ఉదయంపొలాల దగ్గరికి వెళ్లిన రైతులు గమనించి తాడు సహాయంతో బయటకు తీసే ప్రయత్నం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం తెలవడంతో, సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీశారు. సంగెం మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కొలువుల సాంబయ్య భర్త కొలువుల నీలమ్మ (45) మృతురాలిగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

నవతెలంగాణ-శాయంపేట

ప్రతిరోజు ఉదయం తీసుకుని ఆహారంలో చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత, మంజుల అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్‌బిఎస్‌కే డాక్టర్ క్రాంతి కుమారి రక్తహీనతతో ఉన్న విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. 50 మంది వి ద్యార్థులకు ఏఎన్ఎం ఊర్మిళ రక్తహీనత హిమోగ్లోబిన్ టెస్ట్ పరీక్షలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సీతామహాలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు రత్నమాల, శ్వేత, జ్యోత్స్న, రమ, పుష్ప, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌సీఈఆర్‌టి మానిటరింగ్ టీం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కేజీబీవి పాఠశాలను సోమవారం ఎస్‌సీఈఆర్‌టి మానిటరింగ్ టీమ్ ఆకస్మికంగా ఎఎంఓ సారయ్యతో పాటు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినుల చదువును పరీక్షించి ప్రీ ఫైనల్ పేపర్స్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏఎంఓ సారయ్య పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ ఉపాధ్యాయినిలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఎస్‌సీఈఆర్‌టి రాష్ట్ర కో-ఆర్డినేటర్ వి.శంకరయ్య,ఎస్ ఆర్ జి లు సి.హెచ్.శ్రీనివాస్,అనిల్ కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో, వివిధ ఎక్సయిజ్ నేరాలలో జప్తు చేయబడిన వాహనాల వేలంపాటను నేడు మంగళవారం నిర్వహించబడుతుందని ఆసక్తి గల వేలంపాటదారులు వాహన విలువలో సగం మొత్తాన్ని ధరావత్తు గా చెల్లించి, రశీదు పొంది వేలంపాటలో పాల్గొనవచ్చని వర్ధన్నపేట ఎక్సయిజ్ సిఐ పవన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-వేలేరు



మండల ప్రజా పరిషత్ కమ్మరిపేట పాఠశా లలో హెచ్ఎం వి.ఎల్లయ్య యాదవ్, ఉపాధ్యాయులు సోమన్న ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎంగా విద్యార్థి బి.సాయి చరణ్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ అమర్సింగ్, వివిద ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి రవీందర్ రెడ్డి, ఎన్ మహేశ్వర్, గంటె సదయ్య, ఉపాధ్యాయులు భానుప్రసాద్ రెడ్డి, వంశీధర్, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, రాజ్ కుమార్ లు విద్యార్థులు పాల్గొన్నారు.







పోచమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల శివారు ఎద్దు గూడెంలో కొత్తగా నిర్మించిన పోచమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా వేద పండితుల పూజలచే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి గ్రామ ప్రజలను ఎల్లప్పుడూ చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జనగామ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, అధిక సంఖ్యలో బంధువులు, ఎద్దుగూడెం ప్రజలు పూజలు నిర్వహించి తల్లి దీవెనలు అందుకున్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చివేత



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ ఐదో వార్డ్ నందు రోడ్లపై మొరం పోసి గుంతలు పూడ్చేందుకు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలు మేరకు మున్సిపాలిటీ నిధులు ఒక లక్షతో మొరం పోయడం జరిగిందని నాయకుడు ధరావత్ జై సింగ్ సోమవారం తెలిపారు. లక్ష రూపాయల నిధులతో ధరావత్ హచ్చా ఇంటి దగ్గర నుండి దరావత్ రాజేష్ నాయక్ ఇంటి వరకు, ధరావత్ దేవా ఇంటి దగ్గర నుండి ధరావత్ నాగు ఇంటి వరకు, ధరావత్ వెంకన్న ఇంటి దగ్గర నుండి ధరావత్ మోహన్ ఇంటి వరకు రోడ్డు మీద మొరం పోసి గుంతలు పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు.

లైసెన్స్ తీసుకోని దుకాణాలకు జరిమానా

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

వ్యాపారస్తులు తమ వ్యాపార వాణిజ్య సముదాయాలకు మున్సిపల్ కార్యాలయం నుండి లైసెన్సులు పొందాలని లేనిచో జరిమానాలు విధించబడతాయని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. సోమవారం పట్టనంలో వ్యాపార సంస్థలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తొర్రూరు పురపాలక సంఘం పరిధిలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలపై మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం అధికారులు, మున్సిపాలిటీ నుండి గతంలో ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకొనుటకుగాను నోటీసులు జారీ చేయగా తీసుకొని, నేటి వరకు వృత్తి వ్యాపార లైసెన్సులు పొందకుండా అనధికారికంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించుచున్న వ్యాపార సముదాయాలను గుర్తించి జరిమానా విధించడం జరిగిందని కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ పొందకుండా వ్యాపారాలు నిర్వహించుచున్న వారందరూ సత్వరమే ట్రేడ్ లైసెన్స్‌లు పొంది వ్యాపారాలు కొనసాగించాలని, లేనియెడల అట్టి వారిని గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఆరోగ్యకరంగా ఉండాలి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రతి విద్యార్థి ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందని వైద్యులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోగల గూడూరు(జె) ఉన్నత పాఠశాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాలకుర్తి ఉన్నతశ్రేణి వైద్యాధికారిని జ్యోతి ఆధ్వర్యంలో 44 మంది విద్యార్థిని, విద్యార్థులకు రక్త శాతం పరీక్షలను వైద్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి పిహెచ్ఎన్ లిల్లీ డేబోరా, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరిలు మాట్లాడుతూ పోషణ పక్షం ఎనిమియా కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు రక్త శాతం పై పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ రక్త శాతం పెంపొందించుకునేందుకు తీసుకోవలసిన ఆహారం పట్ల అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు,పప్పులు,పండ్లు, కూరగాయలు తీసుకోవాలని వాటి వల్ల రక్త శాతం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.మౌనిక, ల్యాబ్ టెక్నీషియన్ ఎంఎ ఖయ్యూం, ఏఎన్ఎం చంద్రకళతో పాటు అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో పల్లా సుందర్ రాంరెడ్డి నేతృత్వంలో హన్మకొండ క్యాంపు కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ దేశంలోనే అత్యధిక క్రియాశీల కార్యకర్తలు ఉన్న పార్టీగా గుర్తింపు ఉందన్నారు. కొత్తగా చేరినవారిని తగిన రీతిలో గుర్తించి గౌరవించాలని మంత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ తాము రాష్ట్రంలో సీఎం కేసీఆర్,అలాగే నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో నీర్మాల గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడమ భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ పిట్టల సత్తయ్య,పిట్టల నాగన్న, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు కాడబోయి రాజు,కొత్తూరి జనార్ధన్, కాడబోయిన రాజు, మడ్డి నర్సయ్య, పాక వీరస్వామి,పాక అంజయ్య, మహేష్,దండు యాదగిరి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్, పిఏసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ కాసర్ల దయాకర్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ అన్వర్, ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నరసింహులు, సీనియర్ నాయకులు ఎడమ నరసింహారెడ్డి, బండ రవీందర్ రెడ్డి, కాడబోయిన ఐలయ్య, ఇంటి సంజీవరెడ్డి, ఇంటి మల్లారెడ్డి కాడబోయిన యాదగిరి, మేడ మైసయ్య, మేడ రామ్ చందర్, పల్లెర్ల నవీన్, మేడ దయాకర్, మేడ మైసయ్య, వడ్లకొండ చిన్న ఉప్పలయ్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దార్శనికతతోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సీఎం కేసీఆర్ దార్శనికతతోనే గ్రామాల్లో త్వరితగతిన అభివృద్ధి సాధ్యమైందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మండల స్థాయిలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన మండలంలోని గ్రామ పంచాయతీలకు సోమవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అవార్డులను ప్రదానం చేశారు. జెడ్పి సీఈఓ రమాదేవి, ఎంపీడీవో సింగారపు కుమార్‌లతో కలిసి ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ఒక్కో గ్రామ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా టాప్-20 ఉత్తమ గ్రామాల్లో 19 గ్రామపంచాయతీలు తెలంగాణ నుంచే ఎంపిక కావడం, యావత్ తెలంగాణ సర్పంచ్‌ల విజయమన్నారు. జిల్లా స్థాయి పురస్కారాలకు వెలికట్ట, అమ్మాపురం హరిపిరాల గ్రామ పంచాయతీలు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యాంసుందర్ రెడ్డి, డీఎల్పీఓ షర్ఫుద్దీన్, ఎంపీఓ గౌస్, సర్పంచులు పోసాని పుష్పలీల, రావుల మమతారెడ్డి, గుంటుక యాదలక్ష్మి, పాండుల యాకయ్య, గూడెల్లి సోమనరసమ్మ, చెట్టుపల్లి ఉమారాణి, తమ్మడపల్లి సంపత్, కడెం యాకయ్య, పాడ్య రమేష్, నరెడ్ల శ్రీపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని గుర్తురు గ్రామంలో సోమవారం హెచ్చు అనిల్ తండ్రి హెచ్చు రామచంద్రు మరణించడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దశదిన కర్మకు 50కేజీల బియ్యం సహాయం చేసిన గుర్తూర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల చింటు, పంజాల మురళి గౌడ్, ముత్యం అన్వేష్ గౌడ్, ఈదునూరి మధు, ఉమ్మగాని రాజు, పిట్టల రాజు, జెల్ల ప్రశాంత్, ఏర్పుల రాజు, గట్టు సాయి గౌడ్, గుడివాడ యశ్వంత్, ముత్యం సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ముక్కెర



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని సాల్వపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుడైన రాజు వివాహానికి హాజరై సామాజిక సేవాకర్త బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట బిజెపి మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ కుటుంబానికి అరుదైన గౌరవం దక్కింది

కేసముద్రం మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి సత్యవతి, ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో మేలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో తిరిగి మేమే అధికారంలోకి వస్తామని, అంతేకాకుండా ఆర్మీ జవాన్ కుటుంబానికి అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా రైతులకు అన్ని విధాల మేలు చేస్తున్నది సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వమే అని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కేసముద్రం మార్కెట్లో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్, బండా ప్రకాష్ ప్రసంగించారు. మహబూబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి సత్యవతి రాథోడ్ బండ ప్రకాష్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వంగా అధికారం చేపట్టి తొలి రోజు నుంచి ఇప్పటివరకు అనునిత్యం పాటుపడుతుందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రైతే కావడం వారి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి కావడం రైతులకు అన్ని విధాలుగా మేలు చేయాలని సంకల్పించాలన్నారు. అన్నదాతలకు బాసటగా ఉంటూ రైతుబంధు పథకం ద్వారా ఏడాదికి ఎకరానికి పది వేల రూపాయలు అందిస్తున్నారన్నారు. పంట నష్ట పోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు అందిస్తూ స్వయంగా పంట పొలాలు పరిశీలించి అక్కడే జీవో విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందన్నారు. రైతుకు మేలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలో తీసుకురావడానికి రైతులు ముందుండాన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ పదవుల్లో కూడా రిజర్వేషన్ అమలు చేస్తున్న ఘనత కేసిఆర్‌దని అన్నారు. అన్ని వర్గాల మేలు చేస్తున్న కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తిరిగే అధికారంలోకి వస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్, మహబూబాబాద్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు, ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న, సట్ల శ్రీనివాస్, కొమ్ము స్వాతి రాహుల్, ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లు సంకు శ్రీనివాస్ రెడ్డి, కూన భద్రాద్రి ,ఓలం మురళి, జాటోత్ హరీష్ నాయక్, గౌండ్ల యాదగిరి ,టిఆర్ఎస్ మండల శాఖఅధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,లింగాల పిచ్చయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవిన్స్ దరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణిలో ప్రజలు యొక్క ధరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కారించాలని పెండింగ్ లేకుండా చూసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్పరెన్స్ హాలులో నిర్వహించిన గ్రీవిన్స్ లో ట్రైనీ కలెక్టర్ పింకేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం.డేవిడ్ తో కలిసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన నూరి సరిత తమ గ్రామ పరిధి లోని సర్వే నెం.273/ఏ2లో గల మాకు ఉన్న 4 ఎకరాల భూమిలో 1.20 ఎకరాలు గ్రీన్ ఫీల్డ్ హైవేలో కోల్పోతుందని కానీ దానికి సంబంధించిన ఆదేశాలలో మా పేరు లేనందున తమకు నష్టం జరుగుతుందని మా భూమిని సర్వే చేసి నష్టపోయిన మా భూమికి పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.గూడూరు మండలం అయోధ్యాపురం గ్రామానికి చెందిన తాళ్ల ఉపేందర్ జిల్లాలో కొత్తగా ఏర్పడిన మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకం చేపట్టే థియేటర్ అసిస్టెంట్ పోస్టు కోసం నోటిఫికేషన్‌లో తెలిపిన వివరాల ప్రకారం ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్‌తో పాటు ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ సర్టిఫికేట్ కోర్సు కలిగిన వారికే అవకాశం ఇవ్వాలని కోరారు. తొర్రూరు మండలం పటేల్ గూడెం గ్రామం గుడిబండతండాకు చెందిన తాడిశెట్టి శోభ వెలికట్టే గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.531,532,537,538 మొత్తం రెండుఎకరాల 10 గుంటల భూమి తనకు వారసత్వంగా సంక్రమించగా గత 50 సంవత్సరాలనుండి సాగుచేసుకుంటున్నామని, సదరు నా యొక్క భూమికి పట్టాదారు పాసుపుస్తకము ఇప్పించగలరని కోరారు. గార్ల మండలం పుల్లూరు గ్రామానికి చెందిన ఎస్‌కే. అమీనుద్దీన్ ఫ్యామిలీ మెంబర్ సరిఫికేట్ దరఖాస్తు చేసుకుని చాలా రోజులు అవుతుందని అప్రూవల్ చేయడానికి చాలా సమయం తీసుకుంటున్నారని సమస్య పరిష్కరించి త్వరగా తనకు సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరారు. డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన నూకల ఉపేందర్ తనకున్న 13 ఎకరాల భూమికి యాసంగికి సంబంధించిన ప్రభుత్వం అందజేసే రైతు బంధు రాలేదని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రాపర్టీ ట్యాక్స్ ఏరియర్స్ ఉన్నాయని వెంటనే వాటిని అధికారులు కలెక్ట్ చేయాలన్నారు. అలాగే వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య రాకుండా యాక్షన్ ప్లాన్‌తో ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని, జిల్లాలోని హాస్టళ్లలో నీటి సమస్య లేకుండా అధికారులు సంబంధిత వార్డెన్లతో మాట్లాడి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.ఈ సందర్భంగా నేషనల్ పంచాయతీ అవార్డులలో మన జిల్లాలోని 27 గ్రామపంచాయతీలకు అవార్డులు రావడానికి కృషి చేసిన ప్రత్యేక అధికారులకు అభినందనలు తెలియజేశారు.

అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మాట్లాడుతూ డిపార్ట్మెంట్ల వారీగా అధికారులు తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని, పూర్తి కానివి కారణాన్ని దరఖాస్తు దారునికి తెలుపాలని అన్నారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (132)దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంతా ఒక్కటై కలిసిపోవాలి : ఎమ్మెల్యే రెడ్యానాయక్



నవతెలంగాణ-మరిపెడ

ఎన్నికల సమయం ఆసన్నమైంది.. గెలిపించిన నియోజకవర్గ ప్రజల కోసం ఎంతో శ్రమించాం.. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాం.. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశానికి ఆదర్శం చేశాం.. చేసిన పనిని, జరిగిన అభివృద్ధిని ప్రజలకు, ప్రతి ఇంటికి అర్థమైయ్యేలా వివరించి మరో మారు ఆశీర్వదించేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలు నాయకులపైనే ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ దిశానిర్దేశం చేశారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో జరిగిన డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనాల సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ నాయకులకు, యువనేతలకు, కార్యకర్తలకు పార్టీ గెలుపుకోసం చేయాల్సిన పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాల ఇన్చార్జి పురాణం సతీష్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మానుకోట ఎంపీ మాలోత్ కవిత హాజరైయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతా కలిసి ఆత్మీయ కుటుంబంగా పని చేసి ఎన్నికల్లో పార్టీని గెలిపించటమే ప్రధాన కర్తవ్యంగా పని చేయాలన్నారు.ముఖ్యకార్యకర్తలు, పాత కొత్త అందరిని కలుపుకుంటూ రెడ్యానాయక్ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం మండలాల వారీగా ఏప్రిల్ 2వతేదిన మరిపెడ మండలం, 5వతేదిన కొరివి, 7న సీరోల్, 10వ తేదీన డోర్నకల్, 13వ తేదిన దంతాలపల్లి మండలం, 15న నర్సింహులపేట, 17 చిన్నగూడూర్ మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతాయని, ఈ సన్నాహక సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరూ గ్రామీణ స్థాయిలోని కార్యకర్తలను కలుపుకుంటు ఆయా తేదీల్లో సమ్మేళనాని హాజరైయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఎంపీ కవిత మాట్లాడుతూ నియోజవకర్గంలోని ప్రజలనే తన కుటుంబసభ్యులుగా అనుకుని గత 42ఏళ్లుగా రెడ్యానాయక్ సేవ చేస్తున్నారని, డోర్నకల్ నియోజకవర్గానికి అన్ని తానే అయి చూసుకుంటున్న నేతను మరో మారు గెలిపించుకుని మరింత అభివృద్ధి పొందేలా చూసుకోవాలన్నారు. అందుకు ప్రజలకు బీఆర్ఎస్ చేసిన పనులను కులంకశంగా వివరించాన్నారు. విమర్శలను చేసిన పనులు, అభివృద్ధిని చూపిస్తూ తిప్పి కొట్టాలన్నారు. అనంతరం యువనేత రవి చంద్ర మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నచ్చిన మెచ్చిన నాయకుడు కేసీఆర్ అని, రాష్ట్రం రాక ముందు సాగు నీటికి, తాగు నీటికి, ఉపాదికి, కరెంటుకు, పంట కొనుగోళ్లకు, నిదులకు ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. కానీ నేడు సీఎం కేసీఆర్ విజన్తో కాళేశ్వరం జలాలతో ఎటుచూసినా పచ్చని మాగానులు కనిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో డోర్నకల్ నుంచి బీఆర్ఎస్‌ను ప్రజలు గెలిపించాలని, యువత ప్రధాన పాత్ర పోషిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా జడ్పీ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్?వెంకన్న, ముత్యం వెంకన్న, డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, మరిపెడ మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవినాయక్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు, మరిపెడ మండల పార్టీ ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు కాలు నాయక్, బీఆర్ ఎస్ నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర రెడ్డి, బాలాజీ, మైనార్టీ అధ్యక్షుడు లతీఫ్, ప్రధానకార్యదర్శి యాకుబ్ పాషా, ఆరు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, డోర్నకల్ మునిసిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమైన జీవనం నాది..

మండల కేంద్రంలోని ఆడిటోరియంలో నియోజకవర్గంలోని 7మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన 356 కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అందించారు. అనంతరం మాట్లాడారు. 42ఏళ్లుగా డోర్నకల్ ప్రజలకు సేవాలందిస్తున్న తనకు మాత్రమే నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు ఉందని, బీఆర్ఎస్ పనిచేసి ప్రజల్లోకి వెళ్తున్న పార్టీ అని ప్రజలకు అన్నీ విధాలా ఆదుకుంటున్న కేసీఆర్‌ను ప్రజలు గుర్తుంచుకొని ఓట్లతో దీవించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, గీత కార్మిక పింఛన్లు, చేత కార్మిక పింఛన్లు, బీడీ కార్మిక పింఛన్లు, వితంతు పింఛన్లు, దివ్యంగుల పింఛన్లు, గర్భిణులకు కేసీఆర్ కిట్లు, ఆడపిల్ల పుడితే రూ.13వేలు ఆర్ధిక చేయూత, న్యూట్రిషన్ కిట్లు, పోషకాహారం, ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తున్నామని అన్నారు. ఇక ఆపద సమయాల్లో ఆపన్న హస్తం గా సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి అందిస్తున్నామని, నియోజకవర్గంలో లబ్దిపొందిన పొందిన అందరూ ఓటు వేసిన బంపర్ మెజార్టీతో గెలుస్తానన్నారు. ప్రజలకు పని చేసే ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యతఉందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మున్సిపల్ చైర్మన్ గుగులోత్ సింధూర రవి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజవత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, 7 మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు జరపాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్ రావు - సీపీఐ (ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్



నవతెలంగాణ-తొర్రూరు

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేసేవరకు ప్రజా పోరు యాత్ర ఆగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక బస్ స్టాండు సెంటర్‌లో ప్రజా పోరు యాత్ర జాత చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, పోడు రైతులకు పట్టాలు, నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. హామీలు అమలు జరిగే వరకు ప్రజా పోరు ఆగదన్నారు. ఈరోజు అన్ని పార్టీలు పాదయాత్రలు, యాత్రలు చేస్తున్నాయని అవి కేవలం వారి ప్రయోజనాల కోసమే చేస్తున్నారే తప్ప ప్రజల ప్రయోజనాలకు ఏమాత్రం కాదని అన్నారు.సిపిఐ ప్రజల సమస్యల కోసం, ప్రాంతాల అభివృద్ధికోసం మాత్రమే నిస్వార్థంగా ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం సీపీఐ (ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య మత చిచ్చు రేపుతోందని ఆయన అన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా జాప్యం చేస్తూ మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందన్నారు. హత్యలకు పాల్పడుతూ ప్రజలలో భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. విభజన హామీలు నెరవేరేవరకు పోరాటాలు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యులు తమెర విశ్వేశ్వరరావు, జిల్లా కార్యదర్శి విజయసారథి, జిల్లా నాయకులు హెూమ బిక్షపతి, మండల కార్యదర్శి శ్రీమన్నారాయణ, సిపిఐ ఎం మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్, వివిధ జిల్లాల నాయకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నిధులు లేక గ్రామాలను అభివృద్ధి చేసుకోలేక పోతున్నాం : జనరల్ బాడీలో సర్పంచ్ ఆవేదన



నవతెలంగాణ-లింగాలఘణపురం

జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించక లేక పోవడంవల్లే గ్రామాలను అభివృద్ధి చేసుకోలేకపోతున్నామని, కొన్ని గ్రామాలకు అధిక నిధులు కేటాయిస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో లింగాల ఘణపురం సర్పంచ్ విజయం మనోహర్ ఎంపీపీ జయశ్రీని ప్రశ్నించిన సంఘటన సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చోటు చేసుకుంది. ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం ప్రారంభం ఎంపీపీ మండల స్థాయి జాతీయ పురస్కాల గురించి వివరిస్తుండగా లింగాలఘణపురం సర్పంచ్ మనోహర్ లేచి మీరు అన్ని గ్రామాలకు సమానంగా నిధులు పంచడం లేదని మీ సొంత గ్రామమైన నెల్లుట్లకు. మీకు దగ్గర ప్రజాప్రతినిధులైన బండ్ల గూడెం, నేలపోగుల గ్రామాలకు అధిక నిధులు కేటాయించడం వలన రెండు రెండు అవార్డులు గెలుచుకున్నారన్నారు. ఇది పద్ధతి కాదని జనాభా ప్రాతిపదికన నిధులను పంపిణీ చేస్తే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. దీంతో ఎంపీపీ జోక్యం చేసుకొని ప్రతి గ్రామానికి నిధులు అందజేశానని ఎంపీపీ జడ్పిటిసిల నిధుల నుండి అన్ని గ్రామాలకు సిసి రోడ్డు మంజూరు చేశామని తెలిపారు. నిధుల పంపిణీలో ఎలాంటి వ్యత్యాసాలు ఉండయన్నారు. ఉత్తమ గ్రామ పురస్కారాలను ఏ ప్రాతిపదిక ఎంపిక చేశారని రామచంద్ర గూడెం సర్పంచ్ నాయిని వాణి ప్రశ్నించారు. దీంతో ఇంచార్జి ఎంపీడీవో మల్లికార్జున జోక్యం చేసుకొని సెంట్రల్ నుండి వచ్చిన బృందం పరిశీలించిందని 9అంశాలను గుర్తించి ఆన్లైన్ ప్రాతిపదికన ఎంపిక చేశారు అన్నారు. విద్యాశాఖ పై చర్చ జరుగుతుండగా చీటూరుఎంపిటిసి యాదలక్ష్మిజోక్యం చేసుకొని గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలవస్తా ఉందని విద్యార్థులు వరండా పై కూర్చుని చదువుకుంటున్నారని సభా దృష్టికి తీసుకు రాగా ఎంపీపీ జోక్యం చేసుకొని పాఠశాల సంబంధించిన ఫైల్ అప్రోల్ చేశామని మరోసారి అధికారులకు గుర్తు చేస్తామన్నారు. పంచాయతీరాజ్ శాఖ పై చర్చ జరుగుతుండగా గ్రామాలలో అభివృద్ధి పనుల నిమిత్తం 4 కోట్ల 50 లక్షల నిధులు మంజూరైనప్పటికీ కేవలం 68 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చయ్యాయని మిగతా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని డబ్బులు వస్తాయో..? రావో..? అన్న సంకోచంతో పనులు చేయడం లేదని సభ దృష్టికి రాగా ఈసందర్భంగా ఏఈ మాట్లాడుతూ డబ్బులు ఆలస్యంగానే వస్తాయని తెలిపారు. రెవిన్యూ శాఖ పై చర్చ జరగగా డీటీ ప్రణయ్ కిషోర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని ఉన్న రేషన్ కార్డులలో పిల్లల పేర్లను కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం అనుమతి రాగానే అందజేస్తామన్నారు. సమావేశానికి హాజరుకాని శాఖలువిద్యుత్ శాఖ, ఫారెస్ట్ డిపార్మెంట్, పిఎసిఎస్ డిపార్మెంట్, శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు.

పల్లెల అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట ఎంపీపీ

సీఎం తెలంగాణ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రతి గ్రామానికి నిధులు కేటాయించి అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని మంత్రి, ఎమ్మెల్సీ, ఎంపీపీ, జెడ్పిటిసి నిధులతో 21 గ్రామ పంచాయతీలలో సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. రామచంద్రగూడానికి కోటి 80 లక్షల నిధులతో బీటీ రోడ్డు కూడా వెయ్యన్నట్లు తెలిపారు. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలో కూడా గ్రామపంచాయతీ భవనాలు మంజూరు అయ్యాయని అన్నారు. మరి కొన్ని అభివృద్ధి పనులకు కూడా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో మల్లికార్జున్, డీటి ప్రణయ్ కిషోర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు గండి మంగమ్మ యాదగిరి, గోలి రాజిరెడ్డి, తీగల సిద్దు గౌడ్, లక్ష్మి బిక్షపతి, గుగ్గిల నరసయ్య, కృష్ణవేణి, సర్పంచులు కడారి కృష్ణ, యాదమ్మ నాయిని వాణి, భాస్కర్, దేవేంద్ర, శ్వేత, లక్ష్మి, పలుశాఖల ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారాన్ని అందిస్తాను



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆలయాల అభివృద్ధికి సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో శ్రీ రుద్రేశ్వర స్వామి శివాలయ ప్రతిష్ఠమహెూత్సవంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య , జడ్పీచైర్మన్ పాగాల సంపత్ రెడ్డిలు హాజరయ్యారు. మల్కాపూర్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ సేవాసమితి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ రుద్రేశ్వర స్వామి శివాలయ ధ్వజస్తంభ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెళ్ళి క్రిష్ణారెడ్డి, ఎడవెల్లి మాధవ రెడ్డి, నియోజక వర్గ కోఆర్డినేటర్ మనోజ్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, కొంగరి రవి, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, నాయకులు శ్యాం రెడ్డి, భూక్య నరసింహ,లోడెం రవీందర్, కమిటీ సభ్యులు కుసుమ రమేష్, మంతెన రవి పాల్గొన్నారు.

ఉద్యమ కారుడికి ఎమ్మెల్యే నివాళి



చిల్పూర్ మండలం పల్లగుట్ట వాసి, 1960-64 ఏడాదిలో ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షులు, తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కటికనేని జగపతిరావు మృతి చెందగా ఎమ్మెల్యే రాజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, పల్లగుట్ట గ్రామాశాఖ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి , చిల్పూర్ గుట్ట డైరెక్టర్ సంపత్ రాజ్, పల్లగుట్ట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యున్నతికి...



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భారత రాష్ట్ర సమితి అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణపై నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నియోజక వర్గ కో-ఆర్డినేటర్ నాగ రబోయిన శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ పటిష్టతకు తోడ్పాటు అందించాలన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు అమలు తీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ఎజెండా : వైస్ ఎంపీపీ



సమస్యల పరిష్కారమే ఎజెండాని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తాటికొండ గ్రామంలో సర్పంచ్ చల్లా ఉమాదేవి సుధీర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ మేరకు ప్రజలనుండి అనేక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. రానున్నది వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేకంగా పంచాయితీ అధికారులు చొరవ తీసుకుని సమస్యలేకుండా చూడాలని ఆదేశించారు. కోతులు, కుక్కల సమస్య నివారణకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.ప్రతీ ఒక్కరూ ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టి, నీటి సమస్యను పరిష్కారానికి సహకరించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు ఉమ్మగొని రమా రాజు, అంగన్ వాడీ టీచర్లు ధనలక్ష్మి పద్మ, అరుణ, రంగమ్మ, ప్రణవతి, ఏఎన్ఎం సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మా క్వార్టర్స్ ......మాకే కావాలి

జీఎంకు ఏరియా సింగరేణి అధికారుల వినతి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో వివిధ గనులు, డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న సింగరేణి అధికారులు తాము నివసిస్తున్న క్వార్టర్లు తమకే కావాలని సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. భూపాలపల్లి పారిశ్రామికంగా దినదినాభివృద్ధి జరిగి నేడు జిల్లా కేంద్రంగా ఏర్పడిన నేపథ్యంలో రాజకీయ జోక్యంతో తాము నివసిస్తున్న క్వార్టర్లకే ఎసరు పెడుతున్నారని వినతి పత్రంలో ఆరోపించారు. ప్రభుత్వ అధికారుల కోసం తమకు కేటాయించబడ్డ క్వార్టర్లను ఖాళీ చేయమనడం ఏంటని ప్రశ్నించారు. తాము క్వార్టర్లు ఖాళీ చేయకుండా, కొత్తగా ప్రమోషన్ పొందిన మైనింగ్ గ్రాడ్యుమెంట్ ట్రైనీలకు కూడా క్వార్టర్స్ ఎలాట్ చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్వి రావు, ఉపాధ్యక్షులు ఎండి. జాకీర్ హుస్సేన్, సెక్రటరీ శ్రీధర్, ట్రెజరర్ శైలేందర్, జాయింట్ సెక్రెటరీ హరిప్రసాద్, సెంట్రల్ సీఈసీ మెంబర్ నజీర్, జాయింట్ ట్రెజరర్ సాయి కష్ణ, ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, ఏజీఎం ఎన్. రామలింగం, డీజీఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ సోమవారం తెలిపారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని విచారించగా గ్రామానికి చెందిన బొమ్మ శంకర్‌కు చెందిన ట్రాక్టర్ ఇసుకలోడుతో డ్రైవర్ మట్టేవాడ సురేష్ తరలిస్తుండగా పోలీస్ సిబ్బంది ఆపి వివరాలు అడిగారు. గ్రామానికి చెందిన బొమ్మ శంకర్‌కు చెందిన ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని తెలియడంతో ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.



ఆధార్ కార్డు అప్డేట్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండల పరిధి బోర్ల గూడెం రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ సెంటర్ ను తహసీల్దార్ మాధవి సోమవారం ప్రారంభించారు. ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శి శిరీష, ఆర్ఐ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం గుండ్రాత్‌పల్లి గ్రామంలో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత, మండల పశు వైద్య అధికారి రాకేష్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గొర్రెలకు, బర్లకు ,మేకలకు, కోళ్లకు, అన్ని సీజనల్ వ్యాధులు మందులు, ఇంజక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మమత మాట్లాడుతూ ఉచిత శిబిరాలలో రైతు సోదరులు పశువులన్నింటిని వైద్యులచే పరీక్షింపజేసి చికిత్సలు చేయించి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామరకుంట ఎంపీటీసీ బాసాని రవి, మార్కెట్ కమిటీ సిబ్బంది శేఖర్, మల్లికార్జున్, పశు వైద్యాధికారి అభిషేక్, ఉప సర్పంచ్ రాజబాబు గౌడ్, శ్రీను గౌడ్ తదిత రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సన్మానాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో సర్పంచ్ మనం లస్మయ్య, ఉపసర్పంచ్ మచ్చ వేంకటేష్, వార్డు సభ్యులు అల్లం మల్లయ్య, నిట్టూరి శంకర్, మంద బానేష్, కారొబార్ సాగర్, ఎలక్ట్రిక్ సిబ్బందిని సోమవారం సన్మానించారు. అనంతరం వాటర్ సిబ్బందిని కార్మికులను సర్పంచ్, ఉప సర్పంచ్ ఘనంగా సన్మానించారు. చది పవన్, అలం బానేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీరాముల శంకర్, పారిశుద్ధ్య కార్మికులు నిట్టూరి. సమ్మయ్య, నిట్టూరి అంకయ్య, శంకరమ్మ, మాజీ ఉపసర్పంచ్ మానెం.మహేష్, మచ్చ, కిష్టయ్య, రాములు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతకు తిలోదకాలు !

నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీలో అభివృద్ధి పనుల మాటున ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. కాంట్రాక్టర్లకు జేబులు నింపే కల్పవృక్షంగా ఏజెన్సీ ప్రాంతం విరాజిలుతోంది. వాజేడు మండలంలో వివిధ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు నిర్మాణంలో అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా పనులు చేపడుతున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. సీసీ రోడ్డుకు డస్ట్ పోయకుండా రోడ్డు వేస్తున్న పరిస్థితి నెలకొంది. రోడ్డుకు ఇరువైపులా కంచే తొలగించకుండా కాంట్రాక్టర్ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డు మధ్యలో కరెంట్ స్తంబాలు ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయం మార్గం ఆలోచించకుండా రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభం వుంచి సీసీ రోడ్డు



వేయడం గమనార్హం. సంబంధిత అధికారుల అండదండలతోనే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకుని నాణ్యత తో పనులు చేపట్టేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి

మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులలో కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యం వ్యవహరిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నాసిరకం పనులు చేపడుతూ ప్రభుత్వ ధనాన్ని దండు కుంటున్నారు. ఆదివాసీ గ్రామాల్లో అడిగేవారు లేక నాసిరకం పనులు చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి.



-శ్యామల శారద, ఎంపీపీ

పరీక్షా కేంద్రాలను డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని సోమవారం జిల్లా విద్యాధికారి రామ్ కుమార్, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు జుమ్మా నాయక్ తో కలిసి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లోని సౌకర్యాలు సంబంధిత పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని వారు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించిన తొలిమెట్టు మాసాంతపు పరీక్షను పరిశీలించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా



యులు అశోక, సతీష్, ఆరు తిరుపతిరెడ్డి, బి తిరుపతి రెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : పోరిక గోవింద నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవ కార్యక్రమానికి గోవింద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోవింద నాయక్ మాట్లాడుతూ మండలంలో చల్వాయి గ్రామం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న గ్రామం అన్నారు. ప్రజలందరూ ఎంతో ఐక్యంగా ఉంది ప్రతి విషయంలోనూ సంఘటితంగా ఉంటారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కోరిక సమ్మయ్య నూతన గృహప్రవేశానికి హాజరై సమ్మయ్య దంపతులను కుటుంబ సభ్యులను దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నాం పూర్ణ చందర్, గోవిందరావు పేట



గ్రామ పార్టీ అధ్యక్షులు అకినపెల్లి రమేష్, పత్యం రాజయ్య, జంగిలి మల్లయ్య,మెరుగు రమేష్, రెండ్ల శ్రీనివాస్,రంజిత్,కొండ రమేష్, చగార్ల ఐలయ్య,సతు భద్రయ్య,పోసాని రమేష్,మండల ప్రధాన కార్యదర్శి నరసింహ నాయక్ సెల్ నాయకులు అజ్మీరా బిక్కు నాయక్,బల్గురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ గౌరమ్మ పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ఇటీవల గత పది రోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం మండల కేంద్రంలో 163 జాతీయ రహదారిపై కోతులను తప్పించబోయి ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి గాయాలపాలై ఆరెపల్లి ఎన్ఎస్ఆర్ హాస్పటల్‌లో వైద్యం పొందుతున్న రమణయ్యను కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, బీఆర్ఎస్ యూత్ నాయకులు లంజపెల్లి వెంకటేష్, అనిల్ లతో కలిసి సోమవారం పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. బీఆర్ఎస్ శ్రేణులు అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మతసామరస్యానికి ప్రతీక రంజాన్

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు

పవిత్ర రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. సోమవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విద్యార్థులతో కలిసి ఇఫ్తార్ విందులో తస్లీమా పాల్గొన్నారు, అనంతరం తస్లీమా మాట్లాడుతూ దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తారని, ఇస్లాం శాంతి,ప్రేమ,దయాగుణాలను ప్రభోధిస్తుందని తస్లీమా అన్నారు,విద్యార్థులందరూ ఐక్యమత్యంతో ఉంటూ మతసామర స్యానికి చాటాలని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వందన,ఎంపిటిసి పోశాల అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పరీక్ష ప్యాడ్స్ అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో కాళేశ్వరం, అంబట్ పల్లి, సూరారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలల్లో 10వ తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ఆదేశానుసారం సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి ,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు గోగుల రాజేష్, దుర్గం మల్లయ్య నవీన్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్స్ పంపినీ చేశ్యారు. వచ్చే నెల ఏప్రిల్ 3న జరగబోయే పబ్లిక్ పరీక్షలకు అవసరమయ్యే విద్యాసామగ్రి అందజేశారు.



42మంది విద్యార్థులకు ...

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాలేశ్వరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో మాజీ సర్పంచ్ మెంగాని మాధవి అశోక్ దంపతులు సోమవారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్ హెచ్ఎం మనీమాల , ఉపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మెంగాని మాధవి,అశోక్ దంపతులకు విద్యా ర్థులు, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలి పారు. విద్యార్థులు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని వారు ఆకాంక్షించారు.



త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబం

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు

ఉపసంహరించుకోవాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబం అని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టిందని అన్నారు. నేడు పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశ సహజ వనరులను అదానీకి కట్టబెడుతుందని, ఆదానీ ముసుగులో బీజేపీ దేశాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తుందని రాహుల్ అప్పుడే చెప్పారన్నారు. హిండెన్ బర్గ్ నివేదికతో మోదీ, ఆదానీ బండారం బయటపడిందని భయం పట్టుకుందని అన్నారు. మోదీ, అమిత్ షా డొల్ల కంపెనీలతో ఆదానీ కంపెనీలు పెట్టుబడులు పెట్టారని, దీనిపై ఈడీ విచారణ చేయాలని ఫిర్యాదు చేసేందుకు వెళితే రాహుల్ ను అడ్డుకున్నారని గుర్తు చేశారు. పార్లమెంటులో అక్రమాలపై చర్చించాలని పట్టుబడితే రాహుల్ పై రాజకీయ కక్షతో అనర్హత వేటు వేశారని అన్నారు. మతాలు, ప్రాంతాలు, కులాలు, భాషల మధ్య బీజేపీ చిచ్చుపెడుతుందని ఆరోపించారు. గాంధీ, నెహ్రు, పటేల్ దేశ నిర్మాణానికి పునాదులు వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి, టిపిసిసి కార్యదర్శి పైడా కుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, జిల్లా యూత్ నాయకులు నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్, ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల బహిరంగ వేలం పూర్తి


నవతెలంగాణ - ములుగు

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాత, వినియోగం లేని నమోదు చేయానీ వాహనాల బహిరంగా వేలం పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ గాష్ ఆలం తెలిపారు. సోమవారం డిటిసి జాకారంలో ఈ బహిరంగ వేలం యొక్క కమిటీ అధికారిగా అదనపు ఎస్పీ బి.సదానందం వ్యవహరించగా ఆర్ఐ ఎంటీవో మేడి కిరణ్ వ్యవహరించారు.డిసి ఆర్బిటి ఎస్పి సుభాష్ బాబు, ఆర్ఐ అడ్మిన్ సిహెచ్ వెంకట నారాయణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ రవీందర్ సభ్యులుగా పాల్గొన్నారు. బహిరంగ వేలం 3,26,000 రూపాయలకు 64 ద్విచక్ర వాహనాలు 2 ఆటోలు అమ్ముడుపోయాయి. వీటిని రెండు లాట్ గా విభజించి, మొదటి లాట్ 1,50,000 వేలం కాగా రెండవ లాట్ 1,76,000 రూపాయలకు వేలం అయింది మొత్తంగా 3,26,000 వేల రూపాయలు స్క్రాప్ నిమిత్తం బహిరంగ వేలం ద్వారా లభించాయని తెలిపారు.

బడికిరాని పంతుల్ని విధులనుంచి తొలగించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- ములుగు

ములుగు వెలుగు అటెండెన్స్ యాప్ ను సైతం పక్కదారి పట్టిస్తూ పాఠశాలకు డుమ్మా కొడుతున్న దేవనగర్ ప్రధాన ఉపాధ్యాయుడు విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయంలో బద్దం సుదర్శన్ రెడ్డి కి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాగటి రవితేజ మాట్లాడుతూ మంగపేట మండలం దేవనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంకిడి బుచ్చయ్య 2022 జూన్ 15 నుండి 2022 సెప్టెంబర్ 30 వరకు 84 రోజులు పాఠశాల పనిధినాలకు గాను 44 రోజులు స్కూల్‌కు ఆలస్యంగా హాజరయ్యాడని, స్కూల్ కి వచ్చి వెంటనే ఇతర పనులు ఉన్నాయంటూ సొంత పనులు చూసుకుంటున్నాడని ఆరోపించారు. అటెండెన్స్ యాప్ ను సైతం దుర్వినీయోగం చేస్తు విధులకు డుమ్మా కొడుతున్నాడని అన్నారు. విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తున ప్రధానోపాధ్యాయులు మంకిడి బుచ్చయ్య ను విధులను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివకేశవ, స్వామి, బాలు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

జయశంకర్-భూపాలపల్లి, ములుగు

మంగళవారం 28 మార్చి 2023



గ్రామాన్ని అభివృద్ధి చేసినా.. అవార్డుల్లో మొండిచేయి !

సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల





ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పరచినప్పటికీ అధికారుల వైఖరితో జాతీయ అవార్డులో తమ గ్రామాన్ని ఎంపిక చేయకపోవడం పట్ల గ్రామ సర్పంచ్ కామిడీ రత్నాకర్ రెడ్డి అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. సోమవారం గ్రామ ప్రజలతో కలిసి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పరిచినప్పటికీ తమ గ్రామాన్ని జాతీయ అవార్డుల్లో ఉత్తమ గ్రామపంచాయతీ గా నియమించకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను సర్పంచిగా నియామకమైన నాటినుండి గ్రామ అభివద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల కు అధిక నిధులు వెచ్చించి 15 లక్షల రూపాయలతో అభివృద్ధి పరిచామని తెలిపారు. పిపివి, బహత్ పల్లెపకతి వనం, క్రీడా మైదానం, గ్రామ పంచాయతీ భవనం వాటర్ ట్యాంకు హరితహారం లో భాగంగా ఊరు దారికి ఇరువైపులా సుమారు రెండు కిలోమీటర్ల మేర చెట్లు నాటడం, రూ.25 లక్షలతో సిసి రోడ్లు 600 మీటర్ల మేర వేయడం జరిగిందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అధికారులు ఎలాంటి పరిశీలనంచకుండా తమ గ్రామాన్ని నేషనల్ అవార్డులో ఎంపిక చేయకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామం సర్పంచ్ కామిడీ రత్నాకర్ రెడ్డి హాయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. గ్రామంలో మూడు ప్రాంతాల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. ప్రభుత్వ పాఠశాలను నూతన హంగులతో తీర్చిదిద్ది అభివృద్ధిపరిచారని తెలిపారు. జాతీయ అవార్డు ల్లో జడలు పేట గ్రామాన్ని అవార్డు జాబితాలో ఎందుకు ఎంపిక చేయలేదని ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు తమ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రభుత్వ ఆదేశానుసారం అనేక కార్యక్రమాలు చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించాలని కోరారు.

సీపీఆర్ ద్వారా వారి ప్రాణాలు కాపాడొచ్చు : కలెక్టర్



నవతెలంగాణ - ములుగు

ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నవారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సిపిఆర్ ట్రైనింగ్ కార్డియో పల్మనరీ రిసోసియేషన్ శిక్షణ ప్రజా ప్రతినిధులకు, జిల్లాలోని అధికారులకు ఉద్యోగులకు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం చాలామంది గుండె నొప్పి కారణంగా మతి చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సీపీఆర్, ఏఈడి కనుక మనం ఇచ్చినట్లయితే వారిని ప్రమాదం నుండి కాపాడగలుగుతామని అన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నా యని, దీంతో సిపిఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ సహాయం అందించాలన్నారు. దీన్నికై ప్రతి ఉద్యోగికి ఈ శిక్షణ అవసరం ఉందని తద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. ఎవరైనా ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. ఈ దిశగా ప్రతి మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిఆపరు. డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్ శ్రీకాంత్ శిక్షణ ఇచ్చారు. ఎస్పీ గౌస్ ఆలం, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, అదనపు కలెక్టర్లు ఇలా త్రిపాఠి, వైవి గణేష్, డిఆర్ఓ రమాదేవి, ఎంపీపీ గంద్ర కోట శ్రీదేవి , జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కలెక్టరేట్ ఆవరణంలోని కార్యాలయల సిబ్బంది, వైద్య సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన సదస్సు

ములుగు జిల్లాలోని డిఎల్ఆర్ గార్డెన్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ములుగు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ గౌష్ ఆలం ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా (ఎక్స్ ఆఫీసియో మెంబెర్) గా ఎస్పీ వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ములుగు వెంకటాపూర్ పస్రా తాడువాయి పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. సిపిఆర్ ఎలా చేయాలి అనే అంశాలపై ప్రముఖ నిపుణులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఫస్ట్ ఎయిడ్ అండ్ సిపిఆర్ ట్రైనర్ రమణ వివరించారు. నోడల్ ఆఫీసర్‌గా జిల్లా అదనపు ఎస్పీ కమాండెంట్ బి సదానందం, స్పెషల్ బ్రాంచ్ సీఐ రవీందర్, పస్రా సీఐ శంకర్, ములుగు జిల్లా ఆర్ఐ అడ్మిన్ సిహెచ్ వెంకట్ నారాయణ, తడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్ రావు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై ఓంకార్ యాదవ్ వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్ ఎస్సై ములుగు పవన్ కుమార్ సిసిఎస్ ఎస్సై మౌనిక, ఆర్ఎస్ఐ నిర్మల, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆర్ఎస్ఐ సంపత్ రావు , సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లాలో వివిధ శాఖల ద్వారా మంజూరు అయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఎస్.కష్ణ ఆదిత్య, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠీ, రెవిన్యూ అదనపు కలెక్టర్ వైవి గణేష్ లతో కలిసి ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని వాటికి కారణాలు ఉంటే ప్రజలకు తెలియపరచాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు పెండింగ్ లో ఉండొద్దని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (25) అర్జీలు రాగా, అందులో (07) అర్జీలు రెవెన్యూ శాఖకు చెందినవి,(08) 2 బిహెచ్కే మంజూరు కోరుతూ, మిగిలిన (10) అర్జీలు ఇతర శాఖలకు చెందినవి వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖలకు సంబంధించిన అభివద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. హరితహారం కార్యక్రమానికి అవసరమైన మొక్కలను నర్సరీలలో సన్నద్ధం చేయాలని అన్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. డిఆర్ఓ కె రమాదేవి, జిల్లా పరిషత్ సీఈవో ప్రసూన రాణి, జిల్లా వైద్యాధికారి ఏ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రవి, డిపిఓ వెంకయ్య, సిపిఓ ప్రకాష్, డిఏఓ గౌస్ హైదర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ వెంకటేష్, ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, బిడబ్ల్యు ప్రేమలత, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎల్‌డిఎం రాజ్ కుమార్, ఎంవిఐ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా హసన్‌పర్తి మీడియా పాయింట్ ?

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మీడియా పాయింట్ ప్రారంభం ప్రశ్నార్థకంగా మారింది. కనీస పరిజ్ఞానం లేని విలేఖరుల మధ్య విభేదాలతోనే ఐఖ్యత లోపిస్తుందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కొంత మంది విలేఖరులు తమ స్వార్థం కోసం ఒక గ్రూపుగా ఏర్పడి తొందరపాటు నిర్ణయాలతో విలేఖరుల మధ్య దూరాన్ని పెంచే పరిస్థితి నెలకొందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కనీస పరిజ్ఞానం లేనివారు విలేఖరులు అయితే సమాజంలో మీడియా పరువు దిగజారే పరిస్థితి నెలకొందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసలు హసన్‌పర్తి మీడియా పాయింట్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ అనుబంధమే అయితే కమిటీ ఎన్నిక షెడ్యూల్ ఎవరు విడుదల చేయాలి? ఎన్నికల నిర్వహణ ఎవరి పర్యవేక్షణలో జరగాలి? ఎన్నికైన కమిటీని ఎవరు ప్రకటించాలి?. ప్రెస్ క్లబ్ బైలా ప్రకారం అనుబంధ కమిటీలు నిబంధనలు పాటించని యెడల ప్రెస్ క్లబ్ కమిటీ ఎటువంటి చర్యలు తీసుకోవాలి. ఎవరికి వారు ఎన్నిక కమిటీని ప్రకటించుకోవచ్చా? దీనిపై కమిటీ సభ్యుల భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఎవరికి వారు ప్రెస్ క్లబ్ బైలాకు విరుద్ధంగా ఎన్నికల నిర్వహణ కొనసాగితే దానికి సంస్థ గుర్తింపు ఉంటుందా.? ఒక వేళ ప్రెస్ క్లబ్ బైలాకు విరుద్ధంగా ఎన్నికల నిర్వహణ ఎవరికి వారు నిర్వహించుకొని వారికివారే ప్రకటించుకుంటే భవిష్యత్తులో ఎదుర్కోబోయే పరిణామాల నేపథ్యంలో ప్రెస్ క్లబ్ కమిటీ ఏవిధమైన చర్యలు తీసుకుంటుందోనన్న భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభ్యులే నిబంధలను తుంగలో తొక్కి కమిటీ ఎన్నిక నిర్వహిస్తే జరగబోయే పరిణామాలకు ఎవరిని బాధ్యులను చేస్తుందో వేచి చూడాల్సిందే. హసన్‌పర్తి మీడియా కమిటీ ఎన్నికపై వరంగల్ ప్రెస్ క్లబ్ నిర్ణయం ఏవిధంగా ఉండబోతుందోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



అంతర్ జిల్లా దొంగల అరెస్టు

నవతెలంగాణ-మంగపేట

జిల్లాలోని పలు మండలాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగలను పట్టుకుని సొమ్ము రికవరీ చేసినట్లు ఏటూరునాగారం సబ్ డివిజన్ సీఐ మండల రాజు, ఎస్సై తాహిర్ బాబా తెలిపారు. సోమవారం పోలిస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని కమలాపురం గొల్లవాడకు చెందిన నిమ్మల వినయ్ కుమార్(20), ఒరిస్సా కాలనీకి చెందిన నాహక్ గణేష్(36) కొంత కాలంగా మధ్యపానంకు బానిసలై జిల్లాలోని మంగపేట, వెంకటాపురం, పస్ర, వాజేడు, తాడ్వాయి వంటి పలు మండలాల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకుని దొంగతాలకు పాల్పడుతున్నారు. సోమవారం ఎస్సై తన సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాప్ రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. కమలాపురం నుండి రాజుపేట వైపు వెల్తున్న ఆటోలో ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానస్పదంగా పారిపోతుండగా వెంబడించి పట్టుకొని విచారించారు. కమలాపురంకు చెందిన నిమ్మల వినయ్ కుమార్, నాహక్ గణేష్‌గా వారు ఒప్పుకున్నారు. వీరిని తనిఖీ చేయగా 5 జతల 26 తులాల వెండి కాళ్ల పట్టీలు లభించాయి. కమలాపురంకు చెందిన ఓబుల్రెడ్డి, చింతనిప్పుల రవి ఇల్లలో దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. వీరు గతంలో మండలంలో జిల్లాలోని పలు మండలాల్లో జరిగిన బంగారు షాపులలో సుమారు 11 దొంగతనాలకు పాల్పడిన కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు. దొంగిలించిన వెండి వస్తువుల విలువ సుమారు 20 వేలు ఉంటుందని వీటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో అమ్మడానికి వెల్తున్న క్రమంలో పోలీసులకు దొరికినట్లు సీఐ తెలిపారు. వినయ్ కుమార్, నహక్ గణేష్ లపై హిస్టరీ షీట్(సస్పెక్ట్ సీట్) ఓపెన్ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో ఏఎస్సై మల్లెల అబ్బయ్య, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



గీత కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎక్సైజ్‌శాఖ మంత్రి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు గట్టయ్య కొన్ని రోజుల క్రితం వత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో వెన్నుపూసకు తీవ్ర గాయాలయ్యాయి. అతనిని వరంగల్ ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోనీ నిమ్స్ ఆసుపత్రికి పంపించారు. అక్కడున్న డాక్టర్లు సర్జరీ చేయడానికి ఐదు లక్షల ఖర్చు అవుతుందని తెలిపారు. విషయాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్‌గౌడ్ దష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు విషయాన్ని తెలిపారు. స్పందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గీత కార్మికుని పరామర్శించి వారికి వెంటనే మెరుగైన వైద్యం కోసం ఐదు లక్షల రూపాయలు ఎల్‌ఓసి చెక్కును మంజూరు చేశారు. సంబంధిత చెక్కును గౌడ సంక్షేమ సంఘం నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి గోపి గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ బుర్ర రమేష్ గౌడ్, జిల్లా నాయకులు పెరుమండ్ల రవీందర్‌గౌడ్, బుర్ర శ్రీధర్‌గౌడ్, బోల్లెపల్లి రవీందర్‌గౌడ్, బోల్లపెల్లి సాంబయ్యగౌడ్, తిరుపతిగౌడ్, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

9
జయశంకర్-భూపాలపల్లి, ములుగు
మంగళవారం 28 మార్చి 2023

రిజర్వేషన్ అమలులో సింగరేణి భేష్

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు సుభాష్ పార్థి

నవతెలంగాణ- కోల్ బెల్ట్



సింగరేణి సంస్థ ఎస్సీ ఉద్యోగుల రిజర్వేషన్ అమలులో, పదోన్నతులు,సంక్షేమం వంటి విషయాల్లో నిబంధనల కన్నా మించి అమలు జరుపుతూ ఇతర కంపెనీలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోందని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు సుభాష్ పార్థీ కితాబిచ్చారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సింగరేణి సంస్థ కంపెనీలో అమలు జరుపుతున్న ఎస్సీ రూల్ ఆఫ్ రిజర్వేషన్, పదోన్నతులు తదితర అంశాలపై సింగరేణి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్ శ్రీధర్ అధ్యక్షత వహించగా సంస్థ డైరెక్టర్ (ఫైనా న్స్ అండ్ పా) ఎన్ బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను తెలియజేశారు. అనంతరం జాతీయ కమిషన్ సభ్యులు సుభాష్ పార్థీ మాట్లాడుతూ దేశంలో చాలా పరిశ్రమల్లో నిర్దేశిత ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం కన్నా తక్కువ అమలు జరపడం చూస్తుంటామని కానీ సింగరేణిలో 17 నుండి 20 శాతం అమలు జరగడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించడమే గాక అన్ని ఏరియాల్లో ఉత్సవాలు నిర్వహించుకోవడం కోసం ఒక్కొక్క ఏరియాకు 60 వేల రూపాయలు మంజూరు చేయడం ప్రశంసనీయమన్నారు.

అయితే దీనిని లక్ష రూపాయలకు పెంచాలని ఎస్సీ ఉద్యోగుల సంఘాలు కోరుతున్నాయని దీని పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. అనంతరం సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్ . శ్రీధర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎస్సీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఎస్సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక చీఫ్ లైజన్ ఆఫీసర్ తో పాటు ప్రతి ఏరియాలో ఏరియా ఆఫీసర్లను నియమించామన్నారు. అలాగే వారికి కావాల్సిన కార్యాలయాలు కూడా సమకూర్చామని, ఎస్సీ ఉద్యోగుల సమస్యల పట్ల పూర్తి సానుకూలంగా కంపెనీ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ హైదరాబాద్ రీజియన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు, ప్రైవేట్ సెక్రటరీ నవీన్ రోహిలా, డైరెక్టర్ (ఆపరేషన్) ఎన్.వి.కె. శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం(పర్సనల్) వెల్ఫేర్, రిక్రూట్‌మెంట్ కె.బసవయ్య, జీఎం(పర్సనల్), ఐఆర్, పీఎం, ఈఈ అండ్ సీఎస్ఆర్ కుమార్ రెడ్డి, జీఎం ఆర్జీ-1 మరియు చీఫ్ లైజన్ ఆఫీసర్ కె.నారాయణ, జీఎం మణుగూరు డి.రాంచందర్, ఎస్వో టూ డైరెక్టర్(పీపీ) ఎన్.సుధాకర్ రావు, ఏజీఎం(పర్సనల్) దీక్షితులు, డీజీఎంలు శ్రీనివాస్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ సుభాష్ పార్థీ సింగరేణిలోని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘాలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎస్సీ ఉద్యోగుల సంఘాల నాయకులు సింగరేణి సంస్థ తమ కోసం చేపడుతున్న ప్రత్యేక చర్యలను వివరించారు. ఎప్పటికప్పుడు తమతో సమస్యలపై చర్చిస్తూ పరిష్కరిస్తున్నారని ముఖ్యంగా సంస్థ సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్, డైరెక్టర్ (ఫైనాన్స్, పా) శ్రీ ఎన్.బలరామ్ ఎస్సీ ఉద్యోగుల పట్ల పూర్తి సానుకూల దక్పథంతో ఉన్నారని ప్రశంసలు కురిపించారు.

అశోక్(ఇస్సాకు)-రూపకు చల్లా నారాయణరెడ్డి శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కట్కుం అశోక్(ఇస్సాకు)-రూప ఆహ్వానం మేరకు సోమవారం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా యూత్ నాయ కులు జెడ్పీ చైర్మన్ భర్త జక్కు రాకేష్, సర్పంచ్ శ్రీపతి బాపు, మంథని నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షురాలు గీత భాయ్, బీఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షులు జవాజి తిరుపతి కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్,కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



హాజరైన జక్కు రాకేష్

మాహదేవపూర్ మండల కేంద్రంలో కటకం అశోక్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో .సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ కేదారి గీత, మహదేవపూర్ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, మహాదేవపూర్ మండల్ యూత్ ప్రెసిడెంట్ ఆలీం ఖాన్, బిఆర్ఎస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ చల్లా ఓదేలు టిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, పి ఎ సి ఎస్ మహాదేవపూర్ డైరెక్టర్ తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





నూతన గహప్రవేశానికి హాజరైన జక్కు రాకేష్

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామనికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ కంపె రాజయ్య నూతన గహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహాముత్తారం మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సోమశాంతకుమార్ ఎంపిటిసి శ్రీపతి సురేష్, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ మెండా వెంకటస్వామి, ములుగు పల్లి ఉప సర్పంచ్ దయ్యాల మీనా బాపు, సీనియర్ నాయకులు అన్న రమేష్ పిఎసిఎస్ డైరెక్టర్లు వేల్పుల సమ్మక్క అజ్మీర సుజాత, లింగమల్ల రాజయ్య, మాజీ ఎంపీపీ రత్నం కిష్టయ్య, ములుగుపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు భూతం మధుకర్, చిర్రా ఎల్లయ్య, కొర్రల్ల రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

విస్నూరు గుట్టకు పగుళ్లు : చరిత్ర పరిశోధకుడు రత్నాకర్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

గుట్ట ఉపరితలమంతా చిన్న చిన్న గుంటలు. కర్ర పుచ్చినట్టు శిలలో వస్తున్న మార్పులు చుస్తే ఆశ్చర్యం వేస్తుందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని విసునూరు గుట్టను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విస్నూరు గ్రామంలో ఉన్న గుట్ట ఇలాగే కనిపిస్తుందని, శిలలు, శిలాజాలపై ఉత్సుకతతో అధ్యయనం చేస్తున్నామని వివరించారు. విస్నూరు గుట్టకు చెక్కిన సీతా రామచంద్ర స్వామి శిల్పం వైపుకు వెళ్లే తొవ్వలో గుట్ట మొత్తము పగుళ్లు బారుతున్నట్ట కనిపిస్తుందని, గుట్టపై అనేక చిన్నచిన్న గుంటలు కనిపిస్తాయని వివరించారు.గుట్ట పై భాగం నుండి గతంలో పగుల్లు బారి కిందకు ఊడిపడిన శిలల పైనుండే దారి ఏర్పరిచారని, సీతా రామచంద్ర స్వామి శిల్పం పక్కన ప్రధాన శిలలో వచ్చిన మార్పులను స్పష్టంగా చూడవచ్చునని, అందుకు గల కారణాలను భూ గర్భ శాస్త్ర పరంగా అధ్యయనం చేయాలని అన్నారు. చిక్కటి అగ్ని ద్రావణంలో కలిసి పోకుండా ఉన్న ఆక్సైడ్ ఖనిజాలు కాలక్రమంలో ప్రధాన శిల నుండి వేరుపడతాయని. ఈ క్రమంలో శిలలో అనేక రంధ్రాలు పగుళ్ళు ఏర్పడతాయని ప్రాథమిక అంచనా హై వేశామన్నారు. భూగర్భ శాస్త్ర నిపుణులు విస్నూరు గుట్టను అధ్యయనం చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయని తెలిపారు. గుట్టపైన, కింద తొలగించబడిన బృహద్ శిలా యుగం నాటి రాక్షస గూళ్ల ఆనవాళ్లను పరిశీలించామని. గుట్ట దిగువన గంగాదేవి శిల్పం ఉన్న గుండును నామ రూపాలు లేకుండా పూర్తిగ ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రక ఆధారాలు పోగొట్టుకుంటే చరిత్ర హీనులగా మిగిలి పోయే ప్రమాదం ఉందని విచారం వ్యక్తం చేశారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి





నవతెలంగాణ-కొడకండ్ల

ప్రభుత్వం నిరుపేదల సౌకర్యార్థం ఉచితంగా అందించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్విని చేసుకోవాలని స్థానిక సర్పంచ్ దండంపెల్లి శ్రీలత సోమయ్య అన్నారు. సోమవారం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని నిరుపేద ప్రజలు కార్పొరేట్ వైద్యం చేయించుకోవడం ఆర్థిక స్తోమత దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా నిరుపేదలకు కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంతోనే ఏర్పాటు చేయడం జరిగిందని. గ్రామ ప్రజలు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వర్షిని ఎంపీడీవో సురేంద్రనాయక్,ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు సతీష్ గౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

తొర్రూరు : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం అంబేద్కర్‌నగంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఆరో వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బంది డాక్టర్ హరికృష్ణ, భాస్కర్, ఏఎన్ఎం మేరీ, అనురాధ, మహేశ్, శివ, ఆశలు, రేణుక, కోమలత, శోభారాణి, సమ్మక్క, విజయ, ఆర్పీలు దేవేంద్ర, హెల్త్ అసిస్టెంట్ రాజు, మున్సిపాలిటీ సిబ్బంది రాజశేఖర్, ఉప్పలయ్య, ధర్మరపు బిక్షం, యకయ్య తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

50 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ, డీఈఓ రామారావు



నవ తెలంగాణ-తొర్రూరు/తొర్రూర్ రూరల్

వచ్చేనెల 3 నుంచి ప్రారంభమయ్యే పదోతరగతి పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు డీఈఓ రామారావు పేర్కొన్నారు. సోమ వారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండలంలోని అమ్మాపురం ఉన్నత పాఠశాలను డీఈఓ రామారావు సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై విద్యాశాఖ అధికారులతో చర్చించారు.పాఠశాలలో మంచి నీరు, వైద్య సదుపాయం, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడారు. పది పరీక్షల విషయంలో విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుందని, పారదర్శకంగా పరీక్షలు నిర్వహిం చేందుకు అధిక ప్రాధన్యత కల్పించామన్నారు. మల్టిపుల్ జంబ్లింగ్ పద్ధతిలో విద్యార్థులను పరీక్ష కేంద్రాలను కేటాయించామన్నారు. 50 పరీక్షా కేంద్రాలలో 8,661 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు ఉదయం 8.45 గంటలకు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రాలకు బస్సులు నడపాలన్నారు. బస్సులు లేని గ్రామాలలో రవాణా శాఖ అధికారులు ప్రయివేట్ వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు హాల్ టికెట్‌లను ఆన్లైన్ కేంద్రాల నుండి ఒక రోజు ముందుగానే డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాట్లు చేయాలని, వేసవి దృష్టా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష ప్రశ్నపత్రాలను భద్ర పరచుటకు పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని, పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు రాము, హెచ్ఎంలు బివి రావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం 25 వేలు చెల్లించాలి



నవతెలంగాణ-పాలకుర్తి

వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇటీవలే కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం కంటితుడుపు చర్యగా కేవలం 10వేలు నష్టపరిహారం చెల్లించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం పరిహారం కింద 25 వేలనుండి 50 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా మారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫసల్ భీమా యోజన పథకంను రాష్ట్రంలో అమలు చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. ఫసల్ బీమా యోజన అమలు చేసి ఉంటే ప్రతీ ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం అందేదన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, ప్రధాన కార్యదర్శులు మారం రవికుమార్, కడుదల నిరంజన్ రెడ్డి,ఓబీసి మోర్చా అధ్యక్షుడు పెనుగొండ సోమేశ్వర్, పట్టణాధ్యక్షుడు దుంపల సంపత్,దరావత్ శ్రీను నాయక్, రాణాప్రతాప్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సోమావరపుకుంట తండా గ్రామ బిఆర్ఎస్ ఇన్చార్జి మన్నెం రాములు, సర్పంచ్ భానోత్ యాకమ్మ కిషన్ నాయక్‌లు అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని సోమావరపు కుంట తండా గ్రామపంచాయతీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో సీఎం కేసీఆర్ రెండుసార్లు విజయం సాధించి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, పథకాల పై ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరావత్ వెం కన్న బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బానోత్ వెంకన్న, మహిళా సంఘం నాయకురాలు యాకమ్మ నాయ కులు రెడ్యానాయక్,చందు నాయక్, కిషోర్, సోమేశ్వర్, వెంకన్న, రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసిన ఘటన సోమవారం మండలంలో జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాలాజీ తండా గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు భూక్యవీరు అనే వ్యక్తి ఇంట్లో ప్రభుత్వం చే నిషేధించబడిన నాటు సారాను తయారు చేసి అమ్ముతుండగా పట్టుకుని అతని వద్ద నుండి సుమారు 15 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి వీరుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ప్రభుత్వ నిషేధిత నాటు సారాను తయారు చేసిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలింగ్ నిర్వహించిన వారిలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్

వృథాగా పోతున్న త్రాగునీరు



నవతెలంగాణ-గార్ల

ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి త్రాగునీటి సమస్యను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం చేపట్టగా అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల గొంతు ఎండుతుంది. అందుకు ఉదాహరణగా మిషన్ భగీరథ సంపు వద్ద లీకేజీ ఏర్పడడంతో నీరు విరజిమ్ముతో పైకి ఉబికి వస్తుండడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో సత్యనారాయణపురం వెళ్లే రోడ్డు మార్గం చంద్రగిరి క్రాస్ రోడ్డు వద్ద మిషన్ భగీరథ ప్రధాన సంపు లైన్ లీకేజీ కావడంతో నీరు వృధా పోతూ పైపు సంపు పక్కనే ఉన్న వరి పొలం మడులు నీటితో నిండిపోయాయి. ఈ విషయంపై మిషన్ భగీరథ గ్రిడ్ ఎఈఈ వేణుగోపాల్ రెడ్డిని వివరణ కోరగా పైపులైన్ మరమ్మత్తులలో భాగంగా ఎయిర్ వాల్ ఖాళీ చేయడం కోసం నీటి ని బయటకు వదిలి నట్లు తెలిపారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బచ్చన్నపేట

లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నూకల మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా చిలుక ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా నూకల రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శిగా శివరాత్రి సిద్ధులు, గ్రామ కోశాధికారిగా నూకల రాజిరెడ్డి, భూపాల్ రెడ్డి, రాజేష్ కన్నలను కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు అధ్యక్షుడు మహేష్‌రెడ్డి తెలిపారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానన్నారు.


రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం : చేపూరి వినోద్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికమని, దేశం కోసం రక్తం ధారపోసి ఐక్యపరచిన కుటుంబాన్ని ఈ విధంగా అవమానపర్చడం మంచి పద్ధతి కాదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చేపూరి వినోద్ కుమార్ హితవు పలికారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ పైన అనర్హత ప్రకటించడం సరైన పద్ధతి కాదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు పొట్లాడాలే కానీ, దేశం కోసం కుటుంబాన్ని కోల్పోయిన వ్యక్తి పైన వేటు వేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. తామంతా ఒక్కటిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, మోడీ నిరంకుశ పాలనను ప్రజలంతా వ్యతికేరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నలిమేల ఏలీయా, జీడి రామచంద్రం, ఐలపాక సుదర్శన్, కొండ థామస్, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, నక్క పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డెకొత్తపల్లి జీపీకీ ఉత్తమ అవార్డు



నవతెలంగాణ పెద్దవంగర

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామపంచాయతీకి జిల్లా స్థాయి సతత్ వికాస్ పురస్కార్ ఉత్తమ అవార్డు వరించింది. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, కలెక్టర్ శశాంక చేతుల మీదుగా సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, పంచాయతీ కార్యదర్శి శివరాత్రి మురళి అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు శాలువా అవార్డుతో ఘనంగా సన్మానించారు. జిల్లా స్థాయిలో 9 విభాగాల్లో భాగంగా (సుపరిపాలన) ఉత్తమ సేవలకు గాను వడ్డెకొత్తపల్లి జీపీ జిల్లాలోనే ద్వితీయ బహుమతికి ఎంపికైంది. మండల స్థాయిలో మహిళా సాధికారత, స్వయం సమృద్ధి, మౌలిక వసతులు, సుపరిపాలన విభాగాల్లో మూడు అవార్డులు స్వీకరించింది. ఈ సందర్భంగా సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు మాట్లాడుతూ ఉత్తమ సేవలకు గాను జిల్లాస్థాయిలో ద్వితీయ అవార్డు పొందడం అరుదైన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ గౌరవాన్ని ప్రజలకే అంకితం ఇస్తున్నానని పేర్కొన్నారు. ఉత్తమ అవార్డుతో తమ బాధ్యత మరింత పెరిగిందని, రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపేందుకు మరింత ఉత్సాహంతో పని చేస్తానని తెలిపారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని, నాతోపాటుగా అహర్నిశలుగా కష్టపడి పని చేసిన కార్యదర్శి మురళి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, పలు శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సదరం శిబిరానికి స్లాట్ బుకింగ్ : ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి

దివ్యాంగుల సదరం ధ్రువీకరణ కోసం స్లాట్ బుకింగ్ సదుపాయం కల్పించినట్లు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న జిల్లా కేంద్రంలో సదరం క్యాంపును ఏర్పాటు చేసినట్లు, మండల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని వెంకటాపురంలో రూ.56లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కూర్మాచలం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధికంగా నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య ,ఎంపీటీసీ విజయ్ మోహన్ రావు, సొసైటీ చైర్మన్ ఊరటి మైపాల్ రెడ్డి, రైతు కమిటీ చైర్మన్ రవి, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రవి, నాంపల్లి సుధాకర్, ఎన్‌ఆర్‌ఐ రాజకుమార్, వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటల నష్టం వివరాల సేకరణ



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఒగ్లాపూర్‌లో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి వ్యవసాయ పంటల కు నష్టం వాటిల్లినది సీఎంకేసీఆర్ ఎకరానికి రూ.10 వేల నష్ట పరిహారం చెల్లిస్తామని వివరాలు సేకరించాలని అధికారులకు తెలుపడంతో స్థానిక వ్యవసాయ అధికారి ఉషా ఆధ్వర్యంలో పంటల పరిశీలన చేశారు. మొక్కజొన్న, పుచ్చ ,కర్బూజా ,కాకర మొదలైన ఇతర కూరగాయ పంటలకు నష్టం వాటిల్లగా వాటి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్నెం రాజేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి , విజేందర్రెడ్డి, రవీందర్ తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతుల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతుల భాగస్వామ్యంతో మరింత అభివద్ధి చేస్తానని చైర్మెన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సహకార సంఘం ఆవరణలో సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో 68వ సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. రవీందర్ గౌడ్ మాట్లాడుతూ అప్పులు తీసుకున్నవారు డబ్బులు విధిగా చెల్లించాలని, సంఘ అభివృద్ధికి ప్రతిఒక్క సంఘ సభ్యులు కషి చేయాలనీ అన్నారు. గత పాలకవర్గంలో గోలి రాజేశ్వర్ రావు,కె వినయ్ కుమార్, కె నవీన్ రెడ్డి కోట్లాదిరూపాయల రైతుల సొమ్మును దుర్వినియోగం చేశారని తెలిపారు. 15 శాతం వడ్డీతో వసులు చేయాలనీ డీర్ ఓఎస్‌డీ కరీంనగర్, డీసీఓ వరంగల్ అర్బన్‌కు పాలక వర్గంలో తీర్మానించి పంపించడం జరిగింది. డబ్బులు రికవరీకి శాయశక్తుల కషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ మేకల స్వప్న, వైస్ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, ఎంపీ టీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు,స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ కొమురయ్య, డైరె క్టర్లు సూరయ్య, కృష్ణమూర్తి, రాజిరెడ్డి, సమ్మయ్య సంధ్య, కాగితలా శ్రీనివాస్, ముప్పు మహేందర్, మండ పోచయ్య, పాలకవర్గం సభ్యులతో పాటు సంఘ సభ్యు లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నడికూడ

నడికూడ పాఠశాలలో విద్యార్థులకు చిరుధాన్యాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్టాభి మాట్లాడుతూ చిరుధాన్యాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని జంక్ పుడ్‌కి దూరంగా ఉండాలని, ఐర న్ సంబంధిత పల్లిపట్టి, నువ్వుల ముద్దలు, కర్జూర, ఆకుకూరల పరిసరాలలో లభించే చౌకైన, కూరగాయలు పండ్లు ఆహారంగా తీసుకోవాలని ముడి బియ్యం చిరుధాన్యాలను ఉపయోగించి ఆహార పదార్థాలు చేసుకునే విధంగా విద్యార్థులు అవగాహన పొందాలని తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి టీచర్స్ చిరు ధాన్యాల తో వంటలు తయారు చేసి ప్రదర్శన చేశారు. రాగులు, జొన్నలతో అంబలి తయారు చేసి తల్లులకు చూపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమారస్వామి, సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్ లు, అనిత, సంపూర్ణ, కళావతి, వినోద, ఆశలు, సునిత, శారద, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఫోన్‌ఇన్ ప్రోగ్రాం

నవతెలంగాణ-వరంగల్

పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసే 9728 మంది విద్యార్థిని, విద్యార్థులు 10/10 గ్రేడు సాధించేం దుకు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు చేత విద్యార్థుల సందేహాలను నివత్తి చేయుటకు పరీక్ష బోర్డ్ అధ్వర్యంలో ఈ నెల 28,29 లలో ఫోన్ ఇన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని వరంగల్ జిల్లా విద్య శాఖ అధికారి వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు నేడు మధ్యాహ్నం 2గంటల నుండి 3 గంటల వరకు తెలుగు, సాయంత్రం 3గంటల నుండి 4గంటల వరకు హిందీ,4 గంటల నుండి 5 గంటల వరకు ఆంగ్లం అదేవిధంగా ఈనెల 29 న మధ్యహం 2 గంటల నుండి 3 గంటల వరకు గణితం,3గంటల నుండి 4 వరకు భౌతకశాస్త్రం, జీవశాస్త్రం, 4నుండి 5 గంటల వరకు సాంఘిక శాస్త్రం లకు సంబంధించిన సందేహాలను నివత్తి చేయుటకు నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఫోన్ ఇన్ ప్రోగ్రాం లో అందుబాటులో ఉంటారని డీ ఈ ఓ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని విశ్వజెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సోమవారం ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువలతోకూడి సమాజంతో గౌరవించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 35మంది విద్యార్థులు ఉపాధ్యాయులు గా పాల్గొనీ పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో బాగంగా డీఈవోగా జె. చరణ్ ,ఎంఇఓ బి.తులసి రామ్ ప్రిన్సిపల్‌గా బి.లక్ష్మణ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, కరస్పాండెంట్ ఎర్రబెల్లి హరికుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షకు మద్దతు



నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాద్ గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలు తీవ్రంగాఖండించాలని,రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు చరమ గీతం పాడుతారని అన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సోద అనితరామకృష్ణ



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రజలను మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక పదమూడవ వార్డు కౌన్సిలర్ శనగరపు రజనీ -నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ అనిత రామకష్ణ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఈ ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినిగం చేసుకొని కంటి అద్దాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చెర్మన్ జైపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, ఎస్వీ విద్యా సంస్థ చైర్మెన్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస చారి, కంటి వెలుగు ఇన్చార్జి వైద్యులు ,నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కుట్రపూరితంగా రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేశారు

జూడో యాత్రతో బిజెపికి భయం పట్టింది

ప్రజల పై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ-కాజీపేట

రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రతో బిజెపి ప్రభుత్వానికి భయం పట్టిందని కుట్రపూ రితంగా రాహుల్ గాంధీ లోక్సభ సభ్యత్వాన్ని రద్దు చేశార ని జోడో యాత్రతో దేశమంతా రాహుల్ వైపు చూస్తోందని బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రజావ్యతిరేక పార్టీలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని తెలంగాణను అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్ లకు బుద్ధి చెప్పడానికి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వ రద్దును నిరసిస్తూ నిరసన దీక్షలు చేపట్టాలన్న ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సోమవారం దీక్ష చేపట్టారు. దీక్షకు జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రతో బీజేపీ పునాదులు కదిలి పోతున్నాయని, దేశమంతా కాంగ్రెస్ వైపు చూస్తోందన్నారు. పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీని నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేక, రాహుల్‌గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మోడీ అడ్డదారులు తొక్కుతున్నారని, లోక్‌సభ నుంచి బయటకు పంపాలన్న కుట్రలో భాగంగానే సభ్యత్వ రద్దు జరిగిందన్నారు. ఎనిమిదేళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, రైతులకు, కార్మికులకు, సామాన్య జనానికి వ్యతిరేకంగా మోడీ పాలిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పులకుప్పగా మార్చేశారని, అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం దోపిడీ చేస్తోంది. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలతో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన అధ్వానంగా ఉందో ప్రజలకు అర్థం అవుతోందన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా ఉన్న వరంగల్‌కు తీరని అన్యాయం చేస్తున్నారని, విభజన హామీలను అమలు చేయడంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. ప్రజల కోసం పథకాలు తీసుకొచ్చే కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారని తెలిపారు.అనంతరం నిరసన దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రాజాలి, మాజీ కౌన్సిలర్ సుంచు చంద్రయ్య, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిన కుమార్ యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్లు సందేలా విజయ్, మస్కుల శంకర్, మండల సమ్మన్న, బైరి లింగం పిఏసీఎస్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, రాజయ్యయాదవ్,రాజుయాదవ్, దేవేందరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగుల శ్రీనివాసరెడ్డి, కటుకూరి రమేష్, విద్యాసాగర్, సుధాకర్, రాజిరెడ్డి, రవీందర్, కుమార్, మోహన్, నాగరాజు, సత్యవరం మధుకర్, సద్దాం హుస్సేన్, మహమూద్, బస్కే ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నాయిని రాజేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

పిసిసి నెంబర్‌ని సస్పెండ్ చేసే హక్కు నాయిని లేదు

ప్రజల్లోకి వెళ్లకుండా చేసే కుట్ర..

పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తా

మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-కాజీపేట

పీసీసీ మెంబర్ని సస్పెండ్ చేసే హక్కు నాయిని రాజేందర్ రెడ్డి కి లేదని, తమకు పార్టీ నుండి ఎలాంటి శోకజ్ నోటీసులు రాలేదని తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి క్రమశిక్షణ సంఘం ఉంటుందని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమవారం కాజీపేట నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయిని రాజేందర్రెడ్డి తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు లేక విడుదల చేయడం సరికాదని. తమకు పార్టీ నుండి ఎలాంటి శోకస్ నోటీసులు రాలేదన్నారు.తను పీసీసీ మెంబర్ నీ అని తమను సస్పెండ్ చేసే హక్కు నాయిని రాజేందర్ రెడ్డి కి లేదన్నారు. తప్పు చేస్తే క్రమశిక్షణ సంఘం ఉంటుంది, క్రమ శిక్షణ సంఘానికి పిర్యాదు చేయవచ్చు కానీ పత్రాలు విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేయడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న ధర్నా, నిరసన దీక్ష కార్యక్రమం ప్రజలలోకి వెళ్లకుండా చేసే కుట్రలో భాగమే తమ ప్రాథమిక సభ్యత్వం రద్దు చేసినట్లు ప్రచారం చేస్తున్నరూ పార్టీ క్రమశిక్షణ చర్యలు ఉల్లంఘించినందుకు నాయిని రాజేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అధిష్టానానికి పిర్యాదుచేస్తూన్ననట్లు,గత ఎన్నికల్లో టీడీపీ తో పొత్తులో భాగంగా రేవూరి ప్రకాష్ రెడ్డి కి టికెట్ ఇచ్చి డబ్బులు వసూలు చేసిన చరిత్ర నాయిని రాజేందర్ రెడ్డిది అన్నారు.దేవరుప్పులలో కాంగ్రెస్ ఎంపిటిసి బి ఫామ్స్ నీ 36 లక్షలకు టీడీపీ నాయకుడికి అమ్ముకున్నారని.వివిధ జిల్లాల నుండి పేద విద్యార్థులు ఉన్నత విద్య కొసం కాకతీయ యూనివర్సిటీ కి వచ్చి చదువుకుంటారు అలంటి విశ్వవిద్యాలయం భూములను కబ్జా చెసిన చరిత్ర నాయిని రాజేందర్ రెడ్డిది,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేద వాడికి స్వంత ఇల్లు ఉండాలని, ఇందిరమ్మ పథకంకి గండి కోట్టి 5000 ఇల్లుల బిల్లులు కాజేసరు. లిక్కర్ బిజినెస్ లు చేస్తూ ప్రజలని మోసం చేయాలని చూస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ ఎన్నికల్లో సొంత డివిజన్ లో స్థానిక శాసనసభ్యులతో హత్య కేసు తప్పియ్యడానికి ఆర్థిక లావాదేవీల కొరకు అభ్యర్థిని నిలబెట్టకుండా టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయిన చరిత్ర నాయిని ది అన్నారు. తాము వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో పాదయాత్ర చేసింది పార్టీ బలోపేతం కోసం అయినప్పటికీ పాదయాత్రను చూసి నాయిని రాజేందర్రెడ్డి తమపై కుట్రపూరితంగా నిందలు వేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుండే పోటీ చేస్తానని స్థానికుడైన నన్ను ప్రజలు ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపిస్తారన్నారు. అధికార పార్టీ ముసుగులో ఉన్న నాయిని వేషాలు అధిష్టానం గమనిస్తుందని అతి త్వరలో పార్టీ అధిష్టానం నాయిని రాజేందర్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న పాలకుర్తి కి వెళ్లి పోటీ చేసి ధైర్యంగా 70 వేల ఓట్లు సాధించిన చరిత్ర తమదని, ప్రజల కొరకు పార్టీ కొరకు కష్టపడే వ్యక్తిగా తమకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు అన్నారు.40 సంవత్సరాలుగా వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కళ కాంగ్రెస్ పార్టీ జెండా పశ్చిమ నియోజకవర్గంలో ఎగురవేయడం, రాబోయే ఎన్నికలలో నెరవేరుస్తాన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రమా రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, కాంటెస్ట్ కార్పోరేటర్లు సందెల విజయ్ కుమార్, వస్కుల శంకర్, బైరి లింగమూర్తి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, కటుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రతిపక్షాల సహకారాలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



నవతెలంగాణ-పరకాల

మున్సిపాలిటీ అభివద్ధినిధులతో పట్టణ సుంద్రీకరణ విగ్రహాల స్థాపన పనులను రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సందర్శించి పరిశీలించారు .అనంతరం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో నూతనంగా సుందరీ కరణ విగ్రహాల స్థాపన ఏర్పాటులో కోట్లలో నిధులను కేటాయించి నిర్లక్ష్యంగా ,నాణ్యత లేకుండా ఇష్టానుసారంగా పనులు చేయిస్తుండడంలో విఫలమవుతున్నారని అన్నారు .పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ జంక్షన్లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ స్థాపన తో పాటు చుట్టూ కాంపౌండ్ ఏర్పాటు చేయడం వలన నేషనల్ హైవే నుండి వచ్చే భారీ వాహనాలు ప్రమాదాలకు నిలియంగా మారుతుందని అన్నారు. ప్రజల అభివద్ధి అంటూ విగ్రహాల ఏర్పాటుతో మున్సిపాలిటీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .నిధుల కేటాయింపులో ప్రతిపక్షాల అవసరం తీసుకోవాల్సి ఉన్న తీసుకోకుపోవడం ఒంటెద్దు పోకడకు నిదర్శనమన అన్నారు .ప్రధాన రోడ్లకు డివైడర్లు ఏర్పాటు చేయడంతో ఇరుకుగా ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వాటి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. డిపో వద్ద విగ్రహ ఏర్పాటు, వెలంపల్లి రోడ్డు రాజపేట జంక్షన్ లో శివాజీ విగ్రహ ఏర్పాటు సైతం ఒంటెద్దు పోకడలతో నిర్మాణాలు చేపట్టడం వల్ల రోడ్లు ఇరుకుగా ఉంది ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు .ఇప్పటికైనా ప్రమాదాల నివారణకై జంక్షన్ పరిసర ప్రాంతాల్లో రోడ్డున వెడల్పు చేసేలా ప్రత్యేక చొరవ చేపట్టాలని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అభివద్ధి పేరుతో నిరుపేదల ప్రజల అభివద్ధికి అడ్డుపడుతూ కాంట్రాక్టర్ల బినామీ పేర్లతో దండుగా తింటున్నారని అలాంటి వారికి ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇటీవల కాలంలో పరకాల ఆర్టీసీ డిపో పోతుందని, పరకాలకు ఆర్టీసీ ఆదాయం తగ్గుతుందని, టిఆరస్ నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు .అధికార పార్టీ అయి ఉండి పరకాల ఆర్టిసి డిపోలో బస్సులు తరలిపోవడానికి ఎమ్మెల్యేకు తెలియక పోవడం వారి అసమర్థతకు నిదర్శనం అంటూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కావాలని ప్రజలపట్ల పేరు తెచ్చుకోవాలని ఆలోచనతో తన వర్గీలతో ఆర్టీసీ డిపో తరలిపోకుండా ధర్నా చేయాలని అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం నీచ పరిపాలనకు పరాకాష్ట అన్నారు. ఇప్పటికైనా పట్టణ సుందరీకరణ అభివద్ధి పనుల్లో అక్రమాలు జరగకుండా సరైన సమయం లో పనులు పూర్తయ్యేలా నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్, ,ఆర్డీవో కార్యాలయం పనులను వేగవంతం చేసేలా ఆర్టీసీ డిపో తరలిపోకుండా తగు చర్యలు తీసుకొని ప్రజాభివద్ధికి పాటుపడాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి ,నాయకులు డాక్టర్ సంతోష్, మేఘనాథ్ ,గురు ప్రసాద్ ,రాజవీర్ ,కౌన్సిలర్లు ఆర్పి జయంతి లాల్ ,పూర్ణ చారి ,మార్త బిక్షపతి, నారాయణదాసు ,తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

నవతెలంగాణ-నెక్కొండ

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ నెక్కొండ మండల కార్యదర్శి ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ కేంద్రం అధికారంలోకి వచ్చిన 8 ఏళ్లలో పేద ప్రజలను విస్మరించి ప్రజలపై అనేక రకమైనటువంటి పన్ను భారాలు మోపుతూ సామాన్యుడు జీవించలేని స్థితికి ఈ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు గత ఎనిమిదేళ్లుగా గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యులు జీవించే హక్కులను హరిస్తుందని తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్ముతూ కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీ సంస్థలకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని తక్షణమే నిత్యవసర ధరలతో పాటు పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మనబోతుల మల్లయ్య కనుకుల సరిత ముడుసుపద్మ మైదాన్ యాకయ్య ముడుసు నరసింహ స్వామి మోగపోతుల సావిత్ర కూస లలిత వీళ్ళ పేరు చెప్పు నీరటి రజిత కనుకుల లక్ష్మి వెంకన్న మహమ్మద్ అఫ్జల్ నరసయ్య సుమన్ మేడిపల్లి రేణుక గోనె కళ్యాణి స్వప్న దార్ల రాణి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో బుధరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి పరిశీలించారు. సందర్శనలో భాగంగా కంటి వెలుగు కేంద్రానికి హాజరైన రోజువారి నమోదు రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోనన్నారు.దష్టిలోపం ఉన్నవారికి మందులు, అద్దాలు ఇవ్వబడతాయని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాహాలక్ష్మి వెంకట నరసయ్య, షేక్ మౌలానా, గ్రామ పార్టీ యాక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో సినిమా తప్పకుండా తీస్తా..

వరంగల్ అంటే ఎంతో అభిమానం...

నిట్ విద్యార్థులతో గడపడం ఎంతో సంతోషం..



నవతెలంగాణ-కాజీపేట

చారిత్రాత్మక ఓరుగల్లు నగరంలో తెలంగాణ యాస భాషలో తప్పకుండా సినిమా తీస్తానని వినరో భాగ్యం విష్ణు కథ ఫేమ్ చిత్రం సినీ హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. జాతీయ సాంకేతిక విద్యా నిట్ వరంగల్ నందు స్ప్రింగ్ స్ప్రి 2023 వేడుకలలో భాగంగా కళాధ్వని ఫిల్మ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ ఆడిటో రియంలో సాయంత్రం వినరో భాగ్యము విష్ణు కథ ఫేమ్ సినీ హీరో కిరణ్ అబ్బవరం మీటర్ హీరోయిన్ అతుల్య రవి విద్యార్థులతో నూతన చిత్ర మీటర్ విశేషాలను చిత్ర యూనిట్ తో కలిసి ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు హీరో కిరణ్ సమాధానాలను చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను రాయలసీమ ఇంజినీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ చదివానని, బెంగళూరు, చెన్నైలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేశానని కిరణ్ చెప్పారు. అనంతరం సినిమాల్లోకి రావడం గురించి మాట్లాడారు, మొదట షార్ట్ ఫిల్మ్‌లో నటించానని, ఏడు షార్ట్ ఫిలిమ్స్ లో నటించి అనంతరం అవకాశాలు రావడంతో చిత్రాలు చేస్తున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ కు వీరాభిమాని నిట్ వరంగల్కు రావడం సంతోషంగా ఇప్పటివరకు ఆరు సినిమాల్లో నటించాలని తమ కుటుంబం సినిమాలోకి రావడానికి ప్రోత్సహించారు అన్నారు. తమ తల్లిదండ్రులు రైతులు అయినప్పటికీ సినీ జీవితానికి సహకరించారన్నారు. కళాశాలలో ఉన్నప్పుడు ఒకవైపు ఎంజాయ్ మరొకవైపు చదువుపై శ్రద్ధ చూపి ఉద్యోగ అవకాశాలు సాధించుకున్నారని విద్యార్థులు లక్ష్యసాధన కొరకు కృషి చేయాలన్నారు.

వరంగల్ ప్రజలు తమ సినిమాలను ఎప్పటికి ఆదరిస్తారని మరికొన్ని రోజుల్లో విడుదల కానున్న సినిమాను కూడా మరింత ఆదరించాలని కోరారు.నిట్ వరంగల్లో తమ విలువైన సమయాన్ని వెచ్చించిన చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఫిల్మ్ కమిటీ, స్ప్రింగ్స్ప్రి బృందం కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి సాయి చరణ్ మల్యాల, వంశీ, రాహుల్ రూబెన్ రాజ్, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో సైబర్ క్రైమ్ కేసు నమోదు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలో పండ్లు అమ్ముకునే వ్యాపారి పై సైబర్ క్రైమ్ జరిగినట్లు ఫిర్యాదు చేయగా వివరాలు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన సముద్రాల దేవేందర్(45) పండ్ల వ్యాపారి పండ్లు అమ్ముతుండగా 74787 57748 నెంబర్ నుండి ఫోన్ చేసి కావాల్సిన పండ్ల లిస్టు వాట్సప్ చేస్తు న్నాను మళ్లీ ఫోన్ చేస్తాను పండ్లు ప్యాక్ చేసి పెట్టండి అన్నారు. అతని మాటలకు ఫిర్యాది దేవేందర్ నమ్మక పోగా అతడికి సంబంధించిన ప్రూఫ్ వాట్సాప్ చేశాడని, అప్పుడు ఫిర్యాది పండ్లను ప్యాక్ చేసి ఫోటోలు వాట్సప్ చేశారు. అంతలో మీ అకౌంట్ నుండి పది రూపాయలు ఫోన్ పే చేయండి తిరిగి 20 రూపాయలు మీకు పంపిస్తానని చెప్పగా, ఎందుకు అనగా కన్ఫర్మేషన్ కోసం అని తెలుపగా పది రూపాయలు పంపించానని అతను 20 రూపాయలు పంపించాడు. తరువాత ఫిర్యాది దేవేందర్ అకౌంటు నుండి విడుదల వారిగా మొత్తం 14 వేల ఐదువందల రూపాయలు పోయాయని ఇట్టి విషయంపై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయమై ఎస్సై మాట్లాడుతూ అనేక రకాల సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాములు చేసినప్పటికీ ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎవరికి తెలియని వారికి ఎటువంటి డబ్బులు పంపడం కానీ పంపించమనడం కానీ చేయవద్దని తెలిపారు. తెలియని వారికి వారి కుటుంబ సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

28 న యుఎస్‌పిసి మహాధర్నాను జయప్రదం చేయండి

టిపిటిఫ్ రాష్ట కార్యదర్శి కడారి భోగేశ్వర్



నవతెలంగాణ- హనుమకొండ

పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఆర్థిక బిల్లులను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 న యు ఎస్ పి సి అధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే "ధర్నా ' ను జయప్రదం చేయాలని టి పి టి ఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపు నిచ్చారు. సోమవారం హన్మకొండ లో వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో భోగేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐఎఫ్ఎంఐఎస్ ద్వారా నెల నెల జీతాలు ఒకటో తారీఖున రావలసినవి 15వ తారీకు వరకు జిల్లాల వారీగా వస్తున్నాయి. అలాగే అనేకరకాల బిల్లులు పెండింగ్ లో ఉంటున్నాయి. నెలల తరబడి, సంవత్సరాల తరబడి పేమెంట్లు జరగడం లేదు .దీనిపై %ఖ్యూాజ% రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ప్రతినెల ప్రాతినిధ్యాలు చేయడం పేమెంట్లు జరుగుతాయని ఆశపడడం జరుగుతు వస్తున్నది.ఈ పరిస్థితి గత ఒకటిన్నర సంవత్సరాలుగా మరి అధ్వాన్నంగా తయారై కూర్చున్నది. ఆర్థిక శాఖ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఫైనాన్స్ సెక్రటరీకి ,సీఎంవోలకు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందనలు కరువయ్యాయి. ఈ నేపథ్యంలో %ఖ్యూాజ% అధ్వర్యంలో రెండు అంచలఉద్యమ కార్యక్రమాన్ని ప్రకటించడం జరిగింది. మొదటి కార్యక్రమంగా ఈనెల 24న జిల్లాల్లో ట్రెజరీ కార్యాలయం ముందు నిరసనలు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన కూడా లేనటువంటి పరిస్థితుల్లో రెండవ దశఉద్యమ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న ఇందిరా పార్క్,హైదరాబాదులో మహాధర్నాను నిర్వహించ తలచింది కావున జిల్లాలోని టి పి టి ఎఫ్ జిల్లా బాధ్యులు,, మండల బాధ్యులు అధిక సంఖ్య లో హాజరై ఉద్యమ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు వి.అజయ్ బాబు, ఉపాధ్యక్షులు జె.స్వామి, కార్యదర్శులు పూజారి మనోజ్ గౌడ్ ఈ.వీరస్వామి, విరభద్రం సీనియర్ నాయకులు బైరి స్వామి, ఉట్కూరి అశోక్, విష్ణు వర్ధన్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు

ఆర్ఎంపి పిఎంపి జిల్లా బాధ్యుడుగా ఓరుగంటి రమేష్

నవతెలంగాణ-నడికూడ

ఏకశిలా పార్కు నందు సోమవారం వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదె రమేష్ కుమార్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా పూర్తిస్థాయి బాధ్యుడిగా నడికూడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి రమేష్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆర్‌యంపి, పియంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసునూరి సత్యనారాయణ తెలిపారు. కొద్ది రోజులలో అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులతో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న, బాలరాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సితారే చంద్రశేఖర్, కోటేశ్వర్, దావు రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండేటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కోశాధికారి ముదిగొండ వెంకటేశ్వర్లు, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి యం రామకష్ణ, కుసుమ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.